




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 27 జూన్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 208

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం బహుళ షష్టి రా.8.39, శతభిషం మ.2.06, వర్జ్యం రా.8.04 నుంచి 9.34 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.55 నుంచి 10.45 వరకు తిరిగి మ.2.53 నుంచి 3.43 వరకు



# లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా

● స్పీకర్‌గా రెండోసారి బీజేపీ ఎంపీ ఓం బిర్లా ● మూజువాణి ఓటుతో ఓం బిర్లా గెలిచినట్లు ప్రొటెం స్పీకర్ ప్రకటన ● ఆయనను స్పీకర్ చైర్ వరకు తోడ్కొని వెళ్లిన మోడీ, రాహుల్ ● వరుసగా రెండోసారి స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించనున్న ఓం బిర్లా ● ఓం బిర్లాకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు ● ఓం బిర్లాకు స్వాగతం పలుకుతూ మోడీ, రాహుల్ గాంధీ కరచాలనం ● దీంతో పార్లమెంట్‌లో స్పెషల్ ఎట్రాక్షన్‌గా మారిన కాంగ్రెస్ అగ్రనేత

18వ లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా ఎన్నికయ్యారు. రెండు రోజుల నుంచి నడుస్తున్న ఉత్కంఠకు నేటితో తెరపడింది. లోక్‌సభ సమావేశమైన వెంటనే మిగిలిన సభ్యులతో ప్రమాణం చేయించిన ప్రొటెం స్పీకర్ ... లోక్‌సభ స్పీకర్ ఎన్నిక ప్రక్రియను ప్రారంభించారు. దీనికి సంబంధించిన తీర్మానాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశ పెట్టారు.

## మీ చిరునవ్వుతో
# సభలో ఆనందం

● స్పీకర్ ఓం బిర్లాపై మోడీ ప్రశంసలు ● నూతన ఎంపీలకు స్ఫూర్తినిస్తారని ప్రధాని విశ్వాసం ● విపక్షాల గళాన్ని అనుమతించాలన్న విపక్షనేత రాహుల్ ● సభలో అందర్నీ ఆశ్చర్యంలో ముంచుతూ మోడీ, రాహుల్ షేక్‌హ్యాండ్



లోక్‌సభ స్పీకర్‌గా భాజపా ఎంపీ ఓం బిర్లా వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన ఎన్నికలో ఇండియా కూటమి అభ్యర్థి కె.సురేశ్‌పై ఆయన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఓం బిర్లాకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు స్పీకర్‌గా ఆయన కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

## జీరో ఎఫ్ఐఆర్, ఆన్‌లైన్ ఫిర్యాదులు

● జులై 1 నుంచే కొత్త చట్టాలు! ● ఇకపై నేర న్యాయ చట్టాల ప్రకారం పోలీస్ స్టేషన్కు వెళ్లనవసరం లేదు ● బాధితులతోపాటు నిందితులకూ ఎఫ్ఐఆర్ కాపీలుఉచితం ● 14 రోజుల్లోగా పోలీస్ రిపోర్టు, ఛార్జిషీట్, స్టేట్మెంట్లు, ఇతర డాక్యుమెంట్లు



## సమ్మె విరమించిన జూనియర్ డాక్టర్స్



● తెలంగాణ ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం ● ఆరు డిమాండ్లకు సానుకూలత వ్యక్తం చేసిన మంత్రి దామోదర రాజనర్సింహతో ● నిధుల విడుదలకు జీవోలు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం

వివరాలు-2లో

## ఐదేళ్ల వైసీపీ పాలనలో
# కష్టాలన్నీ గుర్తున్నాయి

● మీ ఆత్మస్థైర్యం ముందు నాటి ప్రభుత్వ కుట్రలు పని చేయలేదు ● పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి పదవులిచ్చే బాధ్యత నాది ● కుప్పం నియోజకవర్గ కార్యకర్తలు, నేతల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు




2లో

వైసీపీ ఐదేళ్ల అరాచక పాలనలో కుప్పం నియోజకవర్గ కార్యకర్తలు, నేతలు పడ్డ కష్టాలన్నీ తనకు గుర్తున్నాయని...కష్టపడి పని చేసిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూసుకునే బాధ్యత తనదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీపీని బలహీన పరచాలనుకున్న నాటి ప్రభుత్వ కుట్రలు నేతలు, కార్యకర్తల ఆత్మస్థైర్యం ముందు పని చేయలేదన్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో
# సీఎం రేవంత్ రెడ్డి భేటీ

● రాష్ట్రంలో జాతీయ రహదారులు, ఫ్లైఓవర్ నిర్మాణాలపై చర్చలు ● రీజినల్ రింగ్ రోడ్డు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి



రాష్ట్ర రహదారులపై సుదీర్ఘ చర్చ ఫ్లైఓవర్ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్డు సహా పలు ప్రాజెక్టులపై చర్చ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి, శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ తదితరులు పాల్గొన్నారు. కేంద్రమంత్రితో రాష్ట్ర రహదారులపై సుదీర్ఘంగా చర్చించారు.

## అంతా ఇంతే!




బాబుగారొచ్చారు కాబట్టి ఇక్కడ ఆ ఛాన్స్ లేదు

## అధైర్యపడొద్దు
# అండగా ఉంటా!

● సమస్యలు విన్నవించేందుకు ఉదయం నుంచే బారులు తీరిన జనం ● ప్రజాదర్బార్‌కు తరలివచ్చిన ప్రజలకు మంత్రి నారా లోకేష్ భరోసా



2లో

కష్టాల్లో ఉన్నవారికి అండగా నేనున్నానంటూ సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ కు తరలివచ్చిన ప్రజలకు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు.

## ఉన్నతాధికారుల్లో
# బదిలీ టెన్షన్

3లో

● పోస్టింగ్‌లకు పని చేయని పైరవీలు ● మంత్రుల ఓఎస్డీలు, పీఆర్‌వో పోస్టులకు వడపోత ● రెండు సంవత్సరాలు సర్వీసున్నవారు అనర్హులు ● మరి కొంత మంది కలెక్టర్ల బదిలీలపై కసరత్తు


## స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఖాతాలో
# మిగిల్చింది రూ.7 కోట్లు మాత్రమే

● అయిదు నెలల జీతాలకు మాత్రమే సరిపోతాయి ● 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.2092 కోట్లు నిధి ఉంటే... ఇప్పుడు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది? ● కార్పొరేషన్ నిధులు ఎటు మళ్లించారు? ● స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలపై సమీక్షలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విస్మయం



2లో

2020-21 ఆర్థిక సంవత్సరంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఖాతాలో రూ.2092.65 కోట్ల నిధులు ఉంటే ప్రస్తుతం కేవలం రూ.7 కోట్లు మాత్రమే మిగిల్చారా అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్., పర్యావరణ, అటవీ శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు విస్తుపోయారు. బుధవారంనాడు మంగళగిరిలోని నివాసంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలు, కార్పొ రేషన్‌కు ఉన్న నిధులు, రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహ ణపై సమగ్రంగా సమీక్షించారు.



# 9న కొండగట్టుకు పవన్ కల్యాణ్

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఈనెల 29న కరీంనగర్ జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకోనున్నారు. గతంలో తన వారాహి యాత్రకు ముందు కొండగట్టు అంజన్నను దర్శించుకుని వారాహి వాహనానికి పూజలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాతే ఏపీలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయంతో మరోసారి ఆలయానికి వస్తున్నారు. వారాహి మాత దీక్షలో ఉన్నటువంటి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయిన తర్వాత మొదటిసారి అంజన్నను దర్శించుకుని ఉన్నారు. గత ఏడాది 2023లో వారాహి వాహనానికి పూజతో పాటు కొండగట్టు అంజన్నను దర్శించుకుని ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. కొండగట్టు అంజన్న ఇలవేల్పుగా అత్యంత ఆరాధ్య దైవంగా భావించే పవన్ కళ్యాణ్ ఏ నూతన పనిని ప్రారంభించిన కొండగట్టు అంజన్న దర్శించిన తర్వాతనే పనులను ప్రారంభిస్తారు. గతంలో ప్రజారాజ్యం పార్టీలో ఉన్నప్పుడు కూడా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే విద్యుత్ తీగలు తగిలి కొంతవరకు ప్రాణాపాయం తప్పడంతో తన ప్రాణాలు నిలవడానికి కారణం కొండగట్టు అంజన్న అనే కారణమని ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆంజనేయ స్వామి దర్శించుకోవడం ద్వారా చాలా మంచి జరుగుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం వారాహి మాత పూజలో ఉన్నారు. ఇదే సందర్భంలో ఏపీలో కూడా జనసేనకు సంబంధించిన ఎమ్మెల్యేలందరూ కూడా విజయం సాధించారు. అధికారంలో కూడా భాగస్వాములు కావడంతో మరోసారి పవన్ కళ్యాణ్ కొండ గట్టు ఆంజనేయస్వామిని దర్శించుకో బోతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో బీజేపీతో పొత్తు ఉన్న సందర్భంలో తెలంగాణలో కూడా బీజేపీ శ్రేణులు పవన్ కళ్యాణ్ తో కలిసి కొండగట్టు అంజన్న దర్శించుకుంటారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే భారీ ఎత్తున జనాలు కదిలి వచ్చే అవకాశం ఉంది. ఓవైపు పవన్ కళ్యాణ్ అభిమానులు.. మరోవైపు బీజేపీ శ్రేణులు వీరంతా కూడా ఘన స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్న పరిస్థితి ఉంది. గతంలో కూడా పవన్ కళ్యాణ్ వారాహి వాహనానికి కొండగట్టు వస్తున్నారని తెలుసుకున్న అభిమానులు పెద్ద ఎత్తున రావడంతో కొండగట్టు ప్రాంతం మొత్తం కిక్కిరిసిపోయిన సందర్భం ఉంది. కానీ ఇప్పుడు డిప్యూటీ సీఎం హోదాగా వస్తున్నటువంటి పవన్ కళ్యాణ్ అధికారికంగా స్వాగతం పలికేందుకు పోలీసులు కూడా సెక్యూరిటీ పరంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా భారీ బందోబస్తు ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు.

## ఐదేళ్ల వైసీపీ పాలనలో

# కష్టాలన్నీ నాకు గుర్తున్నాయి

**● మీ ఆత్మస్థైర్యం ముందు నాటి ప్రభుత్వ కుట్రలు పని చేయలేదు ● పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి పదవులిచ్చే బాధ్యత నాది ● కుప్పం నియోజకవర్గ కార్యకర్తలు, నేతల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**



కుప్పం : వైసీపీ ఐదేళ్ల అరాచక పాలనలో కుప్పం నియోజకవర్గ కార్యకర్తలు, నేతలు పడ్డ కష్టాలన్నీ తనకు గుర్తున్నాయని...కష్టపడి పని చేసిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూసుకునే బాధ్యత తనదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీపీని బలహీన పరచాలనుకున్న నాటి ప్రభుత్వ కుట్రలు నేతలు, కార్యకర్తల ఆత్మస్థైర్యం ముందు పని చేయలేదన్నారు. కుప్పం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు బుధవారం సమావేశమయ్యారు. గత ఐదేళ్ల పనితీరును, ఎన్నికల్లో అవలంభించిన విధానాలపై చంద్రబాబు సమీక్షించారు. 2029 ఎన్నికలకు ఏ ప్రణాళికతో పనిచేయాలో నేతలు, కార్యకర్తలకు సూచించారు. అనంతరం వారిని ఉద్దేశించి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ....8 సార్లు నేను కుప్పం నుండి ఎమ్మెల్యేగా గెలిచాను...గత ఐదేళ్లలో పాలనలో జరిగినంత హింస, దాడులు, దారుణాలు ఏనాడూ చూడలేదు. నన్ను నైతికంగా దెబ్బతీయాలని చూశారు...స్థానిక నేతలు, కార్యకర్తలపై దాడులు చేసి, ప్రలోభాలకు గురిచేసి నాయకత్వాన్ని దెబ్బతీయాలని చూశారు. అయినా వారి ఎత్తులు సాగలేదు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడ్డారు. టీడీపీ అభ్యర్థులను కనీసం నామినేషన్ కూడా వేయనీయలేదు. నేను జిల్లా పర్యటనకు వస్తే జీవో-1 తెచ్చి రాకుండా అడ్డుకున్నారు...నిరసన తెలిపిన కార్యకర్తలపైనా అక్రమ కేసులు బనాయించారు. అక్రమంగా 10 మందిని అరెస్టు చేసి 30 రోజుల పాటు జైల్లో పెట్టారు. ఇలా ఒకటని కాదు...అన్ని విధాలుగా ప్రయత్నించి కుప్పంలో టీడీపీని దెబ్బకొట్టాలని చూశారు. వాటన్నింటిని తట్టుకుని మీరు పని చేశారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి నాటి ప్రభుత్వం రూపాయి కూడా ఖర్చులేదు. సామాన్య కార్యకర్తలను మంత్రులు, ఎంపీలను చేసిన చరిత్ర టీడీపీది నాపై రెండు గురుతర బాధ్యతలున్నాయి. ఒకటి కుప్పంను దేశంలోనే నెంబర్ -1 నియోజకవర్గంగా అభివృద్ధి వైపు తీసుకెళ్లడం...రెండు కుప్పంలో పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి పదవులు ఇవ్వడం. మీరంతా ప్రజలతో మమేకమై బాగుండాలి...గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు మీరు కూడా చేయొద్దు. గత ప్రభుత్వానికి...మన ప్రభుత్వానికి మధ్య మార్పు ప్రజలకు కనిపించాలి. మనమంతా క్రమశిక్షణ, బాధ్యతతో ఉండాలి. బాగా పని చేస్తే ఏ స్థాయి నాయకుడు అయినా...వారి ఇంటకి వెళ్లి నేనే అభినందనలు తెలుపుతా. నా చుట్టూ తిరగకుండా పార్టీపై దృష్టి పెట్టాలి. సామాన్య కార్యకర్తలను ఎంపీలు, మంత్రులుగా చేసిన చరిత్ర మన టీడీపీకి ఉంది. కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే పూచి నాది. అని సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ నేతలు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.


## చంద్రబాబుతో కలిసి పని చేస్తా : మోడీ



డిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీని బుధవారం దిల్లీలో తెదేపా ఎంపీలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోదీ వారిని అప్యాయంగా పలకరించి మాట్లాడారు. రాబోయే అయిదేళ్లూ రాష్ట్రంలో, కేంద్రంలో తెదేపా, భాజపా కలిసి పని చేస్తాయని చెప్పారు. నా మిత్రుడు చంద్రబాబు నేతృత్వంలో కలిసి పని చేస్తామని ప్రధాని అన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు మోదీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు, బైరెడ్డి శబరి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ప్రధానిని కలిసిన వారిలో ఉన్నారు.

## లోక్‌సభలో సమ్మక్క-సారలమ్మ

# వరంగల్ భద్రకాళి నామస్మరణ



న్యూఢిల్లీ, బ్యూరో ప్రతినిధి: దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలు ముగిసాయి మెజారిటీ ఎంపీ సీట్లు సాధించిన ఎన్డిఏ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. వరుసగా మూడోసారి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి పీఠాన్ని అదిరోహించారు. ఇప్పటికే ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు ప్రమాణస్వీకారం చేయగా తాజాగా ఎంపీల ప్రమాణ స్వీకారం కూడా ముగిసింది. అయితే ఎంపీల ప్రమాణస్వీకార ప్రక్రియ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. కొందరు ఎంపీలు తమ రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలను ...మరికొందరు తమ పార్టీ సిద్ధాంతాలను... ఇంకొందరు తమ మాతృభాషను ప్రతిబింబించేలా ప్రమాణస్వీకారం చేసారు. ఇలా మన తెలుగు ఎంపీలు కూడా లోక్ సభలో తెలుగుతనం ఉట్టిపడేలా వ్యవహరించారు. కిషన్ రెడ్డి లాంటివారు అచ్చతెలుగు వేషధారణలో వస్తే... పెమ్మసాని చంద్రశేఖర్ వంటివారు అచ్చ తెలుగులో ప్రమాణస్వీకారం చేసారు. బండి సంజయ్, కింజరాపు రామ్మోహన్ నాయుడు, కిషన్ రెడ్డి. ఇలా అత్యధిక తెలుగు ఎంపీలు మాతృభాషలోనే ప్రమాణస్వీకారం చేసారు. ఇక హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసి ఎప్పటిలాగ ఉర్దూలో ప్రమాణస్వీకారం చేసారు. అయితే ప్రమాణస్వీకార ముగింపులో జై పాలస్తీనా అంటూ చేసిన కామెంట్స్ వివాదాస్పదంగా మారాయి. ఈ కామెంట్స్ ను తప్పుబట్టిన బిజెపి రికార్డ్స్ నుండి తొలగించాలని ప్రోటెం స్పీకర్ ను కోరారు... అందుకు ఆయన అంగీకరించడంతో వివాదం సద్దుమణిగింది. ఇక మరో ఎంపీ ఈటల రాజేందర్ కూడా తన ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆసక్తికర నినాదం చేసారు. మేడారం వన దేవతలను తన ప్రమాణస్వీకార సమయంలో తలచుకున్న ఈటల లోక్ సభలో జై సమ్మక్క-సారలమ్మ అంటూ నినదించారు. మరో ఎంపీ కడియం కావ్య జై భద్రకాళి అంటూ నినదించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తో పాటు బిజెపి ఎంపీలు ఈటల రాజేందర్, డికె అరుణలు తెలుగులో ప్రమాణస్వీకారం చేసారు. కాంగ్రెస్ ఎంపీల్లో రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మల్లు రవి,సురేష్ షెట్కార్ లు కూడా తెలుగులోనే ప్రమాణస్వీకారం చేసారు. ఇక ధర్మపురి అరవింద్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రామసాయం రఘురామిరెడ్డి, గడ్డం వంశీకృష్ణ ఇంగ్లీష్ లో, నగేష్ హిందీలో ప్రమాణస్వీకారం చేసారు.

## సమ్మె విరమించిన

# జూనియర్ డాక్టర్స్



హైదరాబాద్: తెలంగాణలో జూనియర్ డాక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. దాంతో రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు సమ్మె విరమించారు. జూడాల సమస్యల పరిష్కారంతో పాటు వారి డిమాండ్లు నెరవేర్చడంపై మంత్రి దామోదర రాజనర్సింహ హామీ ఇచ్చారు. దాంతో జూడాలు సమ్మె విరమించారు. ఇవ్వడంతో జూడాలు సమ్మె విరమణకు అంగీకరించారు. జూనియర్ డాక్టర్లు మొత్తం ఎనిమిది డిమాండ్లు ప్రభుత్వం ముందుంచగా.. ప్రస్తుతం 6 డిమాండ్లు పరిష్కారానికి వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలత వ్యక్తం చేయడంతో జూడాలు వెనక్కి తగ్గారు. ఉస్మానియా, గాంధీ హాస్పిటల్, కాకతీయ మెడికల్ కాలేజీలలో వసతుల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం ఇదివరకే నిర్ణయం తీసుకుంది. జూడాలతో చర్చలు జరిపిన తరువాత గాంధీ హాస్పిటల్, ఉస్మానియా హాస్పిటల్స్ జూనియర్ డాక్టర్ల వసతిగృహాల నిర్మాణానికి ప్రభుత్వం జీవో విడుదల చేసింది. దాంతోపాటు వరంగల్ లోని కాకతీయ మెడికల్ కాలేజీలో రహదారుల పునరుద్ధరణ కోసం నిధుల ఇచ్చేందుకు రూ. 204.85 కోట్లు కేటాయిస్తూ జీవో ఇచ్చింది. ఉస్మానియా, గాంధీలో ఆస్పత్రిలో హాస్టల్స్ నిర్మాణానికి రూ. 121.90 కోట్లు, రూ. 79.50 కోట్లు.. కాకతీయ యూనివర్సిటీలో రోడ్ల కోసం రూ. 2.75 కోట్ల మేర తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేయడం తెలిసిందే. దీంతో మొదట జూనియర్ డాక్టర్లు తాత్కాలికంగా సమ్మె విరమణకు నిర్ణయం తీసుకున్నారు.

## స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఖాతాలో

# మిగిల్చింది రూ.7 కోట్లు మాత్రమే

**● అయిదు నెలల జీతాలకు మాత్రమే సరిపోతాయి ● 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.2092 కోట్లు నిధి ఉంటే... ఇప్పుడు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది? ● కార్పొరేషన్ నిధులు ఎటు మళ్లించారు? ● స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలపై సమీక్షలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విస్మయం**



2020-21 ఆర్థిక సంవత్సరంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఖాతాలో రూ. 2092.65 కోట్ల నిధులు ఉంటే ప్రస్తుతం కేవలం రూ. 7 కోట్లు మాత్రమే మిగిల్చారా అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యు.ఎస్., పర్యావరణ, అటవీ శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు విస్తుపోయారు. బుధవారంనాడు మంగళగిరిలోని నివాసంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలు, కార్పొరేషన్‌కు ఉన్న నిధులు, రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ పాలన సమయంలో కార్పొరేషన్ నిధులు మళ్లింపు అంశంపై చర్చించారు. 2020-21లో రూ. 728.35 కోట్లు మాత్రమే ఈ కార్పొరేషన్ వినియోగించింది. 2021-22లో రూ. 508 కోట్లు ఖర్చు చేశారు. ఆ ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూ. 1066.36 కోట్లు ఖాతాలో ఉన్నాయి. అయితే 2022-23 ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయ్యేనాటి కార్పొరేషన్ ఖాతాలో రూ. 3 కోట్లు మాత్రమే ఉన్నాయని రికార్డుల్లో నమోదు అయింది. దీనిపై వివరణ ఇవ్వాలని, నిధులు ఎటు వెళ్ళాయి, ఏం చేశారో సవివరంగా పేర్కొనాలని ఉప ముఖ్య మంత్రి వర్యులు అధికారులను ఆదేశించారు. ఆ ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 70 కోట్లు నిధులు మంజూరు చేయగా, రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 కోట్లు నిధులు అందించింది. రూ. 46 కోట్లు ఖర్చు చేసింది. 2023-24లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులు, వాటిపై వచ్చిన వడ్డీతో రూ. 239 కోట్లు నిధులు సమకూరాయి.

ఖర్చు రూ. 209 కోట్లు మేర చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికీ మిగిలినవి రూ. 7.04 కోట్లు మాత్రమే.

**స్వచ్ఛాంధ్ర నిధులనూ వదల్లేదు**

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులు సక్రమంగా వినియోగమయితేనే ఈ సంస్థకు నిర్దేశించిన లక్ష్యాలు అందుకోగలమని ఉపముఖ్యమంత్రి వర్యులు స్పష్టం చేశారు. దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు సదుద్దేశంతో, ప్రజారోగ్యం కోసం స్వచ్ఛ భారత్ మిషన్ తీసుకువచ్చారని అందులో భాగంగానే స్వచ్ఛాంధ్ర ఏర్పాటైందని తెలిపారు. కేంద్రం ఇచ్చిన నిధులను నెలల తరబడి బ్యాంకు ఖాతాల్లో ఉంచడం, ఆ నిధుల ద్వారా వడ్డీ కూడా లభిస్తున్నా వినియోగించకుండా ఆపైన ఇతర అవసరాలకు మళ్లించడం అనేది గత ప్రభుత్వ పాలకులు చేసిన ఓ దురదృష్టకర ప్రక్రియ అని శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెలిపారు. అందుకు 2022-23 ఆర్థిక సంవత్సరం ప్రారంభం ఆయ్యేనాటికి కార్పొరేషన్ ఖాతాలో కేవలం రూ. 3 కోట్లు మిగల్చడమే ఉదాహరణ అన్నారు.

దీన్నిబట్టే వైసీపీ పాలకులు నిధుల మళ్లింపు ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోందన్నారు.

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ లక్ష్యాలను గాలికొదిలేసి, వ్యవస్థలను నిర్వీర్యం చేసేశారని శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పారు.

2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ. 2092 కోట్లు నిధి ఉంటే... ఇప్పుడు జీతాలకు సరిపడా నిధులు మాత్రమే ఖాతాలో ఉండే పరిస్థితి ఎందుకు వచ్చింది? అని అధికారులను ప్రశ్నించారు.

# పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్ట్



అమరావతి : మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ఆయన బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టి వేసిన నిమిషాల్లోనే ఆయనను నర్సరావుపేటలో అదుపులోకి తీసుకున్నారు. ఇంతకు ముందు ఆయన పాస్ పోర్టును కోర్టులో సమర్పించారు. రోజూ నర్సరావుపేట పల్నాడు ఎస్పీ ఆఫీసులో సంతకం పెడుతున్నారు. మాచర్ల వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలింగ్ రోజున పలు పోలింగ్ స్టేషన్లలో ఈవీఎంలను పగులగొట్టారని ఆరోపణలు వచ్చాయి. పాల్వాయి గేట్ అనే గ్రామం పోలింగ్ బూత్ లో ఆయన నేరుగా వెళ్లీ ఈవీఎంను పగులగొట్టారు. కానీ అక్కడి సిబ్బంది గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టారని చెప్పడంతో అప్పట్లో పోలీసులు కేసులు నమోదు చేయలేదు. పోలింగ్ అనంతరం కారంపూడితో పాటు మాచర్ల టౌన్ లో కూడా దాడులు జరిగాయి. పిన్నెల్లి సొంత గ్రామంలో ఓ టీడీపీ ఏజెంట్ పై హత్యాయత్నం జరిగింది. పాల్వాయ్ గేట్ పోలింగ్ కేంద్రంలో ఈవీఎం పగులగొట్టినప్పుడు టీడీపీ ఏజెంట్ అడ్డుకోవడంతో ఆయనపైనా హత్యాయత్నం చేశారు. ఇలా మొత్తం మూడు హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. ఆయనను అరెస్టు చేస్తారనుకున్న సమయంలో హైదరాబాద్ వెళ్లిపోయారు. ప్రత్యేక బృందాలు ఆయనను పట్టుకునేందుకు వెళ్లినా ప్రయోజనం లేకపోయింది. ఛేజింగ్ కూడా చేసినా దొరకలేదని పోలీసులు చెప్పుకొచ్చారు. ఆ తర్వాత ఆయన హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. కౌంటింగ్ కు వెళ్లాల్సి ఉందని చెప్పి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. ముందస్తు బెయిల్ సందర్భంగా నర్సరావుపేటలోనే ఉండాలని కోర్టు స్పష్టం చేసింది. అప్పట్నుంచి ఆయన నర్సరావుపేటలోనే ఉంటారు. ఆయన ముందస్తు బెయిల్ రద్దు చేయాలని బాధితులు సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు.. ఈ కేసులో పిన్నెల్లికి ముందస్తు బెయిల్ ఇచ్చే విషయంలో న్యాయమూర్తి పరిధిని అతిక్రమించారన్నట్లుగా వ్యాఖ్యానించారు. ఆయనను కౌంటింగ్ కు వెళ్లకుండా బ్యాన్ చేసి.. పిటిషన్లను పరిష్కరించాలని హైకోర్టుకు సూచించారు. పరారీలోనే సోదరుడు హింసకు కారణం అయిన ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి కూడా ఇంకా పరారీలోనే ఉన్నారు. ఆయన సోదరుడ్ని అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందాలను నియమించే అవకాశం ఉంది. మాచర్లను ప్రత్యేక సామ్రాజ్యంగా మార్చుకుని చాలా కాలంగా రాజకీయం చేస్తున్న పిన్నెల్లికి గడ్డు పరిస్థితి ఎదురయ్యాయి. భారీ తేడాతో ఓడిపోయారు కూడా.

# అధైర్యపడొద్దు... అండగా ఉంటా!

**● ప్రజాదర్బార్‌కు తరలివచ్చిన ప్రజలకు లోకేష్ భరోసా ● సమస్యలు విన్నవించేందుకు ఉదయం నుంచే బారులు తీరిన జనం**



అమరావతి: కష్టాల్లో ఉన్నవారికి అండగా నేనున్నానంటూ సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ కు తరలివచ్చిన ప్రజలకు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచే నారా లోకేష్ ను నేరుగా కలిసి తమ సమస్యలు విన్నవించేందుకు బారులు తీరారు. ఎవరూ అధైర్యపడవద్దని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని యువనేత హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరి వద్ద నుంచి వినతిపత్రాలు స్వీకరించి సంబంధిత శాఖలకు పంపాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

***విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తాం***

మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ సభ్యుల గౌరవ వేతనాలు పెంచాలని మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం తమకు నెలకు రూ. 3వేల గౌరవ వేతనం ఇస్తున్నారని, దీనిని రూ. 5వేల నుంచి రూ. 10వేలకు పెంచాలని కోరారు. పాఠశాలల్లో అదనంగా రాగిజావ, కోడిగుడ్లు ఉడకబెట్టేందుకు ఎలాంటి అదనపు వేతనం ఇవ్వడం లేదని, అందుకయ్యే గ్యాస్ కూడా తమ జీతం డబ్బుల నుంచే ఖర్చుపెట్టుకుని విద్యార్థులకు అందిస్తున్నామని వాపోయారు. జీతాలు సక్రమంగా అందడం లేదని, పని ఒత్తిడి కూడా అధికంగా ఉందని లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో తమ సమస్యలను వినేవారు కూడా కరువయ్యారని, కూటమి ప్రభుత్వం ద్వారానే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని భావించి ప్రజాదర్బార్ కు వచ్చామన్నారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తామని స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజనంలో ప్రస్తుతం విద్యార్థులకు అందించే మెనూను అడిగి తెలుసుకున్నారు. మెనూ ఏవిధంగా ఉంటే విద్యార్థులు ఇష్టపడతారో వివరాలు ఇవ్వాలని తనను కలిసిన కార్మికులను కోరారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ సభ్యుల సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

***దివ్యాంగ పెన్షన్ అందించండి :*** దివ్యాంగులైన తమకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి మండలం చినకాకానికి చెందిన మంచాల సీతారామయ్య, ఓబులమ్మ దంపతులు లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. స్వర్ణకార చేతివృత్తిపై జీవనం సాగించే తాను అనారోగ్యానికి గురై ఇంటికే పరిమితం అయ్యానని, పెన్షన్ మంజూరు చేయించి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన బుట్టా పానకాలు కోరారు. విదేశాల్లో ఎంబీబీఎస్ చదువుతున్న తన కుమార్తెకు విదేశీ విద్య పథకం ద్వారా ఆర్థికసాయం చేయాలని ఉండవల్లికి చెందిన ఆలపాటి సురేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. దివ్యాం గుడైన తనకు నాలుకు చక్రాల మీటర్ సైకిల్ ఇప్పించి ఆదుకోవాలని తాడేపల్లి మండలం సీతానగరానికి చెందిన ఎస్.రమేష్ విన్నవించారు. మంగళగిరి పట్టణంలో ఆశావర్కర్లుగా పనిచేస్తున్న తమకు పనికి తగ్గ జీతం ఇవ్వాలని, పని ఒత్తిడి తగ్గించాలని, సెలవులు మంజూరు చేయించాలని ఆశావర్కర్లు కోరారు. 2022 సంవత్సరంలో వెలువడిన 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలను త్వరగా భర్తీ చేయాలని ఏపీ నిరుద్యోగ యువత విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం కొమ్మాది గ్రామంలో నకిలీ సర్టిఫికెట్లు తయారుచేసి సామాన్యుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పి.సన్యాసిరావుపై చర్యలు తీసుకోవాలని విశాఖకు చెందిన బి.ప్రవీణ్ కుమార్ కోరారు. పరిమి కాలువ కింద తనకు మంజూరు చేసిన ఎకరం బంజరు భూమికి పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని గుంటూరు జిల్లా తాడికొండకు చెందిన ఈ.విజయకుమారి కోరారు. డిగ్రీ చదివిన తనకు ఉద్యోగం కల్పించాలని మంగళగిరికి చెందిన టి.కృష్ణ చైతన్య విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తానని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

## మా పార్టీ కార్యాలయాలు కూల్చేయబోతున్నారు

**● హైకోర్టులో వైసీపీ పిటిషన్ ● లంచ్ మోషన్ పిటిషన్‌పై గురువారం వరకు స్టే**



అమరావతి: రాష్ట్రంలో తమ పార్టీ కార్యాలయాలు కూల్చివేయబోతున్నారంటూ ఏపీ హైకోర్టులో వైకాపా నేతలు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. కార్యాలయాల కూల్చివేతకు రంగం సిద్ధమైందని పిటిషనర్ తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు తీసుకున్న తర్వాత కోర్టుకు సమాచారం ఇస్తానని ప్రభుత్వం తరఫు న్యాయవాది చెప్పారు. తాము ఇప్పటికిప్పుడు కూల్చివేయబోవడం లేదని ప్రభుత్వ న్యాయవాది స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా నిర్మించడంతో నోటీసులు మాత్రమే ఇచ్చామన్నారు. దీంతో కేసు విచారణను హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. అప్పటి వరకు స్టేటస్ కో పాటించాలని ఆదేశించింది.

## ఉపాధ్యాయుల బదిలీల్లో రాజకీయ జోక్యం ఉండొద్దు!



అమరావతి: ఇకపై ఉపాధ్యాయ బదిలీలు పారదర్శకంగా జరగాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యలో చేపట్టాల్సిన మార్పులు, ప్రమాణాల మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై పాఠశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సచివాలయంలో బుధవారం సాయంత్రం దాదాపు 3గంటలపాటు సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఉపాధ్యాయుల బదిలీల విషయంలో గతంలో మాదిరి రాజకీయ వత్తిళ్లకు తావులేకుండా విధివిధానాలని రూపొందించాలని కమిషనర్ ను ఆదేశించారు. ఈ విషయంలో ఉపాధ్యాయ సంఘాల సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు, అనవసరమైన యాప్ ల భారాన్ని తగ్గించి, పూర్తిస్థాయి బోధనపైనే దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి పేరెంట్స్ కమిటీలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. రాబోయే సమీక్షలో మూసివేసిన పాఠశాలలకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఎన్ని నిధులు అవసరమవుతాయనే అంశంపై అధికారులను వాకబుచేశారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు పెద్దఎత్తున విద్యార్థులు బదిలీ కావడానికి గల కారణాలు అన్వేషించి సమగ్ర నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు. దీంతో పాటు చిల్డ్రన్ లెర్నింగ్ అవుట్ కమ్స్, విద్యా ప్రమాణాల పెంపునకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే అంశంపై సమగ్రంగా చర్చించారు. విద్యా ప్రమాణాల పెంపునకు దేశంలో అత్యుత్తమ విధానాలు ఎక్కడ అమలవుతున్నాయో అధ్యయనం చేసి నివేదిక అందించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా జర్మనీ, ఆస్ట్రియాతోపాటు పలు అభివృద్ధి చెందిన దేశాల విద్యా వ్యవస్థలను మంత్రి ప్రస్తావించారు. రాయలసీమ ప్రాంతంలో ఎక్కడ పాఠశాలల కొరత ఉంది, ఎక్కడ నూతన పాఠశాలలు ప్రారంభించాలనే అంశాలపైనా ఈ సమావేశంలో అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు.

# ఉన్నతాధికారుల్లో బదిలీ టెన్షన్

- పోస్టింగ్‌లకు పని చేయని పైరవీలు
- మంత్రుల ఓఎస్డీలు, పీఆర్‌వో పోస్టులకు వడపోత
- రెండు సంవత్సరాలు సర్వీసున్నవారు అనర్హులు
- మరి కొంత మంది కలెక్టర్ల బదిలీలపై కసరత్తు



సూర్య, ప్రధాన ప్రతినిధి : అధికార బాధ్యతలు చేపట్టిన తరువాత పాలనా కార్యక్రమాల్లో వేగం పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గట్టి చర్యలు తీసుకుంటున్నారు. ముందుగా సీఎం పేషీ, మంత్రుల పేషీలు, రాష్ట్ర సచివాలయంలో సమర్థులైన ఉన్నతాధికారులను నియమించేందుకు వేగంగా పావులు కదుపుతున్నారు. గత ప్రభుత్వ వాసనలు లేని అధికారులు ఎక్కడెక్కడ ఉన్నారు? సమర్థులెవరూ అనే అంశాలపై వడ పోత జరుగుతోంది.

తొలి విడతగా ప్రభుత్వ ప్రధాన శాఖల్లోని కార్యదర్శులు, ఎండీల బదిలీలపై నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వంతో పూర్తిగా అంటకాగిన ఉన్నతాధికారులకు అసలు పోస్టింగ్ లేకుండా చేశారు. వివక్షకు గురైన, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న పనులను చేయని అధికారులను టీడీపీ ప్రభుత్వం గుర్తించి మంచి పోస్టింగ్ లు ఇస్తోంది. మరీ ముఖ్యంగా కలెక్టర్ల బదిలీల విషయంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు వైసీపీకి పూర్తిగా అనుకూలంగా పని చేయడంతో ఆయనకు పోస్టింగ్ లేకుండా నిర్ణయం తీసుకుంది. అతని భార్య ప్రశాంతి నరసరావురం కలెక్టర్ గా ఉన్న సమయంలో వైసీపీ నాయకులను ఆదేశాలను బేఖాతరు చేయడంతో ఆమెను ఆ ప్రభుత్వం పక్కన పెట్టింది. టీడీపీ ప్రభుత్వం ఆమె పనితీరును పరిశీలించి తూర్పు గోదావరి కలెక్టర్ గా నియమించింది. ఇదే రీతిలో మిగిలిన పోస్టింగ్ లకు కసరత్తు జరుగుతోంది. కొంత మంది శాసన సభ్యులు, మీడియా ప్రతినిధులు ఇచ్చిన నివేదినలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు సమాచారం.మంత్రుల పేషీల్లో నియమితులు కానున్న ఓఎస్డీలు, ఇతర సిబ్బంది విషయంలోనూ చాలా జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలని సీఎం పదేపదే చెబుతున్నారు. వారిని సంప్రదించిన అధికారుల వివరాలను సీఎంఓకు ఇవ్వాలని ఆదేశించారు. ఈ మేరకు మంత్రులు అధికారుల వివరాలను ప్రభుత్వానికి పంపుతున్నారు. మైనింగ్ శాఖ మంత్రి వద్ద ఓఎస్డీగా పని చేయడానికి పలువురు అధికారులు ప్రయత్నించారు. అయితే వారి వివరాలను మంత్రి కొల్లు రవీంద్ర సీఎంఓకు పంపడంతో శ్రీసాయి అనే అధికారి పేరును ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ పోస్టుకు అనేక మంది అధికారుల పేర్లను ప్రభుత్వం పరిశీలించింది. ఒకరిద్దరు అధికారులు సమర్థులు, నిజాయితీ పరులైనప్పటికీ, వారికి రెండున్నర సంవత్సరాలే సర్వీసు ఉండటంతో వారిని అనర్హులుగా నిర్ణయించింది. ఇక ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనకు కావాల్సిన కృష్ణ తేజ అనే ఐఏఎస్ అధికారిని కేరళ నుంచి డిప్యుటేషన్ పై వచ్చే ఏర్పాటు చేసుకున్నారు. సమర్థులైన ఇటువంటి అధికారులు ఇతర రాష్ట్రాల్లో ఉన్నా, వారిని డెప్యుటేషన్ తీసుకువద్దామని మంత్రులకు సీఎం చూసించినట్టు తెలిసింది.తొలి విడత జరిగిన బదిలీల తరువాత రాష్ట్ర ప్రభుత్వంలోని కీలక శాఖలకు బదిలీలు జరగలేదు. ఆ అధికారులంతా టెన్షన్ తో ఎదురు చూస్తున్నారు. రిజిస్ట్రేషన్ శాఖ పోస్టింగ్ విషయంలో గత ప్రభుత్వంలో విచ్చల విడిగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విజయవాడ, తిరుపతి, విశాఖ వంటి ముఖ్య నగరాల్లో ఒకో సబ్ రిజిస్ట్రార్ కోటి రూపాయలకుపైగానే చెల్లింపులు చేసి పోస్టులు పొందారు. వారంతో ఇప్పుడు పోస్టులు నిలబెట్టుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. గత ప్రభుత్వంలో సీఎంఓ కార్యాలయం అండ తీసుకుని విజయవాడలోని ఒక సబ్ రిజిస్ట్రార్ ఇన్చార్జిగా సంవత్సరం నుంచి కొనసాగుతున్నారు. ఒకే అధికారి రెండు కీలక పోస్టుల నిర్వహణ భారమైనా, సీఎంఓ కార్యాలయం అతన్నే కొనసాగిస్తుండటంతో అర్హులకు ఆ పోస్టు బాధ్యతలు నిర్వహించే అవకాశం రావడం లేదు. దీనిపై ఒక అధికారి కోర్టుకు వెళ్లినా న్యాయం జరగలేదు. దీంతోపాటు అనేక మంది అర్హులకు సబ్ రిజిస్ట్రార్ పోస్టుల్లో నియమితులయ్యే అవకాశం లేకపోవడంతో నాన్ ఫోకల్ లోనే విధులు నిర్వహిస్తున్నారు. మరి కొంత మంది సెలవులో ఉన్నారు. ఇటువంటి వారంతా తమకు జరిగిన నష్టాన్ని, అన్యాయాన్ని కొత్త ప్రభుత్వానికి వివరించనున్నారు. ఇక జిల్లా కలెక్టర్ల బదిలీల విషయంలోనూ ఇదే జరుగుతోంది. ఆ ప్రభుత్వానికి అంటకాగిన కొందరు అధికారులకు పోస్టింగ్ లు ఇవ్వలేదు. ముఖ్యమైన జిల్లాలకు తమకు పూర్తిగా సమాచారం ఉన్న కలెక్టర్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే నిర్ణయం తీసుకున్నారు. మిగిలిన వారందరినీ ఒక వారం రోజుల్లో బదిలీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనితో అధికారుల్లో టెన్షన్ నెలకొంది. ఎప్పుడు బదిలీ ఉత్తర్వులు వస్తాయోనని ఎదురు చూస్తున్నారు.

## రోడ్లు అభివృద్ధికి సహకరించాలని మంత్రిని కోరిన గొట్టిపాటి



దర్శి మేజర్ న్యూస్. దర్శి నియోజకవర్గం లోని రోడ్లు అభివృద్ధి కి సహకరించాలని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి బి. సి. జనార్దన్ రెడ్డి ని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రిబీసీ జనార్దన్ రెడ్డి ని దర్శి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి నేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ కడియాల లలిత్ సాగర్ లు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఏపీ సచివాలయంలో బుధవారం మంత్రివర్యులు జనార్దన్ రెడ్డి ని కలిసి నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధిపై చర్చించారు. దర్శి నియోజకవర్గంలో రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయని సంబంధిత అధికారుల ద్వారా నివేదికలు తీసుకొని ప్రాధాన్యత క్రమంలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా రోడ్ల ను పూర్తి చేసేందుకు సహకరించాలని మంత్రివర్యులు జనార్దన్ రెడ్డి ని దర్శి అభివృద్ధి ప్రదాత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మంత్రిని కోరారు . దీనిపై మంత్రి సానుకూలంగా స్పదించారు అని తెలిపారు దర్శి నియోజకవర్గంలోని అద్వానంగా ఉన్న రోడ్లపై త్వరలో ప్రతిపాదనలు తయారుచేసి పంపించాలని కోరినట్లు వివరించారు. దర్శి అభివృద్ధిలో భాగమైన రోడ్ల అభివృద్ధి ముఖ్యమైన అంశంగా ఆనాడు మన ప్రియతమ ముఖ్యమంత్రిఎన్నికల సందర్భంగా ప్రజలకు దర్శి అభివృద్ధికి ఇచ్చిన హామీల లో భాగంగా నేడు మంత్రిని కోరడం జరిగిందన్నారు. అందుకు మంత్రిగారు సానుకూలంగా స్పందించడం పట్ల దర్శి ప్రజల తరఫున మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ శాఖా మంత్రివర్యులు గొట్టిపాటి రవి కుమార్ , డాక్టర్ లక్ష్మీ తో పాటు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డా. నూకసాని బాలాజీ , ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ , గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి , యర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు , కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు , సంతనూతలపాడు శాసనసభ్యులు విజయ్ కుమార్ , చీరాల శాసనసభ్యులు ఎం. ఎం కొండయ్య , జిల్లా టిడిపి యువనాయకులు దామచర్ల సత్య , మాజీ శాసనసభ్యులు పోతుల రామరావు , మాజీ శాసనసభ్యులు నారవుశెట్టి పాపారావు ఇతర తెలుగుదేశం నేతలు పెద్దలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు

- ప్రస్తుతం 9 వేల 80 కి.మీల రోడ్లు అధ్వాన్న స్థితిలో ఉన్నయి వాటిలో 8 వేల 161 కి.మీల రోడ్లకు తక్షణ మరమ్మతులు అవసరం
- రూ.2153 కోట్లతో 5731 రాష్ట్ర జిల్లా ప్రధాన రోడ్లకు ప్రత్యేక మరమ్మతులకు చర్యలు
- సిఆర్ఐఫ్ కింద రూ.1959 కోట్లతో 1605 కి.మీల పొడవున 115 పనుల పురోగతి
- 2014-19 సం.లో ఆర్ అండి బికి 14,970 కోట్లు కేటాయిస్తే 12,064 కోట్లు ఖర్చు చేశాం
- గత ప్రభుత్వం 2019-24లో 19,428 కోట్లు కేటాయించి 9,015 కోట్లే ఖర్చు చేశారు
- రాష్ట్ర రోడ్లు భవనాలు, ఆర్ అండ్ బి శాఖా మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి



అమరావతి,26 జూన్:రాష్ట్రంలో దెబ్బతిన్నఆర్అండ్బి రహదారులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు నిర్వహించి గుంతలు లేని రోడ్లుగా చేయడమే తక్షణ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు భవనాలు,పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రిగా బిసి జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.ఈమేరకు బుధవారం రాష్ట్ర సచివాలయంలో వేద పండితుల వేద ఆశ్వీర్వచనాల మధ్య పూజా కార్యక్రమం అనంతరం ఆయన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా మంత్రి జనార్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ 2014-19లో ఆర్ అండ్ బి శాఖకు బడ్జెట్లో రూ.14 వేల 970 కోట్ల రూపాయలు కేటాయిస్తే రూ.12 వేల 64 కోట్లు అనగా 80 శాతం ఖర్చు చేసి రోడ్లను బాగు చేయడం జరిగిందన్నారు.అదే గత ప్రభుత్వ హయాం 2019-24లో ఆర్ అండ్ బి కి రూ.19వేల 428 కోట్లు బడ్జెట్ ల్లో నిధులు కేటాయించి కేవలం రూ.9 వేల 15 కోట్లు అనగా 46శాతం మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు.అంతేగాక గత ప్రభుత్వంలో జరిగిన రూ.2 వేల 261 కోట్లకు బిల్లులు చెల్లించ లేదని దానివల్ల పనులు చేసినా కాంట్రాక్టర్లు చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రస్తుతం టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని మంత్రి జనార్ధన రెడ్డి పేర్కొన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 8164 కి.మీల జాతీయ రహదార్లు,12,653 కి.మీల రాష్ట్ర రహదార్లు, 27,062 కి.మీల ముఖ్య జిల్లా రహదార్లు,5663 గ్రామీణ రహదార్లు కలిపి మొత్తం 53వేల 542 కి.మీల రహదార్లు ఉండగా వాటిలో 45,378 కి.మీలు రాష్ట్ర పరిధిలోనే ఉన్నాయని మంత్రి జనార్ధన్ రెడ్డి తెలిపారు.గత ఐదేళ్ళలో తగినన్నినిధులు మంజూరు చేయని కారణంగా రోడ్లకు మరమ్మత్తులు చేపట్టడం గుంతలు పూడ్చడం జరగలేదని అన్నారు.రహదారుల ప్రాధాన్యాన్ని బట్టి ప్రతి 5 సంవత్సరములకు ఒక్కసారి రోడ్లకు ఒక లేయరు తారుతో ప్రత్యేక మరమత్తుల క్రింద చేయడం జరగాల్సి ఉందని గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయని కారణంగా సుమారుగా 22,007 కిలోమీటర్ల రోడ్లకు ప్రత్యేక మరమత్తులు చేయవలసి ఉందని పేర్కొన్నారు.ప్రస్తుతం దాదాపు 9080 కిలోమీటర్ల రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయని తక్షణం 8161 కిలోమీటర్ల ప్రధాన జిల్లా రహదార్లు,3340 కిలోమీటర్ల రాష్ట్ర రహదార్లు ప్రత్యేక మరమత్తులకై ప్రతిపాదనలు ఉన్నాయని మంత్రి తెలిపారు.దెబ్బతిన్న రహదారులను మరమ్మత్తులు చేపట్టి రోడ్లలో గుంతలు లేకుండా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.జిల్లా అధికారులు నుండి గుంతలను పూడ్చుటకు మరియు అత్యవసర మరమత్తులకు రూ. 284 కోట్లతో ప్రతిపాదనలు వచ్చాయని మంజూరుకు పరిశీలన చేస్తున్నట్టు మంత్రి జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్రంలో న్యూడెవలప్‌మెంట్ బ్యాంక్ ఆర్ధిక సహాయంతో రూ.6400 కోట్లతో 2 ప్రాజెక్టులు మంజూరు కాగా దానిలో 70% న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ రుణము మరియు 30% రాష్ట్ర ప్రభుత్వ వాటా.రూ.3014 కోట్లతో మొదటి ఫేజ్ క్రింద 13 ప్యాకేజీల్లో పనులు జరుగుతుండగా ఇప్పటి వరకూ రూ.510 కోట్ల పనులు జరిగాయని మంత్రి జనార్ధన్ రెడ్డి వెల్లడించారు.గత ప్రభుత్వం న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఇచ్చిన అడ్వాన్స్ రుణమును సకాలంలో కాంట్రాక్టర్లకు చెల్లించక పోవడంతో పనులు మందకొడిగా జరుగుతున్నాయని మంత్రి తెలిపారు.

అదే విధంగా సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సి ఆర్ ఐ ఎఫ్) స్కీం క్రింద 1959 కోట్ల రూపాయల వ్యయంతో 1605కి.మీ.ల పొడవుతో 115 పనులు జరుగుతుండగా ఇప్పటికే రూ 428 కోట్ల తో 350 కి.మీ.ల.పొడవున 39 పనులు పూర్తి కాగా 1255 కి.మీ. పొడవున రూ 1531 కోట్లతో 76 పనులు పురోగతిలో ఉన్నాయని మంత్రి జనార్ధన్ రెడ్డి తెలిపారు. 2023-24లో పనుల చెల్లింపునకుగాను కేంద్ర ప్రభుత్వం రూ 483 కోట్లు విడుదల చేస్తే వాటిలో కేవలం రూ 253 కోట్లు మాత్రమే గత ప్రభుత్వం పనులకు చెల్లించి సుమారు రూ 230 కోట్లు గుత్తేదార్లకు చెల్లించకుండా ప్రక్కదారి పట్టించడం జరిగిందని మంత్రి జనార్ధన్ రెడ్డి వివరించారు.


సేతు బంధన్ పథకం కింద పది ఆర్వోబిల నిర్మాణానికి 592 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగినది.ఇందులో 5 అర్వోబిల నిర్మాణానికి 351 కోట్ల రూపాయలతో టెండర్ ప్రక్రియ పూర్తి చేయగా పనులు పురోగతిలో ఉన్నాయని మంత్రి జనార్ధన్ రెడ్డి తెలిపారు.

ఇతర శాఖలకు సంబందించిన 38 పనులు,24 న్యాయశాఖ భవనాలు రూ. 1079.44 కోట్లతో మంజూరు కాగా వాటిలో 1 ఆఫీసు భవనము,13 డిపోసిట్ పనులు,11 న్యాయశాఖ భవనములు పూర్తయ్యాయని మంత్రి పేర్కొన్నారు.ప్రైమరీ హెల్త్ సెంటర్లు నూతన భవన నిర్మాణము మరియు మరమత్తులకు సంబంధించి 1203 పనులు రూ.875.36 కోట్లుకు మంజూరు కాగా 1051 పనులు పూర్తయ్యాయని మిగతా పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.

ఈకార్యక్రమంలో రాష్ట్ర పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి డా.యువ రాజ్,ఆర్ అండ్ బి ఇఎన్సిలు కె.నయీముల్లా,వేణుగోపాల్ రెడ్డి,సిఇలు శ్రీనివాసులు రెడ్డి, రామచంద్ర,వెంకటేశ్వరరావు,సుకన్య, బుచ్చిరాజు,ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

(జారీ చేసినవారు కమీషనర్ సమాచార పౌర సంబంధాలశాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం)

## ప్రతిష్ఠాత్మకంగా రొట్టెల పండుగ



నెల్లూరు : రొట్టెల పండుగ అనగానే నెల్లూరు బారా షహీద్ దర్గా గుర్తుకు వస్తుంది.. మొక్కు కోవడానికి.. మొక్కులు చెల్లించుకోవడానికి.. ఇలా ప్రత్యేక రొట్టులు సమర్పించుకుంటారు భక్తులు.. దీనిని రోటియాన్ కి ఈద్ లేదా రొట్టెల పండుగగా నిర్వహిస్తారు.. ప్రతీ ఏడాది మూడు రోజుల పాటు ఈ పండుగ నిర్వహిస్తారు.. ముహర్రం నెలలో వార్షిక కార్యక్రమం జరుపుకుంటారు. ఆలయాన్ని సందర్శించిన మహిళలు నెల్లూరు ట్యాంక్‌లో రోటీలు మార్చుకుంటారు.. ఇక, బారా షహీద్ దర్గా వద్ద రొట్టెల పండగ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రొట్టెల పండుగను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తాం.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తాం అన్నారు. దర్గా వద్ద ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తాం.. దర్గా పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించేలా మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేకంగా వైద్య బృందాలను అందుబాటులో ఉంచుతాం.. రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా అధికారులు సిబ్బంది వ్యవహరించాలని సూచించారు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.

ఇక, సమీక్షా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ మాట్లాడుతూ.. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో దర్గా ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశాం.. 2014-19 మధ్య కాలంలో దర్గా అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.20 కోట్ల రూపాయలను మంజూరు చేశారు.. ప్రస్తుతం ప్రభుత్వంలోని ఏ శాఖలోనూ నిధులు లేవు. పురపాలక శాఖకు పన్నుల రూపంలో 3 వేల కోట్ల రూపాయలు వచ్చాయి.. కానీ, వాటిని గత ప్రభుత్వం పూర్తిగా వాడేసిందన్నారు.. దర్గా వద్ద దుకాణాలకు నిర్వహించిన వేలంలో రూ. కోటి 56 లక్షల మేర నిధులు వచ్చాయి.. వాటిని దర్గా అభివృద్ధి కోసం వినియోగిస్తాం అన్నారు.. శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులు ఇబ్బంది పడకుండా సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు మంత్రి నారాయణ.

## ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా రెవిన్యూ సేవలు



అమరావతి, జూన్ 26 : ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా ప్రజలకు మెరుగైన సేవలు అందజేయడంలో రెవిన్యూ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆదేశించారు. ప్రతి వ్యక్తికి జననం నుండి మరణం వరకూ పలు రకాల సేవలు అందజేయడంలో కీలక పాత్ర పోషించే రెవిన్యూ అధికారులు, ఉద్యోగులు ఎంతో ఓర్పు, నేర్పుతో ప్రజలకు సేవచేయడం వల్లే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే విషయాన్ని రెవిన్యూ ఉద్యోగులు అంతా గుర్తించాలన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సర్వే, సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్సు శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమావేశమై పలు ప్రాధాన్యతా అంశాల అమలుతీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ అంశాలకు సంబందించి ప్రజలు ఎక్కువగా సమస్యలను, ఇబ్బందులకు ఎదుర్కోవడం జరుగుతుంటుందన్నారు. అసలు ఎటు వంటి అంశాలు, సందర్భాల్లో ప్రజలు సమస్యలను, ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందనే విషయాన్ని రెవిన్యూ అధికారులు ముందుగానే గుర్తించి, వాటి శాశ్వత పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలన ఆదేశించారు. రెవిన్యూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రీవెన్సు సెల్ ను కూడా ఏర్పాటు చేయాలనే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. అందుకు తగ్గట్టుగా రెవిన్యూ శాఖలోని మంచి అనుభవం గల అధికారులు తగు సూచనలు, సలహాలు అందజేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అమలు చేయబడుచున్న డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్సు మోడరనైజేషన్ ప్రోగ్రాం, రీ సర్వే, రీసర్వే గ్రామాల్లోని ఫైనల్ రికార్డుల స్థితిగతులు, న్యూ సిటిజన్ సర్వీసెస్ అమలు, రెవిన్యూ అధికారులకు అందజేసే సర్వే శిక్షణ, కుల ధృవీకరణ పత్రాల సత్వర జారీకై అనుసరిస్తున్న విధి విధానాలు మరియు ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న పలు ముఖ్యమైన ఫైల్స్ స్థితి గతులు తదితర అంశాలపై సీసీఎల్ఏ జి సాయిప్రసాద్, సర్వే శాఖ కమిషనర్ సిద్ధార్థ జైన్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ స్పెషల్ సిఎస్ అజయ్ జైన్, సీసీఎల్ఏ జి సాయిప్రసాద్, సర్వే శాఖ కమిషనర్ సిద్ధార్థ జైన్ తదితరులతో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## కేంద్రమంత్రికి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి విజ్ఞప్తి



న్యూఢిల్లీ, అమరావతి: వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను లాభాల బాటలోకి తీసుకుని వచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి కేంద్రమంత్రి కుమార స్వామిని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ పురందేశ్వరి నాయకత్వంలో ఒక ప్రతినిధి బృందంతో ఢిల్లీలో ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఒక యాక్షన్ ప్లాన్ ను తయారు చేసి కేబినెట్ మంత్రి కుమార స్వామితో ఆమె సమావేశమై వినతిపత్రం సమర్పించారు. గతంలో ఇచ్చిన వినతుల ఆధారంగా కుమార స్వామి అధికార యంత్రాంగంతో చర్చలు జరిపిన విషయాన్ని కుమార స్వామి ఎంపీ పురందేశ్వరి, ప్రతినిధి బృందానికి వివరించారు. విశాఖ ఉక్కు (వైజాగ్ స్టీల్ ప్లాంట్)- ఆంధ్రుల హక్కు అనే ఉద్యమంలో నుండి వచ్చిన ఒక భారీ పరిశ్రమ అని కుమార స్వామికి తెలిపారు. ఆంధ్రుల సెంటిమెంట్ ను గౌరవిస్తూ నిర్ణయం ఉండాలన్న విషయాన్ని ప్రస్తావిస్తూ స్టీల్ ప్లాంట్ ను సమర్థవంతంగా నిర్వహిస్తూ లాభాల బాటలోకి తీసుకుని వచ్చే కోణంలో మాత్రమే విధానాలు ఉండాలన్న విషయాన్ని ఆయన వద్ద ప్రస్తావిస్తూ సుదీర్ఘ చర్చలు జరిపారు. స్టీల్ ప్లాంట్ కు పూర్వ వైభవం తీసుకొని వచ్చేందుకు అవసరమైన అన్ని విషయాలను పరిగణలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా పురందేశ్వరి కేంద్ర మంత్రిని కోరారు. ఎంపీ పురందేశ్వరి జరిపిన చర్చలతో కేంద్రమంత్రి కుమారస్వామి సానుకూలంగా స్పందించారు. అధికారులతో కూలంకుషంగా చర్చలు జరిపిన తరువాత ఇదే విషయం పై రెండు నెలల్లో మరో మారు సమావేశం నిర్వహించుకుందామని ఎంపీ పురందేశ్వరికి హామీ ఇచ్చారు. కేంద్రమంత్రి కుమార స్వామిని కలిసిన వారిలో ఎంపీ పురందేశ్వరితో పాటు ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, అనకాపల్లి ఎంపి సిఎం రమేష్, ఏపీకి చెందిన సాగి కాశీ విశ్వనాధరాజులు పాల్గొన్నారు.


**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

గాజులరామారం సర్కిల్-26

నిట్ నెం.03/DB/GJRM/Circle-26/GHMC/2024-25, తేదీ: 26-06-2024

**పని పేరు:** (12) నెలల పాటు నీటి బుడగలు మరియు ఆఫీస్ ఫర్నిచర్ మరియు ప్లంబింగ్, శానిటరీ వస్తువులు సరఫరా. **అంచనా వ్యయం రూ. లక్షలలో : 7.50 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 27-06-2024 మ॥ 3.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 201-07-2024 మ॥ 3.30 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గాజులరామారం సర్కిల్ - 26, GHMC, సెల్: 9849906776. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గాజులరామారం సర్కిల్-26, GHMC

DIPR.RO.No.1168-PP/CL/Advt/1/2024-25 , Dt : 26-06-2024

**తెలంగాణ ప్రభుత్వం**
**రహదారులు మరియు భవనముల శాఖ వారి కార్యాలయము, హైదరాబాద్**

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

e-నిట్ నెం. 07/SE/R&B/Elec/Hyd/2024 -25, తేది: 24-06-2024

(1) నల్గొండ జిల్లాలో సెంట్రల్ లైటింగ్ అందించడం లేదు. మొత్తం ECV సుమారు: 93.05 లక్షలు. చివరి తేదీ / టెండర్ల స్వీకరణకు సమయం 03.07.2024 మధ్యాహ్నం 12.00 గంటలకు. మరిన్ని వివరాల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.inని సందర్శించండి. సంప్రదించాల్సిన నెం. 9440818170.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆర్&బి, ఎలక్ట్రికల్ సర్కిల్, హైదరాబాద్

DIPR.RO.No.176-DP/CL/Advt/1/2024-25 , Dt : 26-06-2024

**AN INVESTOR EDUCATION AND AWARENESS INITIATIVE**

Do join us to learn more about Mutual Funds.

**Date and Venue:**

Saturday, 29th June 2024; 6:30 p.m. onwards.
at The Plaza Hotel, Begumpet, Hyderabad - 500016, Telangana.
For registration, please contact: Shubhadeep Kanjilal, Mobile: 92305 30003.

Registration is compulsory.
The registration time will be from 9:30 am to 5:30 pm.
No walk-ins will be allowed.


Azadi Ka Amrit Mahotsav | HDFC MUTUAL FUND BHAROSA APNO KA

**An Investor Education and Awareness Initiative**

Visit https://www.hdfcfund.com/information/key-know-how to know more about the process to complete a one-time Know Your Customer (KYC) requirement to invest in Mutual Funds. Investors should only deal with registered Mutual Funds, details of which can be verified on the SEBI website (www.sebi.gov.in/intermediaries.html). For any queries, complaints & grievance redressal, investors may reach out to the AMCs and / or Investor Relations Officers. Additionally, investors may also lodge complaints directly with the AMCs, if they are unsatisfied with the resolutions given by AMCs they may raise complaint through the SCORES portal on https://scores.gov.in. SCORES portal facilitates investors to lodge complaint online with SEBI and subsequently view its status. In case the investor is not satisfied with the resolution of the complaints raised directly with the AMCs or through the SCORES portal, they may file any complaint on the Smart ODR on https://smartodr.in/login.

**Mutual Fund investments are subject to market risks, read all scheme related documents carefully.**

## నేడు సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల దినోత్సవం



సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక, వివిధ రంగాలలో వృద్ధి మరియు ఆవిష్కరణలను నడిపిస్తున్నాయి. ఈ మిలియన్ల వ్యాపార సంస్థలు ఉపాధికి శక్తివంతమైన ఇంజన్లు మరియు మరింత కలుపుకొని మరియు స్థితిస్థాపకంగా ఉండే ఆర్థిక వ్యవస్థను నిర్ధారించడానికి ఉత్ప్రేరకాలు. జూన్ 27న జరుపుకునే ప్రపంచ సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు దినోత్సవం, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో, ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో మరియు ప్రపంచవ్యాప్తంగా ఉపాధి అవకాశాలను అందించడంలో సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు పోషించే కీలక పాత్రను గుర్తిస్తుంది. పిరమల్ ఫైనాన్స్ మేనేజింగ్ డైరెక్టర్ జైరామ్ శ్రీధరన్ మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల సమగ్ర వృద్ధిని ప్రోత్సహించడంలో ఆర్థిక సంస్థలు పోషించే కీలక పాత్రను నొక్కి చెప్పారు. " సమగ్ర వృద్ధిని నడపడంలో ఆర్థిక సంస్థలు పోషించే కీలక పాత్రను మేము గుర్తించాము. వారి అభివృద్ధిని ప్రోత్సహించడానికి, ఆర్థిక సంస్థలు బహుముఖ విధానాన్ని అవలంబించాలి. మొదటిది, ఫైనాన్స్కు అతుకులు లేకుండా యాక్సెస్ చేయడం చాలా ముఖ్యం. రెండవది, రుణ సేవలకు మించినది. మైక్రోలోన్లు మరియు ఫ్లెక్సిబుల్ క్రెడిట్ లైన్లతో సహా రూపొందించబడిన రుణ పరిష్కారాలు సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు ప్రత్యేక అవసరాలను తీరుస్తాయి. డిజిటల్ ప్లాట్ఫారమ్ల ద్వారా రుణ ఆమోద ప్రక్రియను క్రమబద్ధీకరించడం వల్ల అడ్డంకులు గణనీయంగా తగ్గుతాయి, మూలధనానికి వేగవంతమైన ప్రాప్యతను అనుమతిస్తుందన్నారు.

## సోనీ పిక్చర్స్ నెట్వర్క్స్ ఇండియా సీఈఓ బదిలీ



ఎంటర్టైన్మెంట్ పరిశ్రమలో ప్రముఖ శక్తిగా ఉన్న సోనీ పిక్చర్స్ నెట్వర్క్స్ ఇండియా (ఎస్పిఎన్ఐ) గౌరవ్ బెనర్జీని కొత్త మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) గా నియమిస్తున్నట్లు సగర్వంగా ప్రకటించింది. ఎన్.పి. సింగ్ స్థానంలో గౌరవ్ బెనర్జీ 25 ఏళ్ల పాలనలో ఎస్పిఎన్ఐని అపూర్వ శిఖరాలకు తీసుకెళ్లారు. , వినోద పరిశ్రమలో అనుభవజ్ఞుడైన ప్రొఫెషనల్ గౌరవ్ బెనర్జీ మాట్లాడుతూ, "ఎస్పిఎన్ఐలో ఎండి మరియు సిఇఒ పాత్రను స్వీకరించడం నాకు చాలా గౌరవంగా ఉంది. ఎన్.పి. సింగ్ యొక్క అసాధారణ నాయకత్వంలో, ఎస్పిఎన్ఐ వినోద పరిశ్రమలో అద్భుతమైన విజయాన్ని మరియు సృజనాత్మకతను సాధించింది. ఒరిజినల్ ప్రోగ్రామింగ్ లో కొత్త సరిహద్దులను అన్వేషిస్తున్నప్పుడు, మా వీక్షకుల అనుభవాలను మెరుగుపరచడంలో, భారతదేశం అంతటా మా పంపిణీ పాదముద్రను నడపడానికి మరియు మా ఆదాయాలను గణనీయంగా పెంచుతున్నప్పుడు ప్రతిభావంతులైన బృందాలకు నాయకత్వం వహించడానికి నేను ఉత్సాహంగా ఉన్నాను. మేము కలిసి, వినోదంలో కొత్త బెంచ్మార్క్లను సెట్ చేస్తాము మరియు మా ప్రేక్షకులు మరియు భాగస్వాములకు అసాధారణ విలువను అందిస్తాము.

## ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ ఐటి రెయిన్నింగ్ ఆఫర్లు



హైదరాబాద్ : ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ ఎయిర్లైన్స్ అవార్డ్-విన్నింగ్ వెబ్సైట్ , ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ వెబ్సైట్, మొబైల్ యాప్ మరియు ఇతర ప్రధాన బుకింగ్ ఛానెల్లలో "ఎప్పటికైనా అతిపెద్ద స్ప్లాష్ సేల్"ని ప్రారంభించింది. 30 సెప్టెంబర్ 2024 వరకు ప్రయాణం కోసం జూన్ 28 వరకు చేసిన బుకింగ్ల కోసం, ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ . కామ్ ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ మొబైల్ యాప్లో బుకింగ్ చేసే సభ్యులకు ఎక్స్ప్రెస్ లైట్ ధరలు ?883 నుండి ప్రారంభమవుతాయిబీ ఇతర బుకింగ్ ఛానెల్లలో ఎక్స్ప్రెస్ విలువ ఛార్జీలు ?1,096 నుండి ప్రారంభమవుతాయి. ఎక్స్ప్రెస్ లైట్ ఛార్జీలలో ఎటువంటి రుసుము లేకుండా అదనంగా 3 కిలోల క్యాబిన్ బ్యాగేజీని ముందస్తుగా బుక్ చేసుకునే అవకాశం మరియు చెక్-ఇన్ బ్యాగేజీకి తగ్గింపు రుసుము ?1000, దేశీయ విమానాల్లో 15 కిలోలకు మరియు అంతర్జాతీయ విమానాల్లో 20 కిలోలకు ?1300.ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ లాయల్టీ మెంబర్లు ?100- ?400 వరకు ప్రత్యేక తగ్గింపులను పొందుతారు మరియు ఎయిర్లైన్ వెబ్సైట్లో గరిష్టంగా 8% న్యూకాయిన్ వరకు సంపాదించవచ్చు, అదనంగా 50% బిజ్ మరియు ప్రైమ్ సీట్లు, 25% హాట్ మీల్స్ మరియు 33 వంటి ప్రత్యేకమైన ఫ్యాబ్ డీల్లు ఉంటాయి. పానీయాలపై 8% తగ్గింపు. లాయల్టీ సభ్యులతో పాటు, విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు,ఎఎంఈలు, వైద్యులు మరియు నర్సులు మరియు సాయుధ దళాల సభ్యులు మరియు వారిపై ఆధారపడిన వారు కూడా ఎయిర్లైన్ వెబ్సైట్ మరియు మొబైల్ యాప్లో ప్రత్యేక తగ్గింపు ధరలను బుక్ చేసుకోవచ్చు.

## నిజమైన స్నేహితుల ను కలిపే స్నాప్ చాట్



సెలబ్రిటీ తల్లిదండ్రులు టిస్కా చోప్రా, మరియా గోరెట్టి, యువ నటుడు మరియు స్నాప్ స్టార్ నితాన్షి గోయెల్ మరియు పరిశ్రమ నిపుణుడు అపరాజితా భారతి ఉన్న టీనేజ్ ఆన్లైన్ భద్రతపై ముంబైలో ప్రత్యేకమైన ప్యానెల్ చర్చను నిర్వహిస్తోంది. యాప్లో సురక్షితమైన మరియు సానుకూల అనుభవాన్ని పెంపొందించడంపై దృష్టి సారించడంతో, కొత్త భద్రతా ఫీచర్ల సూట్ను పరిచయం చేసింది, అన్నీ ను ప్రత్యేకంగా చేసే నిజమైన స్నేహితుల సంబంధాలను బలోపేతం చేయడానికి మరియు బలోపేతం చేయడానికి రూపొందించబడ్డాయి. ఈ కొత్త ఫీచర్లు ఆన్లైన్ హాని నుండి యువకులను మరియు విస్తృత కమ్యూనిటీని మరింత రక్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి. టీనేజ్ ఆన్లైన్ భద్రతపై ముఖ్యమైన సంభాషణను ప్రారంభించేందుకు, స్నాప్చాట్ ప్రభావవంతమైన తల్లిదండ్రులు టిస్కా చోప్రా మరియు మరియా గోరెట్టి, నటుడు మరియు స్నాప్ స్టార్ నితాన్షి గోయెల్, యాక్టివ్ సిటిజన్షిప్ కోసం యంగ్ లీడర్స్ సహ వ్యవస్థాపకురాలు అపరాజిత భారతి మరియు ఉత్తరా గణేష్తో కూడిన ప్యానెల్ చర్చను నిర్వహించింది. , స్నాప్లో పబ్లిక్ పాలసీ హెడ్. ప్యానెల్ డిజిటల్ అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యత, అందుబాటులో ఉన్న ఆన్లైన్ వనరులను గరిష్టంగా ఉపయోగించడం మరియు ఇంటి వద్ద యువకులతో బహిరంగ సంభాషణలను నిర్వహించడం వంటి క్లిష్టమైన అంశాలను అన్వేషించింది.స్నాప్ చాట్ పబ్లిక్ పాలసీ-సౌత్ ఏషియా హెడ్ ఉత్తరా గణేష్ మాట్లాడుతూ స్నాప్ చాట్ ఎల్లప్పుడూ ఒక ప్రత్యేకమైన ప్రదేశంగా ఉంటుంది, ఇక్కడ మీరు నిజంగా మీరే మరియు మీ నిజమైన స్నేహితులతో కనెక్ట్ అవ్వవచ్చు. భారతదేశంలోని యువకులు మా ప్లాట్ఫారమ్లో సమయాన్ని గడపడానికి ఇష్టపడతారు మరియు ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా యుక్తవయస్కులకు సురక్షితమైన మరియు అనుకూలమైన ప్రదేశంగా మార్చడానికి మేము అంకితభావంతో ఉన్నాము. మా సరికొత్త భద్రతా ఫీచర్లు నిజమైన స్నేహాలకు మద్దతు ఇవ్వడం, స్మార్ట్ ఎంపికలు చేయడానికి టీనేజ్లకు అధికారం ఇవ్వడం మరియు మా యాప్ని ఉపయోగిస్తున్నప్పుడు ప్రతి స్నాప్చాటర్ సురక్షితంగా మరియు నమ్మకంగా ఉండేలా చూసుకోవడం.

## ఫ్యూచర్ జనరలీ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్

### పాలసీదారులకు 12% అధిక బోనస్

FUTURE GENERALI
TOTAL INSURANCE SOLUTIONS


ముంబై : ఫ్యూచర్ జనరలీ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ఇటీవల 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను అత్యధికంగా రూ. 59.80 కోట్ల బోనస్ ప్రకటించింది. దీనివల్ల పార్టిసిపేటింగ్ ప్రోడక్టులలో పెట్టుబడులు పెట్టిన 1,01,000 మందికి పైగా పాలసీదారులకు ప్రయోజనం లభించగలదు. 2022-23 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2023-24 ఆర్థిక సంవత్సర బోనస్ 12 శాతం అధికం కావడం గమనార్హం. నగదు బోనస్ గణనీయంగా 43% పెరిగి రూ. 14.60 కోట్లకు చేరగా, టెర్మినల్ బోనస్ కూడా గణనీయంగా 49 శాతం పెరిగి రూ. 4.54 కోట్లకు చేరింది. 2024 ఆర్థిక సంవత్సరం నుంచి పూర్తిగా ప్రీమియం చెల్లించిన పాలసీలు లేదా ఫుల్లీ పెయిడ్ పాలసీలకు అదనంగా, నిర్దిష్ట అర్హతా ప్రమాణాలను బట్టి, రెడ్యూస్డ్ పెయిడప్ స్టేటస్ నుంచి నిష్క్రమించే పాలసీదారులకు టెర్మినల్ బోనస్లను మంజూరు చేసే విధానాన్ని అమల్లోకి తెచ్చింది."అత్యధిక పార్టిసిపేటింగ్ బోనస్ ప్రకటించడమనేది మా పటిష్టమైన ఆర్థిక పరిస్థితికి నిదర్శనం. దీర్ఘకాలిక జీవిత లక్ష్యాల సాధనలో కస్టమర్లకు తోడ్పాటు అందించాలన్న మా నిబద్ధత మేము అనుసరించే విధానాలన్నింటిలోనూ స్పష్టంగా కనిపిస్తుంది. వార్షిక ప్రాతిపదికన, జీవిత లక్ష్యాలను సాధించుకునేందుకు తోడ్పడే మా ప్రత్యేక పెట్టుబడి వ్యూహాలకు అనుగుణమైన వేల్యూ-ప్యాక్డ్ ప్రోడక్టులను కస్టమర్లకు అందిస్తున్నాం" అని బోనస్ను ప్రకటించిన సందర్భంగా ఫ్యూచర్ జనరలీ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఎండీ సీఈఓ అలోక్ రుంగ్టా తెలిపారు.

## 2030 నాటికి 3 కోట్ల మందికి చేరువయ్యే బ్యూటీ వెల్నెస్ రంగం



న్యూఢిల్లీ : బ్యూటీ వెల్నెస్ రంగంలో రాణించాలని ఆకాంక్షించే యువతకు సాధికారత మరియు ప్రోత్సాహం కోసం, కేంద్ర సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత), నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ జయంత్ చౌదరి సమావేశమయ్యారు మరియు పిఎంకెవివై 4.0 మరియు స్కిల్ ఇండియా క్రింద వివిధ సిఎస్ఆర్ ప్రాజెక్ట్ల క్రింద సర్టిఫికేట్ పొందిన 270 మంది అభ్యర్థులను అభినందించారు. బ్యూటీ అండ్ వెల్నెస్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ నిర్వహించిన 3వ కాన్వొకేషన్ వేడుకలో ఇది జరిగింది, ఇది ఇప్పటివరకు మిషన్ కింద 13 లక్షల మందికి పైగా అభ్యర్థులకు శిక్షణ ఇచ్చింది. ఈ వేడుక ఎల్జిబిటిక్యూఐఏ కమ్యూనిటీకి చెందిన వ్యక్తులు మరియు యాసిడ్ దాడి బాధితుల ధృవీకరణకు సాక్షిగా నిలిచింది, కలుపుకొని, విభిన్నమైన మరియు సంపూర్ణమైన నైపుణ్య పర్యావరణ వ్యవస్థను స్థాపించడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ఈ సందర్భంగా స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ మంత్రిత్వ శాఖ రాష్ట్ర మంత్రి (స్వతంత్ర బాధ్యత) శ్రీ జయంత్ చౌదరి మాట్లాడుతూ, "గ్లోబల్ బ్యూటీ అండ్ వెల్నెస్ రంగం ఒక ఆశాజనకమైన సూర్యోదయ పరిశ్రమ, మరియు భారతదేశం ప్రపంచాన్ని అధిగమించింది. ఈ రంగంలో వృద్ధి. మరియు గత తొమ్మిదేళ్లలో, మహిళా సాధికారత మరియు వ్యవస్థాపకతపై బలమైన దృష్టితో 106 ఉద్యోగ పాత్రలను సృష్టించి, విశేషమైన మైలురాళ్లను సాధించిందని తెలుసుకోవడం ప్రోత్సాహకరంగా ఉంది. , ఈ శక్తివంతమైన పరిశ్రమలో తమను తాము నాయకులుగా మార్చుకున్నారు. వారిలో స్ఫూర్తిదాయకమైన యాసిడ్ దాడి బతికి ఉన్నవారు తమ సొంత కథల విజేతలుగా మారారన్నారు. ఈ కార్యక్రమం న్యూ ఢిల్లీలోని ఇండియన్ హాబిటాట్ సెంటర్లో జరిగింది ఇందులో ఎంఎస్డిఈ సెక్రటరీ అతుల్ కుమల్ తివారీ, %చీణజ% మరియు ఎండి , ఎన్ఎస్ డిసీ ఇంటర్నేషనల్ ఎండి మరియు డాక్టర్. బ్లాసమ్ కొచర్, చైర్పర్సన్, వేద్ మణి తివారి సహా ప్రముఖ ప్రముఖులు పాల్గొన్నారు.

## మరింత వినోదం కోసం జీ5తో కలిసిన వీ మూవీస్ & టీవీ యాప్





మరింత అందుబాటు ధరలో మరింత వినోదాన్ని పొందే దిశగా మారుతున్న వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా సేవలు అందించడాన్ని కొనసాగిస్తూ టెలికం ఆపరేటరు వీ తమ కంటెంట్ అగ్రిగేటర్ యాప్, వీ మూవీస్ అండ్ టీవీ ని ఈ ఏడాది సరికొత్త రూపంలో ప్రవేశపెట్టింది. డిస్నీం హాట్స్టార్ వంటి ప్రస్తుత టాప్ సంస్థలకు అదనంగా ప్రముఖ ఓటీటీ సంస్థల్లో ఒకటైన జీ5తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు వీ తాజాగా ప్రకటించింది. దీనితో వీ మూవీస్ అండ్ టీవీ యాప్ ఇప్పుడు ఒకే సింగిల్ సబ్స్క్రిప్షన్తో నెలకు రూ. 248తో 17 ఓటీటీ యాప్లను అందిస్తుంది. వీ మూవీస్ అండ్ టీవీకి సింగిల్ సబ్స్క్రిప్షన్ తీసుకోవడం ద్వారా వీ యూజర్లు ఇకపై డిస్నీం హాట్స్టార్, సోనీ లివ్, జీ5 వంటి ప్రముఖ యాప్లలోని తమ ఫేవరెట్ కంటెంట్ను మొబైల్ మరియు టీవీల్లో ఆస్వాదించవచ్చు. విద్యా బాలన్ నటించిన దో ఔర్ దో ప్యార్, ప్రస్తుతం కొనసాగుతున్న ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్ 2024, మంజుమ్మెల్ బాయ్స్, అరణ్మనై 4 వంటి ప్రాంతీయ భాషల్లోని బ్లాక్బస్టర్ సినిమాలు, షోలను డిస్నీం హాట్స్టార్ యాప్లోబీ యూఈఎఫ్ఏ యూరో కప్, 'గుల్లక్' సీజన్ 4, శ్రీలంకలో భారత్ టూర్, స్కామ్ 2003, రాకెట్ బాయ్స్ మొదలైనవాటిని సోనీ లివ్లోబీ 'సన్ఫవర్', 'బ్రోకెన్ న్యూస్', తాజ్ వంటి షోలు, 'సిర్ఫ్ ఏక్ బందా కాఫీ హై', 'కడక్ సింగ్', 'వీర్ సావర్కర్', 'శామ్ బహదూర్' వంటి సినిమాలు ఇంకా మరెన్నింటినో జీ5లో వీ యూజర్లు ఆస్వాదించవచ్చు."సౌకర్యం, మరింత అదనపు విలువ అనే రెండు అంశాలు భారత్లో కొనుగోలు నిర్ణయాలను ప్రభావితం చేయడంలో కీలకమైనవని వీ భావిస్తోంది. దానికి తగ్గట్లుగా మా కస్టమర్ల అవసరాలకు అనుగుణమైన సొల్యూషన్స్ అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాం. మా కంటెంట్ అగ్రిగేటర్ ప్లాట్ఫాం అయిన వీ మూవీస్ అండ్ టీవీ యాప్ ఒకే ఒక్క ప్లాన్తో 17 ఓటీటీ ప్లాట్ఫాంలకు యాక్సెస్ అందిస్తుంది. దీని వల్ల వినోద వినియోగంపై వ్యయాలు తగ్గడమే కాకుండా వివిధ ఓటీటీ యాప్లకు వేర్వేరుగా సబ్స్క్రయిబ్ చేసుకునే సమస్యా తప్పుతుంది" అని వొడాఫోన్ ఐడియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అవనీష్ ఖోస్లా తెలిపారు.

## కెనడాలో టిడి - ఎంపవర్ ఫైనాన్సింగ్ సహకారం

MPOWER FINANCING

ప్రపంచ స్థాయి బ్యాంకింగ్ మరియు ఫైనాన్సింగ్ ఉత్పత్తులను యాక్సెస్ చేయడానికి, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మంచి విద్యార్థులకు సహాయం చేయడానికి ప్రతి సంస్థ యొక్క బలాన్ని కొత్త సంబంధం ప్రభావితం చేస్తుంది. టిడి - ఎంపవర్ ఫైనాన్సింగ్ కెనడాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న భారతీయ విద్యార్థులకు బ్యాంకింగ్ అనుభవాన్ని సులభతరం చేయడంలో సహాయపడటానికి ఒక సహకారాన్ని ప్రకటించాయి. ఎంపవర్ ఫైనాన్సింగ్ , మిషన్-ఆధారిత ఫిన్టెక్ సంస్థ మరియు అంతర్జాతీయ విద్యార్థి ఫైనాన్సింగ్లో అగ్రగామిగా ఉంది, ఇది ఒక సూట్ను అందించడానికి కెనడాలో రెండవ అతిపెద్ద మరియు ఉత్తర అమెరికాలో ఆరవ అతిపెద్ద బ్యాంకు అయిన టిడితో కలిసి పని చేస్తున్నట్లు ప్రకటించింది. కెనడాకు వారి ప్రయాణంలో విద్యార్థులకు అతుకులు లేని బ్యాంకింగ్ అనుభవాన్ని అందించడంలో సహాయపడటానికి అవసరమైన ఆర్థిక వనరులు."కెనడాలో అంతర్జాతీయ విద్యార్థుల ఆర్థిక అవసరాలకు మెరుగైన మద్దతునిచ్చేందుకు టిడి వంటి పెద్ద మరియు ప్రసిద్ధి చెందిన ఆర్థిక సంస్థతో కలిసి పనిచేయడానికి మేము సంతోషిస్తున్నాము" అని - ఎంపవర్ ఫైనాన్సింగ్ సిఈఓ మరియు సహ వ్యవస్థాపకుడు మను స్మాడ్జా అన్నారు. "మా విద్యార్థులు - కెనడాలోని అగ్రశ్రేణి సంస్థల నుండి మాస్టర్స్ డిగ్రీలను అభ్యసించే వారు - కెనడాలో తమ ప్రయాణాలను ప్రారంభించేటప్పుడు టిడి వారికి అందించగల చెక్కింగ్ ఖాతాలు, పొదుపు ఖాతాలు మరియు క్రెడిట్ కార్డ్లతో సహా ఆర్థిక ఉత్పత్తుల శ్రేణి నుండి ప్రయోజనం పొందుతారు. తగిన ఆర్థిక ఉత్పత్తులు, కెరీర్ గైడెన్స్ మరియు విద్యార్థి వీసా సపోర్ట్తో పాటు విద్యకు సంబంధించిన నిధులకు మించి విద్యార్థులకు - ఎంపవర్మద్దతునిస్తుంది అనేదానికి ఈ సహకారం తాజా ఉదాహరణ.

## దుబాయ్ లో అత్యున్నత వారసత్వ- సాంస్కృతిక కేంద్రాలు



స్కైలైన్ మరియు సంపన్నమైన జీవనశైలి పరంగా దుబాయ్ ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి గడించింది, ఇది అన్వేషించడానికి ఆసక్తి ఉన్నవారికి మహోన్నత చరిత్ర మరియు సంస్కృతి ని కూడా అందిస్తుంది. పురాతన ట్రేడింగ్ పోర్ట్ల నుండి శక్తివంతమైన సాంప్రదాయ సౌక్ల వరకు, దుబాయ్ యొక్క ఆకర్షణీయమైన వారసత్వంలో మునిగిపోవాలని చూస్తున్న ఎవరికైనా ఇక్కడ ఎన్నో ముఖ్యమైన ఆకర్షణలు ఉన్నాయి.

**అల్ ఫాహిదీ హిస్టారిక్ డిస్ట్రిక్ట్** : దుబాయ్ నడిబొడ్డున ఉన్న అల్ ఫాహిదీ హిస్టారిక్ డిస్ట్రిక్ట్ చరిత్రలోకి మిమ్మల్ని తీసుకుపోతుంది. ఇది ఒక సజీవ మ్యూజియం, ఎమిరాటీ మరియు అంతర్జాతీయ కళాకారులను కలిగి ఉన్న వివిధ గ్యాలరీల ద్వారా శక్తివంతమైన స్థానిక కళా దృశ్యాన్ని ప్రదర్శిస్తూ, పాత దుబాయ్ యొక్క స్ఫూర్తిని సంరక్షిస్తుంది.

ఎక్కడ: అల్ ఫాహిదీ స్ట్రీట్, అల్ సౌక్ అల్ కబీర్, బుర్ దుబాయ్.

**దుబాయ్ మ్యూజియం** : చారిత్రాత్మక అల్ ఫాహిదీ కోటలో ఉన్న దుబాయ్ మ్యూజియంతో చరిత్రలోకి తిరిగి అడుగు పెట్టండి. ఎమిరేట్ యొక్క ఆసక్తికరమైన వారసత్వాన్ని అన్వేషించండి. నిరాడంబరమైన మత్స్యకార గ్రామం నుండి ప్రపంచ నగరంగా దుబాయ్ పరిణామం గురించి తెలుసుకోండి.

**ఎక్కడ:** అల్ ఫహిది ఫోర్ట్, అల్ ఫాహిద్ జుమేరా మసీదు : దుబాయ్ అత్యంత ప్రసిద్ధ మైలురాళ్లలో ఒకటి, ఇస్లామిక్ సంస్కృతిని అర్థం చేసుకోవడానికి ఆసక్తి ఉన్నవారు తప్పక జుమేరా మసీదు సందర్శించాలి. సందర్శకులు దాని క్లిష్టమైన శిల్పకళను మెచ్చుకోవచ్చు, ఇందులో వివరణాత్మక శిల్పాలు మరియు అద్భుతమైన గోపురం ఉన్నాయి మరియు ఎమిరాటీ సంప్రదాయాల గురించి మరింతగా తెలుసుకోవచ్చు

**ఎక్కడ:** జుమేరా బీచ్ రోడ్ - జుమేరా 1

**దుబాయ్ క్రీక్** : దుబాయ్ క్రీక్, నగరం యొక్క చారిత్రాత్మక హృదయమిది, చారిత్రాత్మకంగా దుబాయ్ని గ్లోబల్ ట్రేడ్ నెట్వర్క్కు అనుసంధానించిన జలమార్గం యొక్క సుందరమైన దృశ్యాన్ని క్రీక్ వెంట సాంప్రదాయ అబ్రా (పడవ) రైడ్ అందిస్తుంది.

**ఎక్కడ** : 32 3ఏ స్ట్రీట్, దుబాయ్

**అల్ ఫనీర్ రెస్టారెంట్ మ-కేఫ్** : ఎమిరాటీ వంటకాల ప్రామాణికమైన రుచి కోసం, అల్ ఫనార్ రెస్టారెంట్ మరియు కేఫ్ కు వెళ్ళండి. ఇది డైనర్లను దుబాయ్ గతానికి తీసుకువెళుతుంది.

**ఎక్కడ:** 32 3ఏ స్ట్రీట్, దుబాయ్

**గోల్డ్ సౌక్** : దుబాయ్ నగరం యొక్క వాణిజ్య వారసత్వంపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ గోల్డ్ సౌక్ను సందర్శించడం తప్పనిసరి. ఈ సౌక్ గ్లోబల్ ట్రేడింగ్ హబ్గా దుబాయ్ స్థితిని ప్రదర్శించడమే కాకుండా నగరం యొక్క వ్యవస్థాపక స్ఫూర్తిని మరియు గొప్ప వ్యాపార చరిత్రను ప్రతిబింబిస్తుంది.ఎక్కడ: దీరా, దుబాయ్.

## సింగపూర్ నుంచి 'డిస్నీ క్రూయిజ్ లైన్' నౌకలో సముద్రయానం -202

సముద్రయానం చేయాలని అనుకునే వారికి ఇది శుభవార్తే. ఫ్యామిలీ అంతా ప్రయాణించడానికి వీలుగా డిస్నీ అడ్వెంచర్ వినోదకరమైన కార్యక్రమాన్ని చేపట్టింది. 2025 లో సింగపూర్ నుంచి ఇది బయలదేరనుంది. ఈ డిస్నీ క్రూయిజ్ లైన్ నౌక ఆసియాలోని పోర్ట్ ల్యాండ్ నుంచి బయలుదేరుతుంది. ఈ సముద్రయానం మూడున్నర రాత్రులు ఉంటుంది. ఈ నౌకా ప్రయాణంలో ఉద్విగ్న భరితమైన ఆనందం వినోదం లభించును. మునుపెన్నడు లేని విధంగా మొట్టమొదటిసారి ఈ డిస్నీ షిప్ ను ఆసియాలో ప్రవేశ పెడుతున్నామని డిస్నీ అడ్వెంచర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, జనరల్ మేనేజర్ షారోన్ సిస్కీ తెలిపారు. మా అతిథులకు ఎక్కువ సంతోషం, ఆనందం అందించడానికి ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. డిస్నీ అడ్వెంచర్ నౌకలో ప్రయాణం చేసేటప్పుడు అతిథులు మునుపెన్నడూ లేని విధంగా డిస్నీ ఫిక్సర్, మార్వెల్ వంటి ప్రపంచాలకు అతిథులు వెళ్లి ఊహా లోకంలో విహరిస్తారని తెలిపారు. ఏదో తెలియని సంతోషానికి, అనుభూతికి గురవుతారన్నారు. మధుర జ్ఞాపకాలను తమ మనసులో ఎల్లప్పుడూ పదిలంగా దాచుకుంటారని తెలిపారు. డిస్నీ అడ్వెంచర్ ప్రయాణంలో కనిపించే కొత్త ప్రదేశాలు డిస్నీ అడ్వెంచర్ ఒక ప్రయాణమే కాక ఒక గమ్యస్థానం కూడా. మనకు ఈ సముద్ర యానం అవధులు లేని అనుభవాల్ని ఇస్తుంది. ఈ ప్రయాణంలో అతిథులు ఊహా లోకంలో విహరిస్తూ ఫాంటసీ, సాహసకృత్యాలు వంటి అనుభవాలను పొందుతారు. ఈ ఆనందకరమైన ప్రయాణంలో ప్రయాణికులు ఏడు రకాలైన ఆనందకరమైన, మర్చిపోలేని అనుభవాలను పొందుతారు. ఈ ప్రయాణం మన ఊహలకు ద్వారాలు తెరిచే ఒక గొప్ప అనుభూతిని కలిగిస్తుంది. స్వాప్నికులు తమదైన కలలను కంటారు. ప్రయాణికులు ఊహల పల్లకిలో ఊహల తోటలో విహరిస్తున్నట్లు అనుభూతి చెందుతారు.డిస్నీ ఊహా తోటలో హృదయాన్ని ఆకట్టుకునే విధంగా ఉంటుంది. అతి మనోహరమైన తోటలు, ఓపెన్ ఎయిర్ లో వివిధ రకాలైన వినోదకరమైన కార్యక్రమాలను మనం చూడవచ్చు. ఇవన్నీ ఒకే చోట లభిస్తాయి. వంద సంవత్సరాల వీరోచిత పాత్రలు మనకు దర్శనమిస్తాయి. మోయనా నుంచి అడవిలో మొగ్లీ వరకు సాహసాలు మనకు కనిపిస్తాయి. లిఅతిథులనులి ఒక ఊహా ప్రపంచంలోకి తీసుకొని వెళతాయి. డిస్కవరీ రీఫ్ వద్ద కుటుంబ సభ్యులందరూ ఆటలు ఆడుకోవడం, షాపింగ్ చేయడం, కలిసి భోజనం చేసే వసతులు ఉంటాయి. దీనిలో డిస్నీ యానిమేషన్ స్టూడియో, ఫిక్సర్ యానిమేషన్ స్టూడియో కలవు. సముద్రయాన గాథలను ఇక్కడ మనం ప్రత్యక్షంగా చూడవచ్చు. ది లిటిల్ మెర్మైడ్, వారిలో స్టిచ్, ఫైండింగ్ నెమో, లూకా స్టూడియోలు అందుబాటులో ఉంటాయి. వరల్డ్ డిస్నీ యానిమేషన్ ప్రపంచంలో మనం బిగ్ హీరో సిక్స్, శాన్ ఫ్రాన్సిస్కో వీధులు మనకు గొప్ప ఆనందాన్ని కలగజేస్తాయి. ఆహ్లాదకరమైన వాతావరణం మనకు లభిస్తుంది. వీధి మార్కెట్లు, గేమ్స్ ఇతర కార్యక్రమాలు షాపులు, సినిమాలు ఇంకా మరెన్నో మనకు దర్శనమిస్తాయి.వే ఫైండర్ బే వద్ద - సముద్రం, ఆకాశం కలిసే ప్రాంతం మనం చూడగలం. సూర్యుని కింద ఉండే ఒయాసిసులను మనకు దర్శనమిస్తాయి. అక్కడ మనం సేద దీరగలం. పసిఫిక్ దీవులను మనం చూడగలం. డిస్నీ యానిమేషన్స్ మోయోనా మనకు అద్భుతమైన సముద్ర తీరా దృశ్యాలను కనువిందు చేస్తుంది. మ్యాజిక్ ఆఫ్ ఫాంటసీ నందు మనకు కొత్త ప్రపంచం కనిపిస్తుంది. అనేక కథలను మనం వినవచ్చును. టౌన్ స్క్వేర్ నందు తమ కలలను సాకారం చేసుకునే అవకాశం లభించును. మన కలలు నిజమవుతాయి. ఈ ఊహ జనితమైన అటవీ ప్రాంతంలో మనం షాపులు, లాంజెస్, కేఫ్ , రెస్టారెంట్లు, వినోద స్థలాలను చూడవచ్చు. వేసవి కాల అనుభవాన్ని పొందవచ్చు. టేంగల్డ, సిండ్రెల్లా, ఫ్రోజెన్, స్నో వైట్, సెవెన్ డ్వార్ఫ్, ది ప్రిన్సెస్ అండ్ ది ఫ్రాగ్ వంటి ఎన్నో ఈవెంట్లు మనకు లభిస్తాయి.ప్రతి డిస్నీ అడ్వెంచర్ లో మనం ఆనందకరమైన ఉల్లాసకరమైన అనుభూతులను పొందుతాం. మార్వెల్ లాండింగ్ వద్ద అన్ని వయసుల రికి తమ అభిమాన హీరోలు తారసపడతారు. ఆకర్షణీయమైన ప్రదేశాలు మనం చూడగలం. ఒక కొత్త అనుభూతిని మనం పొందగలం. టోయ్ స్టోరీస్ ద్ద ప్రయాణికులు ఆనందకరమైన అనుభవాన్ని పొందుతారు. వివిధ రకాలైన ఆటలు ఆడుకునే ప్రదేశాలు ఉంటాయి. వివిధ రకాలైన ఫుడ్ ప్రదేశాలు ఉంటాయి. నీటితో ఆడుకునే ఆటలు ఉంటాయి. చిన్న పిల్లలకు సినిమాలు ప్రదర్శన ఉంటుంది. మ్యాజిక్ మీట్స్ బిజీ వద్ద అతిథులు తమ సమయాన్ని ఆనందంగా గడుపుతారు. ప్రతి ఒక్కరు విశ్రాంతి పొందడానికి అనువైన ప్రదేశం ఎప్పుడు ఊహించని వినోదం లభిస్తుంది. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ఆహార సరఫరా చేసే హోటల్స్ ఉంటాయి. ఈ సముద్రయాన ప్రయాణంలో మనకి పరిమితం లేని ఇండోర్, అవుట్డోర్ ప్రదేశంలో ఆనందం, మానసిక ఉల్లాసం లభించును. ప్రత్యేక వినోదం, కుటుంబ సభ్యులందరూ కలసి ఆనందించే విధంగా ఉంటుంది. పెద్దలు తమ పనుల్లో నిమగ్నమై ఉండగా నౌకా సిబ్బంది పిల్లలను చూసుకుంటారు. వారికి వినోదాన్ని అందిస్తారు. అతిథుల పట్ల చాలా మర్యాదపూర్వకంగా ఉంటారు. ఈ సందర్భంగా రీజనల్ జనరల్ మేనేజర్, వైస్ ప్రెసిడెంట్ శర మాట్లాడుతూ డిస్నీ అడ్వెంచర్ ప్రయాణంలో ఎన్నో



అవరోధాలను అధిగమించామన్నారు. ఇది ఆసియా ఖండానికి కొత్తగా పరిచయం చేస్తున్నామని తెలిపారు. అతిథులు సముద్రంలో ఒక కొత్త అనుభూతులను పొందుతారని పేర్కొన్నారు. ఈ డిస్నీ హూ ఇస్ వెకేషన్ నందు ప్రపంచ ఖ్యాతి పొందిన వినోదం, ఆనందం ఇచ్చునన్నారు. అతిథులు మర్చిపోలేని ఆహ్లాదకరమైన సంతోషాన్ని అనుభవిస్తారని తెలిపారు. అనేక ఆటలు, వినోదం లభించునన్నారు. ఈ నౌకాయానం నందు అతిథులు అంతర్జాతీయ ప్రామాణిక మైన ఆహారాన్ని పొందుతారన్నారు. అత్యాధునికమైన రెస్టారెంట్లలో భోజనం చేసే అవకాశం ఉంటుందన్నారు. అంకితభావం కలిగిన సిబ్బంది తమ సేవలను అతిథులకు అందిస్తారన్నారు. ఏ సమస్య రాకుండా ఎల్లవేళలా చూస్తూ ఉంటారన్నారు. సొంత ఇంట్లో ఉన్నట్టు ఫీల్ కావచ్చున్నారు. విశ్రాంతి తీసుకునే సమయంలో అతిథులు తమ గదులలో విశ్రాంతి తీసుకోవచ్చున్నారు. కుటుంబ సభ్యులందరూ కలిసి ఉండే విధంగా గదులు ఏర్పాటు చేయడమైనదన్నారు. విడివిడిగా స్నానాలకు గదుల ఏర్పాటు ఉందన్నారు. ఇద్దరు వ్యక్తులు ఒకేసారి రెడీ అవ్వడానికి ఏర్పాటు కలదన్నారు. విలాసవంతమైన వసతులు ఉంటాయన్నారు. ఆరోగ్యకరమైన పరిసరాలు సేవలు లభిస్తాయన్నారు. ఇండోర్ లాంజ్, అవుట్డోర్ లాంజ్, షాపింగ్ చేసేందుకు అనువైన ఏర్పాట్లు ఉన్నాయన్నారు. ఫిట్నెస్ పెంచుకోవడానికి జిమ్, స్పా కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.

## రెండో రోజూ అదే దూకుడు..

### సరికొత్త గరిష్ఠాలకు సూచీలు

### సెన్సెక్స్ 620, నిఫ్టీ 147 పాయింట్ల మేర లాభాలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి రాణించాయి. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంకు షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో దూసుకెళ్లాయి. ఈ క్రమంలోనే సూచీలు మరోసారి జీవనకాల గరిష్ఠాలను తాకాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 78759.4 పాయింట్ల వద్ద, నిఫ్టీ 23,889.90 పాయింట్ల వద్ద ఆల్టైమ్ గరిష్ఠాలను నమోదు చేశాయి. సెన్సెక్స్ ఉదయం 78,094.02 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆరంభంలో కాసేపు ఒడుదొడుకులు ఎదుర్కొన్నప్పటికీ.. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగాయి. చివరికి 620.73 పాయింట్ల లాభంతో 78,674.25 వద్ద ముగిసింది. నిఫ్టీ 147.50 పాయింట్ల లాభంతో 23,868.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.58గా ఉంది. సెన్సెక్స్లో రిలయన్స్, భారతీ ఎయిర్టెల్, అల్ట్రాటెక్ సిమెంట్, సన్ ఫార్మా, అదానీ పోర్ట్స్ షేర్లు లాభపడ్డాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, జేఎస్డబ్ల్యూ స్టీల్, టైటాన్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ చమురు ధర 85.72 డాలర్ల వద్ద, ఔన్సు బంగారం 2326 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.జునిపర్ గ్రీన్ ఎనర్జీ విద్యుత్ ఒప్పందాలు: గుజరాత్, రాజస్థాన్లలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు సంబంధించి రెండు వేర్వేరు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై సంతకం చేసినట్లు జునిపర్ గ్రీన్ ఎనర్జీ బుధవారం తెలిపింది. గుజరాత్లో 90 మెగావాట్ల విండ్ ప్రాజెక్ట్ కోసం విండ్ ఫేజ్ 4కింద గుజరాత్ ఊర్జా వికాస్ నిగమ్ లిమిటెడ్ తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఏడాదికి దాదాపు 29.30 కోట్ల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని అంచనా. అలాగే, గుజరాత్, రాజస్థాన్లలో 150 మెగావాట్ల విండ్-సోలార్ హైబ్రిడ్ పవర్ ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం హైబ్రిడ్ ట్రాంచ్ 7 కింద సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో కంపెనీ మరో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ పై సంతకం చేసింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఏడాదికి దాదాపు 47.70 కోట్ల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని అంచనా.

## హయర్ ఇండియా నుంచి కినౌచి డార్క్ ఎడిషన్ ఎయిర్ కండీషన్




దేశంలో హోమ్ అప్లయన్సెస్ లో అగ్రగామి సంస్థ హయర్ ఇండియా. ఇప్పటికే ఎన్నో అద్భుతమైన ఉత్పత్తుల్ని భారతీయ వినియోగదారులకు అందించిన హయర్ ఇండియా%ౌ% ఎప్పటికప్పుడు సరికొత్త ఆవిష్కరణలతో సంచలనాలు సృష్టిస్తూనే ఉంది. ఇక హయర్ అప్లయెన్సెస్ ఇండియా, వరుసగా 15 ఏళ్లు గ్లోబల్ మేజర్ అప్లయెన్సెస్ బ్రాండ్గా నెంబర్ వన్ గా ఉంది. అలాంటి హయర్ ఇండియా అప్లయన్సెస్ నుంచి ఇప్పుడు మరో అద్భుతమైన ఉత్పత్తి వస్తోంది. అదే కొత్త కినౌచి డార్క్ ఎడిషన్ ఎయిర్ కండీషనర్. వినూత్న సాంకేతికత మరియు ప్రీమియం సౌందర్యాల సంపూర్ణ కలయికతో ఈ ఉత్పత్తిని ప్రారంభించింది హయర్ ఇండియా. వినియోగదారులకు అత్యుత్తమ కస్టమర్ అనుభవాన్ని అందించడానికి ఈ క్యూరేటెడ్, కొత్త ఎయిర్ కండీషనర్ ను రూపొందించారు. 10 సెకన్లలో సూపర్సోనిక్ కూలింగ్, ఫ్రాస్ట్ సెల్ఫ్-క్లీన్ టెక్నాలజీ, హెక్సా ఇన్వర్టర్ టెక్నాలజీ, ఇంటెల్లి కన్వర్టిబుల్ 7-ఇన్-1 లాంటి అధునాతన సాంకేతికతలు ఇందులో ఉన్నాయి. ఈ ఎయిర్ కండీషనర్ 1.6 మరియు 1.0 టన్ లలో లభిస్తుంది. ఇది అన్ని రిటైల్ ఛానెల్లలో అందుబాటులో ఉంటుంది.భారతీయ వినియోగదారుల కోసం వినూత్నమైన ఉత్పత్తులను అన్ని వేళలా అందించేందుకు కట్టుబడి ఉంది హయిర్ ఇండియా. రోజురోజుకి మారిపోతున్న వినియోగదారుల డిమాండ్లను తీర్చేందుకు నిరంతరం అభివృద్ధి చెందుతోంది. కస్టమర్-ఆధారిత ఆవిష్కరణలపై దృష్టి సారించి, బ్రాండ్ కొత్త లాంచ్తో వినియోగదారులకు ప్రీమియం అనుభవాన్ని అందించడంపై దృష్టి సారించింది.

ఈ సందర్భంగా హయర్ అప్లయన్సెస్ ఇండియా ప్రెసిడెంట్ ఎన్ ఎస్ సతీష్ గారు మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, "హయర్ ఇండియాలో, వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడం మా బాధ్యత. వినియోగదారుల రోజువారీ జీవితాన్ని తెలివిగా, సౌకర్యవంతంగా ఉండేందుకు వినూత్న పరిష్కారాలను ఎప్పటికప్పుడు అందిస్తూనే ఉంది. అంతేకాకుండా చూడ్డానికి అందంగా రూపొందించబడిన ప్రీమియం ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ను దృష్టిలో పెట్టుకుని అదే సమయంలో పర్యావరణ వ్యవస్థను క్యూరేట్ చేయడంపై కూడా మేము దృష్టి సారించాము. వినియోగదారులకు కావాల్సిన అంశాలతో రూపొందించే ఆవిష్కరణలకు కట్టుబడి ఉంది. అందులో భాగంగానే కినౌచి డార్క్ ఎడిషన్ తో ఎయిర్ కండీషనర్ రూపొందించింది. ఈ ఎయిర్ కండిషనర్లు భారతదేశంలో తయారు చేయబడ్డాయి. అన్నింటికి మించి భారతీయ మార్కెట్ కోసం ఖచ్చితంగా రూపొందించబడ్డాయి. ఈ ఎయిర్ కండీషనర్తో, మేము అధునాతన ఫీచర్లతో కూడిన ప్రీమియం ఉత్పత్తిని వినియోగదారులకు అందిస్తున్నాము, వారు వేసవి వేడిని సమర్థత మరియు శైలి రెండింటితో ఎదుర్కోగలరని నిర్ధారిస్తాము అని అన్నారు ఆయన.

# కేసీఆర్ కేసులు ఎత్తివేయాలని కోరడం బాధ్యతారాహిత్యం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ఇప్పుడు తనపై కేసులు ఎత్తివేయాలని కోరడం బాధ్యతారాహిత్యమని తెలంగాణ జన సమితి చైర్మన్ కోదండరాం అన్నారు. అప్పుడు బీఆర్ఎస్ పాలనలో తమపై నమోదైన కేసులు కూడా ఎత్తివేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నానని ఆయన వ్యాఖ్యానించారు. బొగ్గు గనులను వేలం వేస్తే ప్రైవేటీకరణకు దారి తీస్తుందన్నారు. బొగ్గు గనులను సింగరేణికి అప్పగించాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. మేడిగడ్డ డిజైన్ ఒకటైతే... నిర్మాణం మరో రకంగా చేశారని దీంతో ఆ ప్రాజెక్టు కుంగిపోయిందని విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కట్టడం మంచిది కాదని చెప్పినప్పటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీఇంజినీరింగ్కు ముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సుజల స్రవంతి పేరుతో ప్రారంభించారన్నారు. మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు సరికాదని చెప్పినా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమైందన్నారు. ఆర్థికపరమైన అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఇప్పటికే క్యాగ్ చెప్పిందన్నారు. మేడిగడ్డ డిజైన్ ఒకటైతే నిర్మాణం మరో రకంగా చేయడంతో కుంగిపోయినట్లు చెప్పారు. నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్ కూడా సక్రమంగా లేదన్నారు. నిర్వహణ లేమి కనిపించినట్లు డ్యాం సేఫ్టీ అధికారులు చెప్పారని తెలిపారు. తుమ్మిడిహట్టి నుంచి కాలువల ద్వారా నీరు తీసుకురాగలిగితే గతంలో ఖర్చు చేసిన నిధులకు సార్థకత దక్కుతుందన్నారు. తుమ్మిడిహట్టిని పరిశీలించాలని ప్రభుత్వం, కమిషన్ను కోరినట్లు కోదండరాం చెప్పారు. ఇంజినీర్ల సూచనలను గత ప్రభుత్వం బేఖాతరు చేసిందన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టులో అవినీతికి పాల్పడిన వారిని గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు. విచారణ కమిషన్ వేయాలని బీఆర్ఎస్సే కోరిందని తెలిపారు. కమిషన్ వేస్తేనే వాస్తవాలు బయటకు వస్తాయని అసెంబ్లీ వేదికగా ఆ పార్టీయే కోరిందన్నారు. ప్రజల సొమ్మును ఏ ప్రభుత్వమైనా బాధ్యతగా ఖర్చు చేయాలన్నారు. విచారణ కమిటీలను రద్దు చేయించి వాస్తవాలు బయటకు రాకుండా చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వైఖరిని తాను ఖండిస్తున్నానన్నారు.



# లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా



● మూజువాణి ఓటుతో గెలుపు ● ప్రకటించిన ప్రొటెం స్పీకర్ ● స్పీకర్‌గా రెండోసారి బీజేపీ ఎంపీ ఓం బిర్లా

న్యూఢిల్లీ... 18వ లోక్సభ స్పీకర్గా ఓం బిర్లా ఎన్నికయ్యారు. రెండు రోజుల నుంచి నడుస్తున్న ఉత్కంఠకు నేటితో తెరపడింది. లోక్సభ సమావేశమైన వెంటనే మిగిలిన సభ్యులతో ప్రమాణం చేయించిన ప్రొటెం స్పీకర్ ... లోక్సభ స్పీకర్ ఎన్నిక ప్రక్రియను ప్రారంభించారు. దీనికి సంబంధించిన తీర్మానాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశ పెట్టారు. దీనిపై అధికార ప్రతిపక్షాల నుంచి సభ్యులు అమోదం తెలపడం తిరస్కరించడం చేశారు. ఇందులో తెలుగు ఎంపీలు రామ్మోహన్, బాలశౌరి, శ్రీకృష్ణదేవరాయులు ఓం బిర్లాకు మద్దతుగా నిలిచారు. లోక్సభ స్పీకర్ పదవికి సంబంధించి అధికార ఎన్డీయే, విపక్ష ఇండి కూటమిల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఎన్నిక అనివార్యమైంది. లోక్సభ స్పీకర్ పోస్టుకు ఎన్డీయే తరఫున ఓంబిర్లా, ఇండి కూటమి తరఫున సురేష్ నామినేషన్లు దాఖలు చేశారు. ఈ క్రమంలోనే ఈరోజు ఉదయం లోక్సభలో స్పీకర్ ఎన్నిక చేపట్టారు. ఎన్డీయే తరఫున స్పీకర్ పదవికి నామినేషన్ దాఖలు చేసిన ఓం బిర్లా పేరును ప్రతిపాదిస్తూ ప్రధాని మోదీ లోక్సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. మోదీ తీర్మానాన్ని రాజ్నాథ్ సింగ్, పలువురు ఎన్డీయే ఎంపీలు బలపరిచారు. . లోక్సభ స్పీకర్గా ఎన్నికైన ఓం బిర్లాను ప్రధాని మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజులు స్పీకర్ చైర్ వద్దకు తీసుకొచ్చారు. ఇక, 17వ లోక్‌సభలో ఓం బిర్లా స్పీకర్గా ఎన్న సంగతి తెలిసిందే. ఓం బిర్లా రాజస్తాన్‌లోని కోటా లోక్సభ నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎన్నికయ్యారు.

మరోవైపు లోక్సభ స్పీకర్ పదవి కోసం కాంగ్రెస్ ఎంపి సురేష్ ఎన్నిక కోసం శివసేన (యుబీటీ) ఎంపీ అరవింద్ సావంత్ తీర్మానం ప్రతిపాదించారు. ఇందుకు పలువురు ఇండి కూటమి నేతలు బలపరిచారు. అయితే లోక్సభలో ఎన్డీయే కూటమికి మెజారిటీ ఉండటంతో వాయిస్ ఓట్ ద్వారా ఓం బిర్లా స్పీకర్ పదవికి ఎన్నికైనట్టుగా ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతబ్ ప్రకటించారు.

# సీబీఐ కస్టడీకి సీఎం కేజ్రీవాల్

### సుప్రీంలో పిటిషన్ వెనక్కి తీసుకున్న మాజీ సిఎం



డిల్లీ: దిల్లీ మద్యం కుంభకోణం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. దిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ను అరెస్టు చేసేందుకు కేంద్ర దర్యాప్తు బ్యూరోకి కోర్టు బుధవారం అనుమతించింది. దీనిపై న్యాయమూర్తి అమితాబ్ రావత్ ఆదేశాలు జారీ చేసిన వెంటనే సీబీఐ అధికారులు ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. తిహాడ్ కేంద్ర కారాగారం నుంచి కేజ్రీవాల్ను ఉదయం కోర్టు ముందు హాజరుపర్చారు. ఆయనను కస్టడీకి కోరుతూ కోర్టుకు సీబీఐ దరఖాస్తు చేసుకుంది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఇప్పటికే ఆయన్ను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మద్యం కుంభకోణం కేసులో కేజ్రీవాల్కు బెయిల్ మంజూరుచేస్తూ ట్రయల్ కోర్టు గత గురువారం తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అయితే, ట్రయల్ కోర్టు తమ వాదనలకు తగినంత సమయం ఇవ్వలేదని ఆరోపిస్తూ ఈడీ.. దిల్లీ హైకోర్టుకు వెళ్లింది. దీంతో ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై గత శుక్రవారం హైకోర్టు మధ్యంతర స్టే విధించింది. దీనిపై మంగళవారం పూర్తి విచారణ చేపట్టిన న్యాయస్థానం బెయిల్ అమలును నిలిపివేస్తూ తీర్పు వెలువరించింది. ఈడీ సమర్పించిన వివరాలను పరిగణనలోకి తీసుకోవడంలో ట్రయల్ కోర్టు విఫలమైందని, బెయిల్ పిటిషన్పై నిర్ణయం తీసుకునేటప్పుడు సమగ్ర పరిశీలన చేయలేదని పేర్కొంది. మరోవైపు హైకోర్టు స్టేను సవాలు చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టుకు వెళ్లిన సంగతి తెలిసిందే. దీనిపై హైకోర్టు నిర్ణయం వెలువడ్డాకే తమ తీర్పు ఉంటుందని.. సర్వోన్నత న్యాయస్థానం సోమవారం సూచించింది. దీనిపై నేడు విచారణ చేపట్టింది. కాగా స్టేను సవాల్ చేస్తూ వేసిన పిటిషన్ను ఉపసంహరించుకుంటామని కేజ్రీవాల్ కోరగా.. అందుకు కోర్టు అనుమతించింది. హైకోర్టు పూర్తిస్థాయి ఆదేశాలు, సీబీఐ అరెస్టు వంటి కొత్త పరిణామాల నేపథ్యంలో సమగ్ర పటిషన్ను దాఖలు చేస్తామని ఆయన తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ న్యాయస్థానాన్ని కోరారు. జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టీతో కూడిన సెలవుకాల ధర్మాసనం అందుకు అనుమతించింది.

# మీ చిరునవ్వుతో సభలో ఆనందం



● స్పీకర్ ఓం బిర్లాపై మోడీ ప్రశంసలు ● నూతన ఎంపీలకు స్ఫూర్తినిస్తారని ప్రధాని విశ్వాసం ● విపక్షాల గళాన్ని అనుమతించాలన్న విపక్షనేత రాహుల్ ● సభలో అందర్నీ ఆశ్చర్యంలో ముంచుతూ మోడీ, రాహుల్ షేక్‌హ్యాండ్

డిల్లీ: లోక్సభ స్పీకర్గా భాజపా ఎంపీ ఓం బిర్లా వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన ఎన్నికలో ఇండియా కూటమి అభ్యర్థి కె.సురేశ్పై ఆయన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఓం బిర్లాకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు స్పీకర్గా ఆయన కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. వరుసగా రెండోసారి స్పీకర్ గా ఎన్నికైన మీకు (ఓం బిర్లా) లోక్సభ సభ్యులందరి తరఫున శుభాభినందనలు. గత కొన్ని దశాబ్దాలుగా సభాపతిగా పనిచేసిన వారంతా ఎలాంటి పోటీని ఎదుర్కోలేదు. మీరు ఎన్నికలో గెలిచి చరిత్ర సృష్టించారు. స్పీకర్ పదవి ఎంత కఠినమైందో మీకు బాగా తెలుసు. చాలా మంది లోక్సభ సభ్యులకు మీతో పరిచయం ఉంది. సభను సరైన దిశలో నడపడంలో స్పీకర్దే కీలక పాత్ర. లోక్సభ చరిత్రలోనే స్వర్ణయుగానికి మీరు నేతృత్వం వహించారు. గత ఐదేళ్లలో స్పీకర్గా మీ పదవీకాలంలో సభ 97శాతం పనిచేసింది. పాతికేళ్లలోనే ఇది అత్యధికం కావడం విశేషం. కొవిడ్ సమయంలోనూ సభ సజావుగా సాగేలా చూశారు. సభా మర్యాదను కాపాడేందుకు కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. అనేక కీలక బిల్లును ఆమోదించారు. వచ్చే ఐదేళ్లూ సభ్యులందరికీ మార్గదర్శనం చేస్తారని విశ్వాసం ఉంది. కొత్త ఎంపీలకు మీరు స్ఫూర్తిగా నిలుస్తారు. మీ మధురమైన చిరునవ్వుతో సభ ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటుంది అని మోదీ ప్రశంసలు కురిపించారు. అనంతరం లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడారు. ఇండియా కూటమి తరఫున ఓం బిర్లాకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. ఈ సభ భారతదేశ జనవాణిని వినిపించాలి. ప్రభుత్వానికి రాజకీయంగా బలం ఉండొచ్చు.. కానీ విపక్షాలు ప్రజావాణికి ప్రాతినిధ్యం వహిస్తాయి. సభ సజావుగా నడపడంలో ప్రతిపక్షం మీకు పూర్తి సహకారం అందిస్తుంది. ప్రజావాణిని బలంగా వినిపించేందుకు విపక్షాలకు అవకాశమిస్తారని ఆశిస్తున్నా. విపక్షం గొంతు నొక్కడం ద్వారా సభను నడపటం అప్రజాస్వామికం అవుతుంది. మాకు మాట్లాడే అవకాశం ఇస్తారని విశ్వాసంగా ఉన్నాం అని రాహుల్ అన్నారు. పలువురు విపక్ష నేతలు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. స్పీకర్గా ఓం బిర్లా ) సభలో పక్షపాతం లేకుండా వ్యవహరించాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరారు. సభాపతిగా ఓం బిర్లా ఎన్నికైనట్లు ప్రొటెం స్పీకర్ ప్రకటించిన తర్వాత.. ప్రధాని మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్ ఆయన వద్దకు వచ్చి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయనను స్పీకర్ కుర్చీలో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా మోదీ, రాహుల్ షేక్హ్యాండ్ ఇచ్చుకున్నారు.

# కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం

### భేటీలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి, మంత్రులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర రహదారులపై సుదీర్ఘ చర్చ ఫ్లైఓవర్ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్డు సహా పలు ప్రాజెక్టులపై చర్చ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి, శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ తదితరులు పాల్గొన్నారు. కేంద్రమంత్రితో రాష్ట్ర రహదారులపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో జాతీయ రహదారులు, ఫ్లైఓవర్ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్డు సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులపై గడ్కరీతో చర్చించారని తెలుస్తోంది. ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రోడ్ల అభివృద్ధితో పాటు అంతర్జాతీయ సంస్థల నుంచి రావాల్సిన నిధుల గురించి చర్చించారు.

# జీరో ఎఫ్ఐఆర్, ఆల్‌లైన్ ఫిర్యాదులు

● జులై 1 నుంచే కొత్త చట్టాలు! ● ఇకపై నేర న్యాయ చట్టాల ప్రకారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లనవసరం లేదు
● బాధితులతోపాటు నిందితులకూ ఎఫ్ఐఆర్ కాపీలు ఉచితం
● 14 రోజుల్లోగా పోలీస్ రిపోర్టు, ఛార్జిషీట్, స్టేట్‌మెంట్లు, ఇతర డాక్యుమెంట్లు



డిల్లీ: బ్రిటిష్ వలస పాలన నాటి చట్టాల స్థానంలో ఇటీవల కొత్తగా తీసుకొచ్చిన నేర న్యాయ చట్టాలు జులై 1నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. జీరో ఎఫ్ఐఆర్ , ఆన్లైన్లోనే పోలీసు ఫిర్యాదు ఎలక్ట్రానిక్ రూపంలోనే సమన్లు, దారుణమైన నేరాలకు సంబంధించి నేరం జరిగిన ప్రదేశాన్ని తప్పనిసరిగా వీడియో చిత్రీకరించడం వంటివి కీలక అంశాలు ఇందులో ఉండనున్నాయి. ఈ కొత్త చట్టాల ప్రకారం పోలీస్ స్టేషన్కు వెళ్లనవసరం లేకుండానే ఆన్లైన్లో ఫిర్యాదు చేసే వీలు కలుగనుంది. తద్వారా తేలికగా, వేగంగా సమస్యను తెలియజేయడంతోపాటు పోలీసుల స్పందనను సులభతరం చేస్తుంది. ఏదైనా ఘటనకు సంబంధించిన సమాచారాన్ని ఏ పోలీస్ స్టేషన్కైనా ఆన్లైన్లో తెలియజేయవచ్చు.

జీరో ఎఫ్ఐఆర్ ప్రకారం.. ఏ వ్యక్తి అయినా పోలీసుస్టేషన్ పరిధితో సంబంధం లేకుండా ఏ పోలీస్ స్టేషన్లోనైనా ఫిర్యాదు చేయవచ్చు.

బాధితులతోపాటు నిందితులు కూడా ఎఫ్ఐఆర్ కాపీలను ఉచితంగా పొందే వీలుంది. వీటితోపాటు పోలీస్ రిపోర్టు, ఛార్జిషీట్, స్టేట్మెంట్లు, ఇతర డాక్యుమెంట్లను 14 రోజుల్లోగా పొందవచ్చు. అరెస్టు సందర్భాల్లో బాధితుడు తమ సన్నిహితులు, బంధువులకు ఆ పరిస్థితిని తెలియజేసే హక్కు ఉంటుంది. తద్వారా తక్షణ సహాయం పొందేందుకు వీలు కలుగుతుంది.

అరెస్టుకు సంబంధించిన వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్తోపాటు జిల్లా హెడ్ క్వార్టర్లలోనూ బహిరంగంగా ప్రదర్శిస్తారు. తద్వారా అరెస్టు సమాచారాన్ని బాధితుల కుటుంబీకులు, స్నేహితులు తేలికగా తెలుసుకునే వీలుంటుంది. కేసు, దర్యాప్తును పటిష్ఠంగా నిర్వహించేందుకు గాను తీవ్రమైన నేరాల్లో ఫోరెన్సిక్ నిపుణులు తప్పనిసరిగా ఘటనా స్థలాన్ని పరిశీలించాల్సి ఉంటుంది. దీంతోపాటు సాక్ష్యాలను తారుమారు చేయడాన్ని నిరోధించేందుకు నేరం జరిగిన ప్రాంతంలో ఆధారాలను సేకరించే క్రమాన్ని తప్పనిసరిగా వీడియో చిత్రీకరించాలి.

చిన్నారులు, మహిళలపై జరిగే నేరాల్లో సాధ్యమైనంత త్వరగా దర్యాప్తు పూర్తి చేయాలని ఈ కొత్త చట్టాలు చెబుతున్నాయి.

పిల్లలు, మహిళలపై నేరాల్లో బాధితులకు ప్రాథమిక చికిత్స లేదా పూర్తి వైద్యం ఉచితంగా అందించాల్సి ఉంటుంది. ఆపద సమయంలో వారి ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు త్వరగా కోలుకోవాలనేది ఉద్దేశం. ఆన్లైన్లోనే సమన్లు జారీ చేయడం.. తద్వారా పేపర్ వర్క్ను తగ్గించి, అన్ని భాగస్వామ్య పక్షాల మధ్య సమాచారం అందించేలా ఈ చట్టాన్ని రూపొందించారు. మహిళలపై కొన్ని నేరాలకు సంబంధించి.. బాధితురాలి స్టేట్మెంట్ను మహిళా మేజిస్ట్రేట్ ముందు నమోదు చేయాల్సి ఉంటుంది. వారు లేనిపక్షంలో మహిళాసిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచాలి.

కేసు విచారణలో అనవసర జాప్యాన్ని నివారించడానికి కోర్టులు గరిష్ఠంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరు చేస్తాయి.

సాక్షుల భద్రతను, వారి సహకారాన్ని దృష్టిలో ఉంచుకొని సాక్షుల పరిరక్షణ పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా అమలు చేయాలి. అత్యాచార నేరాల కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో ద్వారా పోలీసులు నమోదు చేయాలి. మహిళలు, దివ్యాంగులు, దీర్ఘకాల వ్యాధిగ్రస్థులతోపాటు 15ఏళ్ల లోపు పిల్లలు, 60ఏళ్ల కంటే ఎక్కువ వయసున్న వారు పోలీస్ స్టేషన్కు వెళ్లడం నుంచి మినహాయింపు ఉంటుంది. వారు నివాసమున్న చోటే పోలీసుల సాయం పొందవచ్చు. స్వల్ప నేరాలకు సంబంధించి నేరస్థులకు సమాజసేవ చేసే అవకాశాన్ని కొత్త చట్టాలు కల్పిస్తున్నాయి. తమ తప్పిదాలను తెలుసుకోవడంతోపాటు సామాజిక బాధ్యతను పెంపొందించేలా వీటిని రూపొందించారు. న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు వేగంగా కేసుల పరిష్కారం అందించే ఉద్దేశంతో బ్రిటిష్ కాలం నాటి ఐపీసీ, సీఆర్పీసీ, ఐఈఏ (భారతీయ సాక్ష్యాధార చట్టం) చట్టాల స్థానంలో భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, భారతీయ సాక్ష్య అధినియమ్ 2023 పేరుతో మూడు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రూపొందించిన సంగతి తెలిసిందే.

# గ్రేటర్‌లో కంటోన్మెంట్ ప్రాంతాల విలీనానికి సిద్ధం

### కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి ఎప్పుడైనా బీసీ రియల్ ఎస్టేట్ అంటే ఈనాడు డిసి సాటర్డే నాడు ఒక యాడ్ చేస్తే మా తమ్ముడు చిన్న ఇల్లు అమ్మకానికి కొడితే వానికి ఒక నాలుగు వందల మంది ఫోన్ చేసి చిన్న ఇల్లు: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో సాధారణ ప్రజలు నివసించే ప్రాంతాలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ)లో విలీనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశారు. కంటోన్మెంట్ బోర్డుల పరిధిలోని ప్రాంతాలను మున్సిపాలిటీల్లో విలీనం చేసే అంశంపై కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి ఎ.గిరిధర్ న్యూఢిల్లీ నుంచి వివిధ రాష్ట్రాల ఉన్నతాధికారులతో మంగళవారం వర్చువల్గా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పాల్గొన్న సీఎస్ శాంతికుమారి రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని కేంద్ర మంత్రికి తెలియజేశారు. బ్రిటిష్ పాలన నుంచి దేశంలో కొనసాగుతున్న కంటోన్మెంట్ బోర్డులను రద్దు చేయాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉందని కేంద్ర మంత్రి గిరిధర్ ఈ సందర్భంగా తెలిపారు.

# రామగుండంలో ఆధునిక థర్మల్ కేంద్రాన్ని నిర్మిస్తాం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రామగుండంలో 62.5 మెగావాట్ల ఆధునిక థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నిర్మిస్తా మని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీని పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. స్థానికంగా యువతకు ఉపా ధి అవకాశాలు, రాష్ట్రంలో విద్యుత్ కొరతను అధిగ మించేందుకు రామగుండం లో సూపర్ క్రిటికల్ టెక్నాల జీ తో థర్మల్ పవర్ స్టేషన్ నిర్మించాలని, సుదీర్ఘకాలం గా పెండింగ్ లో ఉన్న హామీని పూర్తి చేయాలని వారంతా కోరగా డిప్యూటీ సీఎం సానుకూలంగా, స్పందిం చారు. నిజాం కాలంలో నిర్మించిన చారిత్రాత్మకమైన రామగుం డం థర్మల్ పవర్ స్టేషన్ ను తిరిగి నిర్మిస్తామన్నారు. పిట్ హెడ్ ప్లాంటును సింగరేణి ఆధ్వర్యంలో నిర్మించేందుకు అన్ని రకాల చర్యలు చేపడతామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

ఈ మేరకు డిప్యూటీ సీఎం కు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ లక్ష్మణ్, ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, రాజ్ ఠాగూర్ సింగ్, ఆది శ్రీనివా స్, విజయ రమణారావు తదితరులు వినతిపత్రాన్ని అందచేశారు...

ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించండి...

★ హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించాలి..

★ జాతీయ రహదారుల పనులు వెంటనే ప్రారంభించండి..

★ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

ఢిల్లీ: ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించాలని, హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి గడ్కరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. ఈసందర్భంగా రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారుల ప్రకటన, ఇప్పటికే జాతీయ రహదారులుగా ప్రకటించిన మార్గాల పనుల ప్రారంభం తదితర విషయాలను కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. సంగారెడ్డి నుంచి నర్సాపూర్-తూప్రాన్-గజ్వేల్-జగదేవ్పూర్-భువనగిరి-చౌటుప్పల్ (158.645 కి.మీ.) రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించారని, దాని భూ సేకరణకు అయ్యే వ్యయంలో సగ భాగాన్ని తమ ప్రభుత్వమే భరిస్తోందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. ఈ భాగంలో తమ వంతు పనులు వేగవంతం చేశామని తెలిపారు. చౌటుప్పల్ నుంచి అమన్గల్-షాద్నగర్-సంగారెడ్డి వరకు (181.87 కి.మీ.) రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని కేంద్ర మంత్రి గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి, ఈ ఏడాది ఎన్హెచ్ఏఐ వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ (ఓఆర్ఆర్ గౌరెల్లి జంక్షన్) నుంచి వలిగొండ-తొర్రూర్-నెల్లికుదురు-మహబూబాబాద్-ఇల్లెందు-కొత్తగూడెం వరకు రహదారిని (ఎన్హెచ్-930పీ) జాతీయ రహదారిగా ప్రకటించారని, ఇందులో కేవలం ఒక ప్యాకేజీ కింద 69 కి.మీ.లకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారని కేంద్ర మంత్రి గడ్కరీ దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. హైదరాబాద్ వాసులు భద్రాచలం వెళ్లేందుకు 40 కి.మీ. దూరం తగ్గించే ఈ రహదారిని జైశ్రీరామ్ రోడ్గా వరంగల్ సభలో నితిన్ గడ్కరీ చెప్పిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈ రహదారిలో మిగిలిన మూడు ప్యాకేజీలకు (165 కి.మీ) టెండర్లు పిలిచినందున వెంటనే పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రి గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆర్అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు, పెద్దపల్లి ఎంపీ వంశీ, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ ఉన్నారు. రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య రహదారి పనులు చేపట్టాలి..

హైదరాబాద్-విజయవాడ (ఎన్హెచ్ 65) జాతీయ రహదారిని 2024, ఏప్రిల్లోగా ఆరు వరుసలుగా విస్తరించాలి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య కీలకమైన ఈ రహదారిలో రోజుకు 60 వేలకుపైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, వాహనాల రద్దీతో ప్రమాదాలు చోటు చేసుకొని పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. విపరీతమైన రద్దీ ఉన్నప్పటికీ రాష్ట్ర విభజనతో వాహన రద్దీ తగ్గిందని, తమకు సరైన ఆదాయం రావడం లేదంటూ కాంట్రాక్ట్ సంస్థ ఆరు వరుసల పనులు చేపట్టడం లేదని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. ఎన్హెచ్ఏఐ, కాంట్రాక్ట్ సంస్థ మధ్య వివాదాన్ని పరిష్కరించి త్వరగా ఆరు వరుసలుగా రహదారి విస్తరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఐకానిక్ బ్రిడ్జి ఎలివేటెడ్ కారిడార్, కల్వకుర్తి నుంచి కొల్లాపూర్-సోమశిల-కరివెన-నంద్యాల (ఎన్హెచ్-167కే) మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి 142 కి.మీ. పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారని కేంద్ర మంత్రి గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. మిగిలిన 32 కి.మీ.పనులకు, ఐకానిక్ బ్రిడ్జికి టెండర్లు పిలిచారని, ఆ పనులు వెంటనే ప్రారంభించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఈ రహదారి పూర్తయితే హైదరాబాద్ వాసులకు తిరుపతికి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని వివరించారు. కల్వకుర్తి-నంద్యాల రహదారి (ఎన్హెచ్ -167కే) హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో ఉన్న రహదారిలో (ఎన్హెచ్ 765కే) 67 కిలోమీటర్ వద్ద (కల్వకుర్తి) ప్రారంభమవుతుందని, ఎన్హెచ్ 167కే జాతీయ రహదారి పనులు చేపట్టినందున, హైదరాబాద్- కల్వకుర్తి వరకు ఉన్న (ఎన్హెచ్ 765కే) రహదారిని రెండు వరుసల నుంచి నాలుగు వరుసలుగా విస్తరించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. కల్వకుర్తి-కరివెన వరకు జాతీయ రహదారి పూర్తయ్యే లోపు హైదరాబాద్-కల్వకుర్తి రహదారిని నాలుగు వరుసలుగా విస్తరణకు అనుమతులు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్-శ్రీశైలం (ఎన్హెచ్ 765) మార్గంలో 62 కిలోమీటర్లు ఆమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టు పరిధిలో ఉందని, అటవీ అనుమతులు లేక అక్కడ పనులు చేపట్టలేదని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మార్గంలో నిత్యం ఏడువేలకుపైగా వాహన రాకపోకలు సాగిస్తాయని, ఈ నేపథ్యంలో ఆమ్రాబాద్ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్కు అనుమతులు మంజూరు చేయాలని కోరారు.

మంథనికి జాతీయ రహదారి ప్రకటించండి

మంథని నుంచి సీనియర్ మంత్రి శ్రీధర్బాబు ప్రాతినిధ్యం వహిస్తున్నారని, మాజీ ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు, మాజీ సభాపతి శ్రీపాదరావు గతంలో ప్రాతినిధ్యం వహించారని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఇప్పటి వరకు జాతీయ రహదారుల చిత్రంలో మంథనికి చోటు దక్కలేదని, జగిత్యాల-పెద్దపల్లి-మంథని-కాటారం రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని, తగిన నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఈ రహదారి పూర్తయితే ఎన్హెచ్-565, ఎన్హెచ్-353సీ అనుసంధానమవుతాయని, తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ ప్రజలకు అనువుగా ఉంటుందని, దక్షిణ కాశీగా గుర్తింపుపొందిన కాళేశ్వరం క్షేత్రానికి అనుసంధానత పెరుగుతుందని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు.

ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఇతర అంశాలు


తెలంగాణను కర్ణాటక, మహారాష్ట్రను అనుసంధానించే హైదరాబాద్-మన్నెగూడ నాలుగు వరుసల జాతీయ రహదారిగా (ఎన్హెచ్-163) ప్రకటించడంతో భూ సేకరణ పూర్తి చేశాం. టెండర్లు పిలవడం పూర్తయిన ఎన్జీటీలో కేసు వలన పనులు ప్రారంభం కాలేదు. ఆ మార్గంలో ఉన్న మర్రి చెట్లను కేంద్ర పర్యావరణ శాఖ నిబంధనల ప్రకారం ట్రాన్స్‌లోకేషన్ చేసేందుకు ఎన్హెచ్ ఏఐ అంగీకరించింది.

ఈ దశలో ఎలైన్మెంట్ మార్చడం సాధ్యం కాదు. సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు జారీ చేసి ఈ మార్గం పనులు వెంటనే ప్రారంభించాలి. సేతు బంధన్ స్కీం కింద 2023-24లో రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన 12 ఆర్వోబీలు/ఆర్యూబీలను వెంటనే మంజూరు చేయాలి. జగిత్యాల-కాటారం (130 కి.మీ.), దిండి-నల్గొండ (100 కి.మీ.), భువనగిరి-చిట్యాల (44 కి.మీ), చౌటుప్పల్-సంగారెడ్డి (182 కి.మీ), మరికల్-రామసముద్రం (63 కి.మీ.), వనపర్తి-మంత్రాలయం (110 కి.మీ.), మన్నెగూడ-బీదర్ (134 కి.మీ.), కరీంనగర్-పిట్లం (165 కి.మీ.), ఎర్రవెల్లి క్రాస్ రోడ్-రాయచూర్ (67 కి.మీ.), కొత్తపల్లి-దుద్దెడ (75 కి.మీ.), సారపాక-ఏటూరు నాగారం (93 కి.మీ.), దుద్దెడ-రాయగిరి క్రాస్ రోడ్ (63 కి.మీ.), జగ్గయ్యపేట-కొత్తగూడెం (100 కి.మీ.), సిరిసిల్ల-కోరట్ల (65 కి.మీ.), భూత్పూర్-సిరిగిరిపాడు (166 కి.మీ.), కరీంనగర్-రాయపట్నం (60 కి.మీ.) మొత్తం 1617 కి.మీ.జాతీయ రహదారులను అప్గ్రేడ్ చేయాలి.

# వికలాంగుల రిజర్వేషన్‌పై తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:వికలాంగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలి పింది. విద్యా సంస్థల్లో వికలాంగులకు 5% రిజర్వే షన్ కల్పిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్వ ర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలు, ప్రభుత్వం నుంచి సహాయం పొందుతున్న ఇతర ఉన్నత విద్యా సంస్థలు బెంచ్ మార్క్ వైకల్యం ఉన్న వ్యక్తుల కోసం ఐదు శాతం కంటే తక్కువ సీట్లను రిజర్వ్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బెంచ్ మార్క్ వైకల్యం ఉన్న వ్యక్తులకు ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశానికి ఐదేళ్ల గరిష్ట వయోపరిమితి సడలింపు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.

# జీవన్‌రెడ్డికి సోనియా గాంధీ ఫోన్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వెంటనే ఢిల్లీ రావాల్సిందిగా జీవన్ రెడ్డికి ఏఐసీసీ నుండి పిలువు అందింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ను పార్టీలో చేర్చుకోవడంతో అలకబూనిన జీవన్రెడ్డి తన భవిష్యత్తు కాలమే నిర్ణయిస్తుందని ప్రకటించారు. ఎమ్మెల్సీ జీవన్రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబులు బుజ్జగించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఢిల్లీ నుండి కాల్ వచ్చింది. జీవన్రెడ్డికి సోనియా గాంధీ ఫోన్ చేశారు. వెంటనే ఢిల్లీ రావాల్సిందిగా జీవన్ రెడ్డికి ఏఐసీసీ నుండి పిలువు వచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ను పార్టీలో చేర్చుకోవడంతో జీవన్రెడ్డి అలకబూనారు. దీంతో తన పదవికి రాజీనామా చేస్తానని ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. తన భవిష్యత్తు కాలమే నిర్ణయిస్తుందని ప్రకటించారు. ఇక ఆదివారం మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు జీవన్రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను బుజ్జగించారు. ఈరోజు భట్టి ఢిల్లీకి వెళ్లిన కాసేపటికే అధిష్ఠానం నుంచి ఆయనకు పిలువు వచ్చింది. దీంతో కాసేపట్లో డిల్లీకి జీవన్రెడ్డి వెళ్లనున్నారని సమాచారం. విప్ అడ్లూరి లక్ష్మణ్ కూడా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తో ఢిల్లీ వెళ్లనున్నారు.



# లోక్ సభలో సమ్మక్క-సారలమ్మ, వరంగల్ భద్రకాళి నామస్మరణ

న్యూఢిల్లీ, బ్యూరో ప్రతినిధి: దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలు ముగిసాయి మెజారిటీ ఎంపీ సీట్లు సాధించిన ఎన్డిఏ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. వరుసగా మూడోసారి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి పీఠాన్ని అదిరోహించారు. ఇప్పటికే ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు ప్రమాణస్వీకారం చేయగా తాజాగా ఎంపీల ప్రమాణస్వీకారం కూడా ముగిసింది.
అయితే ఎంపీల ప్రమాణస్వీకార ప్రక్రియ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. కొందరు ఎంపీలు తమ రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలను ...మరికొందరు తమ పార్టీ సిద్ధాంతాలను... ఇంకొందరు తమ మాతృభాషను ప్రతిబింబించేలా ప్రమాణస్వీకారం చేసారు. ఇలా మన తెలుగు ఎంపీలు కూడా లోక్ సభలో తెలుగుతనం ఉట్టిపడేలా వ్యవహరించారు. కిషన్ రెడ్డి లాంటివారు అచ్చతెలుగు వేషధారణలో వస్తే... పెమ్మసాని చంద్రశేఖర్ వంటివారు అచ్చ తెలుగులో ప్రమాణస్వీకారం చేసారు. బండి సంజయ్, కింజరావు రామ్మోహన్ నాయుడు, కిషన్ రెడ్డి. ఇలా అత్యధిక తెలుగు ఎంపీలు మాతృభాషలోనే ప్రమాణస్వీకారం చేసారు. ఇక హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసి ఎప్పటిలాగ ఉర్దూలో ప్రమాణస్వీకారం చేసారు. అయితే ప్రమాణస్వీకార ముగింపులో జై పాలస్తీనా అంటూ చేసిన కామెంట్స్ వివాదాస్పదంగా మారాయి. ఈ కామెంట్స్ ను తప్పుబట్టిన బిజెపి రికార్డ్స్ నుండి తొలగించాలని ప్రోటెం స్పీకర్ ను కోరారు... అందుకు ఆయన అంగీకరించడంతో వివాదం సద్దుమణిగింది. ఇక మరో ఎంపీ ఈటల రాజేందర్ కూడా తన ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆసక్తికర నినాదం చేసారు. మేడారం వన దేవతలను తన ప్రమాణస్వీకార సమయంలో తలచుకున్న ఈటల లోక్ సభలో జై సమ్మక్క-సారలమ్మ అంటూ నినదించారు. మరో ఎంపీ కడియం కావ్య జై భద్రకాళి అంటూ నినదించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తో పాటు బిజెపి ఎంపీలు ఈటల రాజేందర్, డికె అరుణలు తెలుగులో ప్రమాణస్వీకారం చేసారు. కాంగ్రెస్ ఎంపీల్లో రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మల్లు రవి,సురేష్ షెట్కార్ లు కూడా తెలుగులోనే ప్రమాణస్వీకారం చేసారు.

# నిమ్జ్ భూ నిర్వాసితులకు చెక్కుల పంపిణీ

- 229 ఎకరాలకు రూ.22.72 కోట్ల రూపాయలు నష్ట పరిహారం చెక్కుల పంపిణీ
- నిమ్జ్ పూర్తయితే జహీరాబాద్ నారాయణఖేడ్ రూపురేఖలే మారుతాయి
- భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి
- చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లింపు
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; నిమ్జ్ అనేది ఒక అద్భుతమైన ఆలోచనని ఈ ప్రాజెక్టు పూర్తయితే జహీరాబాద్ సదాశివపేట , ఝరా సంగం,, న్యాల్కల్ తదితర ప్రాంతాల రూపురేఖలే మారుతాయి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.బుధవారం, ఝరాసంగం స్థానిక ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి ఝరాసంగం మండలం, ఎల్గోయి, ముంగి, గ్రామాల నిమ్జ్ భూ నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వ పరిహారంగా చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.నిమ్జ్ అనేది ఒక అద్భుతమైన ఆలోచన అని మంత్రి అన్నారు.నిమ్జ్ కోసం భూములు కోల్పోయిన 229 కుటుంబాలకు చెందిన 500 ఎకరాలకు గాను 22. 72 కోట్ల రూపాయలు విలువ గల చెక్కులు మంత్రి పంపిణీ చేశారు.2017 -18 లో కాలేశ్వరం మల్లన్న సాగర్ ప్రాజెక్టుతో నష్టపరిహారం పెంపు కోసం పోరాటం ప్రారంభమైందని,ఆనాటి ప్రభుత్వం ఇచ్చిన 123 జీవో చెల్లదని, ముందుండి ఆ నాటి ప్రభుత్వంతో పోరాటం చేయడం జరిగిందన్నారు.ఈ ప్రాంతంలో కూడా 123 జీవో చల్లదని, పట్టా భూమికి, అసైన్డ్ భూమికి, వ్యవసాయ సాగులో ఉన్న భూమికి ఎలాంటి వ్యత్యాసం లేకుండా మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని పోరాటం చేస్తే ,ఆరు సంవత్సరాలకు కోర్టు రైతులకు, భూ నిర్వాసితులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, తీర్పుకు అనుగుణంగా ఈరోజు 500 మంది భూ నిర్వాసితులకు రూ .22.72 కోట్ల రూపాయల పరిహారం రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.నిమ్జ్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం 5వేల ఎకరాలు సేకరణ జరిగింది, ఇంకా సుమారు 7వేల ఎకరాలు భూమి సేకరణ జరగాలన్నారు. మిగతా భూమి ని వేగవంతంగా సేకరణ జరపాలని అధికారులకు సూచించారు.భూ నిర్వాసితులకు చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించాలన్నారు.నిమ్జ్ ప్రాజెక్టు కాస్ట్ దాదావు 45 వేల కోట్ల నుండి 50 వేల కోట్ల వరకు ఉంటుందన్నారు.నిమ్జ్ ప్రాజెక్టు ద్వారా పెద్ద పెద్ద పరిశ్రమలు ఇక్కడ స్థాపించడం జరుగుతుందని, ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 2.5 లక్షల నిరుద్యోగ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు.లక్ష ఇరవై వేల కోట్ల రూపాయల ఆదాయం కూడా లభిస్తుంది అన్నారు.నిమ్జ్ వలన జహీరాబాద్, సదాశివపేట న్యాల్కల్, ఝరా సంఘం ప్రాంతాలకు చెందిన ప్రాంతాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని అన్నారు. ప్రజలు, పెద్దలు, ఐక్యమత్యం తో అభివృద్ధికి సహకరించాలన్నారు. యువకులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు.ఖరీదైనా భూములు కోల్పోయిన కుటుంబాల పిల్లలకు అవకాశాలు కావాలని దృక్పథంతో పార్టీలకతీతంగా ఐక్యమత్యం కావాలన్నారు. ఈ ప్రాంతఆర్థిక, సామాజిక మార్పుకు సహకరించాలన్నారు.ప్రభుత్వం వారికి సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. రైతుల రుణమాఫీ 31 వేల కోట్ల రూపాయలు. ఈ ప్రభుత్వం ప్రధాన వాగ్దానాలు ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ నెరవేర్చాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారుసంక్షేమము,అభివృద్ధి, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ నేషనల్ ఇన్వెస్ట్మెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ( నిమ్జ్ ) ప్రాజెక్టు కింద ఝరాసంగం, న్యాల్కల్ మండలాల్లో 17 గ్రామాలలో భూ సేకరణ చేయడం జరుగుతుందని తెలిపారు.నిమ్జ్ పారిశ్రామిక ప్రాంతం రావడం చాలా అదృష్టకరమని అన్నారు.ఈ ప్రాంతం పారిశ్రామిక రంగం తో అభివృద్ధి జరగనుందని తెలిపారు. ఈ ప్రాంతం లో ఉన్న యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అన్నారు.మౌలిక వసతులు సదుపాయాలు అందుతాయి అన్నారు నిమ్జ్ సంబంధించిన భూసేకరణ వేగవంతం చేద్దామని అన్నారు.పరిశ్రమలు త్వరగా వస్తే ఉపాధి త్వరగా అందుతుందన్నారు.
ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మనిక్ రావు మాట్లాడుతూ నిమ్జ్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు వెంట వెంటనే పరిహారం చెల్లించాలని మార్కెట్ ధరకు అనుగుణంగా పరిహారం చెల్లిస్తే ముందుకు వస్తారన్నారు. భూముల కోల్పోయిన రైతుల కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా మాంత్రికి ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో నిమ్జ్ ప్రాజెక్టు ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ నాగలక్ష్మి, ఆర్డీవో రాజు, ప్రజా ప్రతినిధులు, శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు బూటకం

- మాఫీ చేయక పోతే రైతులు ప్రభుత్వం తుక్కురెగ్గొడతారు
- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చాక, ప్రారంభ ముగింపు తేదీలు అంటూ షరతులు విధించడం రైతులకు వెన్నుపోటు పొడవడమేనని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి విరుచుకు పడ్డారు.నాంపల్లి లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బీజేపీ రాష్ట్ర పధాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ తుక్కు గూడ కాంగ్రెస్ సభలో హామీ ఇచ్చిన విధంగా సంపూర్ణంగా రెండు లక్షల రుణ మాఫీ చేయక పోతే రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ తుక్కు రెగ్గొట్టడం ఖాయమని ఆయన హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రైతులు విత్తనాలు, నాట్లు వేస్తూ పెట్టుబడికి డబ్బులు లేక అల్లాడుతు ఉంటే రైతు భరోసా పైఅభిప్రాయ సేకరణ అంటూ రైతుల జీవితాలతో ఆటలు ఆడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సేద్యం చేసే రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా ఇవ్వడానికి బ్యాంక్ ల్లో బకాయి పడ్డ రైతులకురుణ మాఫీ చేయడానికి ప్రభుత్వానికి చేతులు ఎందుకు రావడం లేదని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ హామీ ఇచ్చిన ప్రకారం షరతుల్లేకుండ రుణ మాఫీ చేయకపోతే, సేద్యం చేసే రైతుకు రైతు భరోసా ఇవ్వక పోతే బీజేపీ కిసాన్ మోర్చా చూస్తూ ఊర్కోదని రైతులతో కలసి అడుగడుగునా ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన హెచ్చరించారు.రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి తుంగలో తొక్కారని దీనిపైరాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర పదాధికారుల సమావేశంలో బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, బస్వ పాపయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బూనేటి మారుతి కిరణ్ గౌడ్, కార్యదర్శులు కరివేద మహిపాల్ రెడ్డి, చిలుకూరి రమేష్, సర్విగారి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంపకాలెట్లా ...

- నేతలకు టెన్షన్...అధినేత అటెన్షన్
- నామినేటెడ్ పోస్టులపై కసరత్తు మొదలు
- సీనియర్లకు ప్రాధాన్యం
- వర్మ, కొనకళ్ళకు తొలి చాన్స్



అమరావతి, సూర్య, ప్రధాన ప్రతినిధి : ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి రాజకీయ పార్టీలు ఆయా పార్టీల నేతలు తెగ వర్రీ అవుతారు .తొలుత టిక్కెట్ల కోసం, తర్వాత గెలువు, పిమ్మట పదవులు ఆశించడం పరిపాటి. దీనికి సంబంధించిన ప్రక్రియ పూర్తికాగా ఇకపై నామినేట్ పోస్టుల భర్తీ జరగాల్సి ఉంది. ఆ పదవుల పంపకాలు ఎట్లా అనే విషయం సర్వత్రా ఆశక్తిని రేవుతుంది. ఈ పదవుల పట్ల నేతల్లో టెన్షన్ కానవస్తుండగా అధినేత నారా చంద్రబాబు నాయుడు అటెన్షన్ లో కనిపిస్తున్నారు. ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పని చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని ఇప్పటికే చెప్పుకొస్తున్నారు .కూటమి ప్రభుత్వ క్యాబినెట్ కూర్పు శాఖల కేటాయింపులు పూర్తికాగా తొలి క్యాబినెట్ సమావేశం కూడా నిర్వహించారు . ఇక మిగిలింది నామినేటెడ్ పోస్టులు భర్తీ అనే అంశం చెప్పనవసరం లేదు. ఈ పదవులు ఆశించే ఆశావహులు ఒక్కొక్క ఉమ్మడి జిల్లాలో కనీసం 20 మంది ఉండొచ్చనే అంచనా కనిపిస్తుంది. వీరికి పదవుల సర్దుబాటు ఏ రీతిగా ఉంటుందో చూడాల్సి ఉంటుంది . అయితే సీనియర్లకు తొలి ప్రాధాన్యం ఉంటుందనే అభిప్రాయం వినిపిస్తుంది. సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల కూటమి ఘనవిజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది .మంత్రివర్గం ఏర్పాటు కావడంతో నామినేటెడ్ పోస్టుల భర్తీ చేపట్టాల్సి ఉంది . దీనిపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు కూటమి అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన ప్రకటన చేసి వున్నారు . ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన వారికి ప్రాధాన్యత కల్పించే విధంగా నామినేటెడ్ పోస్టుల భర్తీ జరుగుతుందని స్పష్టంగా చెప్పారు .అయితే ఈ ప్రక్రియ ఎలా చేపడతారనేది తేలాల్సిఉంది . తొలుత రెండు ఎమ్మెల్సీ స్థానాలు భర్తీ చేసేందుకు రంగం సిద్ధమవుతోంది. ఈ రెండు స్థానాలు ఎవరికి దక్కుతాయనే అంశం సందిగ్ధంగా ఉంది .
వైసీపీ కి చెందిన ఎమ్మెల్సీలు ఇగ్బాల్ , సి రామచంద్రయ్య ఎన్నికల ముందు ఆ పార్టీని వీడి టిడిపిలో చేరారు .ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయింపుల సెక్షన్ కింద వారిద్దరి శాసనమండలి సభ్యత్వాలను వైసీపీ రద్దు చేసింది. దీంతో ఇప్పుడు ఆ రెండు స్థానాలను భర్తీ చేసే అవకాశం టిడిపికి లభించింది. ఈ స్థానాలను రాజీనామా చేసి పార్టీలోకి వచ్చిన ఇగ్బాల్ ,రామచంద్రయ్యకే తిరిగి కేటాయిస్తారా లేదంటే ప్రాధాన్యతను పరిగణలో తీసుకుని వేరే వారికి అవకాశం కల్పిస్తారా అనే అంశం చర్చనీయాంశంగా ఉంది. పిఠాపురంలో టిడిపి అభ్యర్థి శ్రీ వత్సవాయి సత్యనారాయణ వర్మ పిఠాపురం నియోజకవర్గం నుంచి తప్పుకోవడంతో ఆ స్థానాన్ని పవన్ కళ్యాణ్ కు కేటాయించారు. దీంతో వర్మకు ఎమ్మెల్సీ ఇస్తామనే హామీని చంద్రబాబు నాయుడు అప్పట్లో ఇవ్వడం జరిగింది . అలాగే మచిలీపట్నంలో మాజీ పార్లమెంట్ సభ్యులు కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు పోటీ నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవడంతో ఆ సీటును జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరికి కేటాయించడం సులభతరం అయింది. గత టీడీపీ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మైలవరం నియోజకవర్గం నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఆయన స్థానంలో వైసీపి నుంచి వసంత కృష్ణ ప్రసాద్ కు సీటు ఇచ్చారు. దేవినేని ఉమా పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పార్టీ కోసం పని చేశారు. తనకు సీటు రాకపోయినా, పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల పరిస్థితులను పరిశీలించి చంద్రబాబుకు నివేదికలు ఇచ్చారు. ఆయన సేవలను పరిగణనలోకి తీసుకుని ఎమ్మెల్సీ ఇస్తారని భావిస్తున్నారు. ఖాళీ అయిన రెండు శాసనమండలి స్థానాలను ఈ ముగ్గురిలో ఒకరికి మినహాయించి ఇద్దరితో భర్తీ చేస్తారనే అభిప్రాయం వినిపిస్తుంది . పిఠాపురంలో పవన్ కళ్యాణ్ పోటీ ఈ ఎన్నికల్లో హైలెట్ గా నిలిచింది. ఇక్కడ పోటీ చేయడానికి పవన్ కళ్యాణ్ కు వర్మ వలనే అవకాశం లభించింది . అంతేకాకుండా పవన్ కళ్యాణ్ గెలువు కోసం వర్మ ఎనలేని కృషి చేశారు .వీటన్నింటి దృష్ట్యా వర్మ కు ఎమ్మెల్సీ స్థానం లభిస్తుందనే అభిప్రాయం మెండుగా ఉంది.

## హైదరాబాద్‌లో పర్యటనకు వచ్చిన 10 దేశాల మీడియా ప్రతినిధులు

# తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తెస్తున్న పర్యాటకం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సాంస్కృతిక, పారిశ్రామిక, విద్యా కేంద్రాలను సందర్శించటానికి 21 మంది విదేశీ మీడియా ప్రతినిధులు నేటి మధ్యాహ్నం హైదరాబాద్ చేరుకున్నారు. వారికి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు, ప్రోటోకాల్ విభాగం అధికారులు స్వాగతం పలికారు. ఈస్ట్ ఆసియా, యూరేసియా, మిడిల్ ఈస్ట్ ప్రాంతలోని జార్జియా, ఆర్మేనియా, ఇరాన్, బెలారస్, తుర్క్మెనిస్తాన్, కిర్గిజ్ రిపబ్లిక్, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్, మంగోలియా, కజకిస్థాన్ దేశాలకు చెందిన ప్రముఖ మీడియా ప్రతినిధులు 4 రోజుల పర్యటనకు వచ్చారు. పర్యటనలో భాగంగా గోల్కొండ కోట, శిల్పారామం, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, స్కై రూట్ ఎయిరో స్పేస్ సెంటర్, టి- హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ , రామోజీ ఫిల్మ్ సిటీ లను ఈ మీడియా బృందం సందర్శిస్తుది. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన విదేశీ డిప్లొమసి డివిజన్ అధికారులు ఈ పర్యటనలో పాల్గొంటున్నారు.

# కేసీఆర్‌కు మరో లేఖ రాసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కేసీఆర్ ను విద్యుత్ కొనుగోళ్ల అంశం వెంటాడుతున్నట్లు కనిపిస్తోంది. విచారణ జరువుతున్న జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ మరో లేఖ రాశారు. ఈ నెల 19న మరో లేఖ మొదటి లేఖ రాశారు. విద్యుత్ కొనుగోళ్లపై మరింత సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలోని విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారం కేసీఆర్ ను వదిలేట్టు లేదు. కేసీఆర్ కు జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ మరో లేఖ రాసింది. నాటి విద్యుత్ కొనుగోళ్ల కు సంబంధించి మరింత సమాచారం కోరుతూ ఈ నెల 19న కమిషన్ లేఖ రాసింది. ఈ లేఖలో పేర్కొన్న అంశాలకు జూన్ 27 లోవు బదులివ్వాలని స్పష్టం చేసింది. ఛత్తీస్ గఢ్ రాష్ట్రం నుంచి విద్యుత్ కొనుగోళ్లు జరపడంపై మరిన్ని వివరాలు కావాలని కేసీఆర్ ను కమిషన్ కోరింది. భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంపై మరింత సమాచారం ఇవ్వాలని స్పష్టం చేసింది. అంతేకాదు, విద్యుత్ కొనుగోళ్ల అంశంపై ఈ మధ్య కాలంలో కొందరు లేవనెత్తిన సందేహాలను కూడా జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ తన లేఖకు జత చేసింది.

# గనుల కీలక పోస్టుల కోసం పైరవీలు

- ట్రాక్ రిక్కార్డు మంచిగా ఉన్నవారికే అవకాశం
- ఓఎస్డీ నియామకం



అమరావతి, సూర్య, ప్రధాన ప్రతినిధి : గనులశాఖలో కీలకస్థానాలు పొందేందుకు అధికారులు, సిబ్బంది ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర నెమ్మదస్తుడు, జూనియర్ కావడంతో అక్కడ పని చేయడానికి పలువురు అధికారులు ఆసక్తి చూవుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి పెద్దిరెడ్డి, ఆయన కుమారుడు కనుసన్నల్లోనే ఆ శాఖ మొత్తం వ్యవహారాలు నడిచాయి. రాష్టంలోని మిగిలిన మంత్రులు, పార్టీలోని సీనియర్లు కూడా తమ సొంత పనులను చేయించుకోలేకపోయారు. ఒకరిద్దరు ప్రజాప్రతినిధులు ప్రభుత్వంలో పలుకుబడితో మంత్రికి, అక్కడి ఓఎస్డీలకు సిఫారసులు చేయించుకున్నా, పనులు చేయించుకోలేక ఆర్థికంగా నష్టపోయారు. ఈ కారణంగా ఘనుల శాఖ పట్ల వైసీపీ నాయకులు, మంత్రులు బాహాటంగా విమర్శలు చేసేవారు. ఏమీ ఏమైనప్పటికీ, ఘనుల జమానా అంతా ఎన్నికల ఫలితాలతో ముగియడంతో ఆ శాఖలోని అధికారులు, వాటిపై అధారపడిన వ్యాపారులు ఊపరి పీల్చుకున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తరువాత గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపేందుకు నిర్ణయం తీసుకున్నారు. సోమవారం జరిగిన మంత్రి వర్గ సమావేశంలోనూ ఘనుల శాఖపై శ్వేతపత్రం విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నది. ఈ నేపథ్యంలోనే టీడీపీలోని ముఖ్యనేతలు తమ జిల్లాలకు మంచి అధికారులను బదిలీ చేయించుకునేందుకు ఒకవైపున ప్రయత్నాలు చేస్తున్నారు. తొలుత వీరు ఆ శాఖలో మంచి ట్రాక్ రికార్డు కలిగిన అధికారుల వివరాలను సేకరిస్తున్నారు. వారి గురించి ఒకటి రెండుసార్లు సమాచారం సేకరిస్తున్నారు. సాధారణంగా మిగిలిన శాఖల్లో తమ సామాజికవర్గానికి చెందిన వారినే నియమించుకోడానికి ప్రజాప్రతినిధులు ఎక్కువగా ఆసక్తి చూవుతారు. అయితే ఇక్కడ కోట్లాది రూపాయలతో కూడిన వ్యవహారాలు ఉండటంతో కులంతో సంబంధం లేకుండా మంచివారా? తమకు అనుకూలంగా ఉంటారా? లేదా అనే అంశానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. అదే విధంగా అధికారులు తమకు తెలిసిన ప్రజాప్రతినిధుల ద్వారా రాయబారాలు నడువుతు న్నారు. పోస్టులు దక్కించుకునేందుకు ఎంతైనా సమర్పించు కుంటామని ప్రలోభపెడుతున్నారు. ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టే అవకాశం ఉండటంతో అధికారులెవరూ నదీపరిహార ప్రాంతాల్లోని పోస్టులను కోరుకోవడం లేదు. గ్రానైట్, క్వార్ట్జ్ సిలికా శాండ్ ఉన్న ప్రాంతాల పట్ల ఎక్కువ మక్కువ చూవుతున్నారు. ప్రకాశం, విజయనగరం, నెల్లూరు జిల్లాల పట్ల కొందరు ఆసక్తిచూవుతున్నారు. ప్రజాప్రతినిధుల ద్వారా వీరంతా మంత్రి కొల్లు రవీంద్రకు సిఫారసు చేయించుకుంటున్నారు. అయితే ట్రాక్ రికార్డు బాగున్నవారినే ప్రభుత్వం తీసుకుంటోంది. మంత్రి ఓఎస్డీగా శ్రీనివాస్ సాయి అనే అధికారిని సోమవారం సాయంత్రం నియమించింది.
అధికారుల మధ్య విభేధాలు : కాగా ఈ శాఖలో కొందరు అధికారుల మధ్య విభేధాలు ఉండటంతో ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేసుకుంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాల వివరాలను ప్రభుత్వానికి ఏదో రూపంలో తెలియ చేస్తూ, వారికి సానుకూలంగా మారే ప్రయత్నాలు చేస్తున్నారు. దీని కారణంగా విచారణ చేయకుండానే కొన్ని అక్రమాల వివరాలు ప్రభుత్వానికి చేరుకుంటున్నాయి.

# ఎమ్మెల్యేలతో కేసీఆర్ ఫేర్‌వెల్ పార్టీ చేసుకుంటున్నారు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: 12 మంది కాంగెస్ ఎమ్మెల్యేలను విలీనం పేరిట చేర్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేలను హీనంగా చూశారని విమర్శించారు. పేరు మార్చుకున్నప్పుడే తెలంగాణతో పేగుబంధం తెగిపోయిందన్న కాంగ్రెస్ నేతలు.
ఎమ్మెల్యేలతో కేసీఆర్ ఫేర్వెల్ పార్టీ చేసుకుంటున్నారని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ గతంలో విపక్ష ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకున్నప్పుడు కేటీఆర్కు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. నాడు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను విలీనం పేరిట బీఆర్ఎస్లో చేర్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈరోజు రేవంత్ రెడ్డి ప్రజాసంక్షేమ పాలన చూసి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు తమ పార్టీలో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లు సొంత పార్టీ ఎమ్మెల్యేలను ఫామ్ హౌస్ గేటు, ప్రగతి భవన్ గేటు తాకనివ్వని కేసీఆర్ ఈరోజు అదే ఎమ్మెల్యేలతో పార్టీ చేసుకుంటున్నారని విమర్శించారు. పార్టీ ఫిరాయింపులపై కేటీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. 2014లో టీడీపీ నుంచి గెలిచిన తలసాని శ్రీనివాస్ను పార్టీలో చేర్చుకొని... ఆ తర్వాత మంత్రిగా చేసినప్పుడు కేటీఆర్ ఎందుకు ప్రశ్నించలేదో చెప్పాలన్నారు. బీఆర్ఎస్గా పేరు మార్చుకున్నప్పుడే తెలంగాణతో ఆ పార్టీకి పేగుబంధం తెగిపోయిందన్నారు. రేవంత్ రెడ్డి తుపానులో బీఆర్ఎస్ కొట్టుకుపోతుందని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ మునిగిపోయే నావ... ఆ నావలో ఎవరూ ఉండరన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేలను హీనంగా చూశారని ఆరోపించారు. బీఆర్ఎస్ నుంచి మరికొందరు రావడం ఖాయమని చివరకు ఆ పార్టీలో నలుగురే మిగులుతారని జోస్యం చెప్పారు.

## మాజీ మంత్రి పోచారం, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌లపై

# స్పీకర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఫోన్ చేసినా స్పందించకపోవడంతో ఈ-మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా ఫిర్యాదు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ఫిర్యాదు నిర్ణయించినట్టు తెలిపారు. గతంలో దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు.మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్పై బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి స్పీకర్కు ఫిర్యాదు చేశారు. స్పీకర్కు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో ఆయన ఈ-మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా వారిపై ఫిర్యాదు చేశారు. వారు గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో, పార్టీ మారిన ఆ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసన సభ సెక్రటరీకి ఆయన ఫిర్యాదు చేశారు. ఇదివరకు పార్టీ మారిన దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై కూడా ఫిర్యాదు చేశారు.

# లోక్‌సభ స్పీకర్‌గా ఓంబిర్లా ఎన్నిక పట్ల హర్షం

- వరుసగా రెండో సారి బాధ్యతలు చేపట్టడం అభినందనీయం
- బీజేపీ ఓబీసీ మోర్చా నేషనల్ మెంబర్ పెరిక సురేష్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: స్పీకర్ గా ఎన్నికైన ఓం బిర్లాకు బీజేపీ ఓబీసీ మోర్చా సోషల్ మీడియా నేషనల్ మెంబర్ పెరిక సురేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ లోక్ సభ స్పీకర్ పదవికి జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి ఓం బిర్లా 18వ లోక్ సభ స్పీకర్ గా మూజువాణీ ఓటుతో గెలుపొందడం పట్ల పెరిక సురేష్ హర్షం ప్రకటించారు. రాజస్థాన్ లోని కోటా లోక్ సభ నియోజకవర్గం నుంచి ఓం బిర్లా ఎంపీగా వరుసగా మూడోసారి గెలిచి సభలో అడుగుపెట్టారని తెలిపారు. వరుసగా రెండోసారి స్పీకర్ బాధ్యతలు చేపట్టడం పట్ల హర్షం వెలిబుచ్చారు. 17వ లోక్ సభలో డిప్యూటీ స్పీకర్ లేకుండా ఐదేళ్ల పాటు పనిచేసిన స్పీకర్ గా ఓం బిర్లా చరిత్ర పుటల్లోకి ఎక్కారని సురేష్ గుర్తు చేశారు. ఆయన ఆకుంటిత దీక్ష, పట్టుదల, దేశసంక్షేమానికి, ప్రజలకు ఆయన చేసిన అవిశ్రాంత సేవలు, అంకిత భావం మరింత ముందుకు సాగాలని సురేష్ ఆకాంక్షించారు.


# కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో జాప్యం ప్రభుత్వ వివరణ కోరిన హైకోర్టు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హుజూరాబాద్ నియోజకవర్గంలో చెక్కుల పంపిణీ విషయమై కోర్టును ఆశ్రయించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో అధికారులు చెక్కులు పంపిణీ చేయకుండా ఆవుతున్నారని కోర్టులో పిటిషన్ వేశారు. ఈ నెల 27 వరకు చెక్కులు పంపిణీ చేయకుంటే బౌన్స్ అయ్యే ప్రమాదం ఉందన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే త్వరగా పంచడానికి అనుమతులు ఇప్పించాలంటూ న్యాయస్థానాన్ని కోరిన కౌశిక్ రెడ్డి.కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో జాప్యం ఎందుకు జరుగుతోందో వివరణ ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. హుజూరాబాద్ నియోజకవర్గంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. మంత్రి ఆదేశాలతో అధికారులు చెక్కులు పంపిణీ చేయకుండా ఆవుతున్నారని కోర్టు ముందు విన్నవించారు. ఈ నెల 27 వరకు చెక్కులు పంపిణీ చేయకుంటే బౌన్స్ అయ్యే ప్రమాదం ఉందని, త్వరగా పంచడానికి అనుమతులు ఇప్పించాలని కౌశిక్ రెడ్డి న్యాయస్థానాన్ని కోరారు. కౌశిక్ రెడ్డి పిటిషన్పై బుధవారం విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం చెక్కులను పంపిణీ చేయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని అధికారులను ప్రశ్నించింది. చెక్కుల పంపిణీలో ఎందుకు జాప్యం జరుగుతోందో వివరణ ఇవ్వాలని అధికారులను కోర్టు ఆదేశించింది.

# అట్టడుగు వర్గాలకు అధికారమే సాహూ మహారాజ్‌కు నివాళి

- కులమత అంతరాల నిర్మూలన, సామాజిక న్యాయ సాధనే సాహూ చూపిన మార్గదర్శనం
- ఇంటిగ్రేటెడ్ గురుకులాలతో సాహూ ఆశయాలను సాక్షాత్కారం చేస్తున్న రేవంత్ సర్కార్
- బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కొల్హాపూర్ సంస్థానాదేశుడు ఛత్రపతి శివాజీ దత్తవుత్రుడు శ్రీ సాహు మహారాజ్ జయంతి సందర్భంగా హైదరాబాద్లో బీసీ రాజ్యాధికార సమితి ప్రముఖులు ఘనమైన నివాళులు అర్పించారు..19 వ శతాబ్దంలో నెలకొన్న సాంఘీక సామాజిక అసమానతలను రూపుమాపి, అంటరానితన నిర్మూలనకు చట్టం చేసిన తొలి భారతీయ చక్రవర్తిగా సాహూ మహారాజ్ కీర్తి గడించారని దాసు సురేష్ పేర్కొన్నారు. బ్రాహ్మణేతర కులాలకు విద్యా ఉద్యోగాలు కల్పించడం ద్వారానే అట్టడుగు వర్గాలు వృద్ధి చెందుతాయని భావించి హరిజన గిరిజన అట్టడుగు వర్గాలకు సాహూ రిజర్వేషన్లను అమలుచేశారని తెలిపారు. మహిళాభివృద్ధికి , కార్మిక కర్షకులకు రాత్రి బడులు ఏర్పాటు చేసి వారి విద్యాభివృద్ధికి సాహు మహారాజ్ పాటుబడ్డారన్నారు. పీడిత వర్గాల గొంతుకగా నెలకొల్పిన మూక్ నాయక్ పత్రికకు ఆర్థిక సహాయాన్ని అందజేయడంతో బాటు అంబేద్కర్ విదేశీ ఉన్నత విద్యకు సహితం సంపూర్ణంగా సాహూ సహకరించారన్నారు.. సాహు మహారాజ్ అవలంబించిన కులాంతర మతాంతర వివాహాల ద్వారానే నేడు సామాజిక మార్పు, సామాజిక ప్రక్షాళన సాధ్యమైందని దాసురేష్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాల విద్యార్థులకు ఒకే వేదికగా ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ గురుకులాల ద్వారా సాహు మహారాజ్ ఆశయాలను రేవంత్ ప్రభుత్వం సాక్షీభూతం చేస్తుందని దాసు సురేష్ పేర్కొన్నారు.. సాహూ మహారాజ్ సూచించిన సామాజిక న్యాయం , సబ్బండ వర్గాలకు సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి మహిళా రాష్ట్ర కన్వీనర్ బోనం ఊర్మిళ , ఉద్యోగ సంఘాల నాయకులు దానకర్ణా చారి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భండారి పద్మావతి, గోషిక స్వప్న , మీడియా ఇంచార్జ్ మారేపల్లి లక్ష్మణ్ , మెహబాబ్ నగర్ జిల్లా కన్వీనర్ రాజు ముదిరాజ్ పాల్గొన్నారు.

# లోక్‌సభలో రికార్డు సృష్టించిన ఓం బిర్లా



## చరిత్రలో తొలిసారి ఎన్నికలో రెండో సారి స్పీకర్‌గా ఎన్నిక

## డిప్యూటీ స్పీకర్ పదవి నిరాకరించడంతో ఎన్నిక అనివార్యం

**17వ లోక్‌సభకు ఓం బిర్లా స్పీకర్‌గా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఇప్పుడు కూడా ఆయననే కొనసాగించాలని బీజేపీ నిర్ణయం తీసుకుంది. వివాదరహితుడు కావడం, స్పీకర్ హోదాలో సమన్యాయాన్ని పాటించారనే సదభిప్రాయం ఓం బిర్లాపై ఉండటమే కారణమని చెబుతున్నారు. స్పీకర్ పదవి కోసం ఎన్నిక జరగడం లోక్సభ చరిత్రలో ఇదే తొలిసారి. ఇప్పటివరకు పని చేసిన స్పీకర్లు అందరూ నామినేట్ అయిన వాళ్లే. ఈ దఫా మాత్రం దీనికి భిన్నంగా ఓటింగ్ జరగబోతోండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియాకు డిప్యూటీ స్పీకర్ పదవిని ఇవ్వడానికి ఎన్డీఏ నిరాకరించడంతో ఈ ఎన్నిక అవసరమైంది.**

ఉదయం 11 గంటలకు సభా కార్యకలాపాలు ఆరంభం అయ్యాయి. ఆ వెంటనే ఇప్పటివరకు ప్రమాణ స్వీకారం చేయని సభ్యులు ఆ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అనంతరం ఓం బిర్లాను లోక్సభ స్పీకర్గా ఎన్నుకునే తీర్మానాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సభలో ప్రవేశపెట్టారు. రెండో తీర్మానాన్ని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్.. ప్రతిపాదించారు. లోక్సభ స్పీకర్గా ఓం బిర్లా వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. మూజువాణి ఓటుతో ఆయన ఎన్నికైనట్లు ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ప్రకటించారు. ఉదయం 11 గంటలకు లోక్సభ సమావేశం కాగానే ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ జమ్మూకశ్మీర్కు చెందిన ఎంపీతో ప్రమాణం చేయించారు. ఆ తర్వాత 18వ లోక్సభ స్పీకర్గా ఓం బిర్లాకు మద్దతుగా ప్రధాని నరేంద్రమోదీ తీర్మానం ప్రతిపాదించగా రక్షణమంత్రి రాజ్నాథ్సింగ్ బలపరిచారు. ఆ తర్వాత మరికొందరు మంత్రులతోపాటు ఎన్డీయేకు చెందిన ఎంపీలు ఓం బిర్లా అభ్యర్థిత్వానికి మద్దతు ప్రకటించారు. ఆ తర్వాత ఇండియా కూటమి తరఫున కె.సురేశ్ పేరును శివసేన ఎంపీ అరవింద్ సావంత్ ప్రతిపాదించగా మరికొందరు బలపరిచారు. అనంతరం మూజువాణి ఓటుతో 18వ లోక్సభ స్పీకర్గా ఓంబిర్లా ఎన్నికైనట్లు ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోదీ, ప్రతిపక్ష నేత రాహుల్గాంధీ, పార్లమెంటు వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, ఓం బిర్లా స్థానం వద్దకు వెళ్లి అభినందనలు తెలిపారు. ఆ తర్వాత ఆయనను స్పీకర్ స్థానం వద్దకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ప్రధాని మోదీ ఓంబిర్లాపై ప్రశంసలు కురిపించారు.

ఓం బిర్లా (జననం 23 నవంబర్ 1962) రాజస్థాన్కు చెందిన భారతీయ రాజకీయవేత్త మరియు వ్యాపారవేత్త. అతను 19 జూన్ 2019 నుండి ప్రస్తుత లోక్సభ స్పీకర్గా ఉన్నాడు . అతను 2014 నుండి రాజస్థాన్లోని కోట నియోజకవర్గం నుండి పార్లమెంటు, లోక్సభ సభ్యునిగా పనిచేస్తున్నాడు . 2024లో, అతను 20 సంవత్సరాలలో తిరిగి ఎన్నికైన మొదటి వ్యక్తి అయ్యాడు. లోక్సభ స్పీకర్గా పనిచేసిన తర్వాత దిగువ సభకు ఎంపీగా ఎన్నికయ్యారు మరియు రెండుసార్లు స్పీకర్గా నియమితులైన ఇద్దరు ఎంపీలలో ఒకరు. అతను 2003 నుండి 2014 వరకు కోటా సౌత్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాజస్థాన్ శాసనసభ సభ్యుడు. అతను భారతీయ జనతా పార్టీ సభ్యుడు . 2024 లోక్సభ స్పీకర్ ఎన్నికల్లో ఎన్డిఏ అభ్యర్థిగా గెలుపొందారు . అతను కోట లోక్సభ నియోజకవర్గం నుండి మూడు సార్లు ఎమ్మెల్యే .



### ప్రారంభ జీవితం

ఓం బిర్లా శ్రీకృష్ణ బిర్లా మరియు శకుంతలా దేవి దంపతులకు మార్వాడీ హిందూ కుటుంబంలో జన్మించారు . అతను కోటలోని ప్రభుత్వ వాణిజ్య కళాశాల మరియు అజ్మీర్లోని మహర్షి దయానంద్ సరస్వతి విశ్వవిద్యాలయం నుండి కామర్స్లో మాస్టర్స్ డిగ్రీని పూర్తి చేశాడు . అతను 1991లో అమితా బిర్లాను వివాహం చేసుకున్నాడు మరియు ఆకాన్షా మరియు అంజలి అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

### శాసనసభలో సభ్యునిగా

ఓం బిర్లా 2003లో కోటా సౌత్ నుంచి పోటీ చేసి తన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందారు. ఆయన కాంగ్రెస్ నుంచి శాంతి ధరివాల్పై 10,101 ఓట్ల తేడాతో విజయం సాధించారు. తరువాతి అసెంబ్లీ ఎన్నికలలో, అతను 2008లో కాంగ్రెస్ నుండి తన సమీప అభ్యర్థి రామ్ కిషన్ వర్మకు 24,300 ఓట్ల తేడాతో తన సీటును సమర్థించుకున్నాడు. పార్లమెంటు సభ్యుడు కాకముందు, అతను తన మూడవ అసెంబ్లీ ఎన్నికల్లో పంకజ్ మెహతా (కాంగ్రెస్)పై అతి తక్కువ తేడాతో గెలిచాడు.

### పార్లమెంటు సభ్యుడుగా

2013లో 50,000 ఓట్లకు. 2003%-%08లో ఆయన పదవీకాలంలో రాజస్థాన్ ప్రభుత్వంలో పార్లమెంటరీ కార్యదర్శి గా ఉన్నారు.

మొన్నటి ఎన్నికల్లో రాజస్థాన్లోని కోటా-బూంది నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా విజయం సాధించారు ఓం బిర్లా. ఇక్కడి నుంచి ఆయన గెలవడం ఇది మూడోసారి. తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్కు చెందిన ప్రహ్లాద్ గుంజాల్ను 41 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడించారు కోటా నియోజకవర్గానికి బిజెపి అభ్యర్థిగా బిర్లా 16 , 17 మరియు 18 వ లోక్సభకు ఎన్నికయ్యారు . 16వ లోక్సభలో, అతను సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ కోసం శక్తి మరియు సలహా కమిటీపై స్టాండింగ్ కమిటీ సభ్యుడు . తొలిసారిగా లోక్ సభ స్పీకర్ పదవికి ఆయన ఎంపిక కావడం ఆశ్చర్యం కలిగించింది. అతను జూన్ 2024లో రెండవసారి స్పీకర్గా ఎన్నికయ్యాడు.

### లోక్ సభ స్పీకర్గా

19 జూన్ 2019న భారతీయ జనతా పార్టీకి చెందిన ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ఎన్నికల తీర్మానాన్ని అనుసరించి ఓం బిర్లా 17 వ లోక్సభ స్పీకర్గా ఎన్నికయ్యారు . కాంగ్రెస్ మరియు ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీలు కూడా బిర్లాకు నోటీసులు పంపాయి మరియు దిగువ సభ ప్రిసైడింగ్ అధికారిగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు . రిపబ్లిక్ ఆఫ్ ఇండియా పార్లమెంటరీ సమావేశం లోక్సభ డిప్యూటీ స్పీకర్ ప్రతిపక్ష బెంచ్ల నుండి రావాలి . మార్చి 2021 నాటికి, రిపబ్లిక్ చరిత్రలో ప్రత్యేకంగా, లోక్సభ డిప్యూటీ స్పీకర్ సీటు ఖాళీగా రెండు సంవత్సరాలకు చేరుకుంది. అతను 2024 లోక్ సభ స్పీకర్ ఎన్నికలలో ఎన్డిఏ అభ్యర్థిగా వాయిస్ ఓటు ద్వారా గెలుపొందాడు.



### నిర్వహించిన పోస్టులు



భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షులు , కోట. %ళి13రి (1987-91)
%రాష్ట్ర అధ్యక్షుడు, భారతీయ జనతా యువమోర్చా , రాజస్థాన్ రాష్ట్రం. (1991%-1997)
%జాతీయ ఉపాధ్యక్షుడు, భారతీయ జనతా యువమోర్చా (1997%-2003)
%కోట సౌత్ నుండి ఎమ్మెల్యే (2003-2015)
కోట నుండి పార్లమెంటు సభ్యుడు (2014-ప్రస్తుతం)
వైస్ చైర్మన్, నేషనల్ కో-ఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్ లిమిటెడ్.
చైర్మన్, కాన్ఫెడ్, జైపూర్. (జూన్ 1992 నుండి జూన్ 1995 వరకు)
17వ లోక్సభ స్పీకర్, (19 జూన్ 2019 నుండి)
18వ లోక్సభ స్పీకర్ (26 జూన్ 2024 నుండి ఇప్పటి వరకు)



### సభలో పెద్దన్న పాత్ర



వరుసగా రెండోసారి స్పీకర్గా బాధ్యతలు స్వీకరించిన ఓం బిర్లాపై ప్రధాని మోదీ ప్రసంసల జల్లు కురిపించారు. ఆయన పార్లమెంట్ సభ్యులకు మార్గనిర్దేశం చేస్తూ సభలో పెద్దన్న పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. 'రెండోసారి ఈ పీఠాన్ని దక్కించుకున్న మీకు సభ్యులందరి తరఫున శు భాకాంక్షలు. గతంలో బలరాం ఝక్కడ్ తర్వాత వరుసగా రెండోసారి స్పీకర్ పదవి చేపట్టే అవకాశం మీకు వచ్చింది. వచ్చే 5 ఏళ్లు సభ్యులందరికీ మార్గదర్శనం చేస్తారన్న విశ్వాసం ఉంది. దేశ ప్రజల ఆకాంక్షలను పూర్తి చేసేందుకు ఈ సభ తన బాధ్యతను నిర్వహించటంలో మీ పాత్ర ఎక్కువగా ఉండనుంది' అని మోదీ అన్నారు.

### దేశ రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత మీదే



అటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా ఓం బిర్లాను అభినందించారు. ఇండియా కూటమి తరఫున ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. 'స్పీకర్ ఎన్నికలో విజయం సాధించిన మీకు ఇండియా కూటమి తరఫున శుభాకాంక్షలు. ప్రతిపక్షంగా భారత ప్రజల స్వరాన్ని సభలో వినిపిస్తాం. అలాగే సభలో విపక్షాలు మాట్లాడేందుకు మీరు అనుమతిస్తారన్న నమ్మకం మాకు ఉంది. దేశ రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యతను మీరు నిర్వహించాలి' అని రాహుల్ గాంధీ అన్నారు. ఇక ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాజస్థాన్ కోటా స్థానం నుంచి ఓం బిర్లా ఎంపీగా విజయం సాధించారు.



## రోహిత్ ఆ ఒక్క ఇన్నింగ్స్‌తో.. వారి నోళ్లు మూయించాడు

గత వన్డే ప్రపంచ కప్‌లో ఓటమికి ఈసారి ఆసీస్‌పై విజయంతో భారత్ ప్రతీకారం తీర్చుకుంది. కెప్టెన్ రోహిత్ శర్మ భారీ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. టీ20 ప్రపంచకప్‌లో (20  2024) భారత్ సెమీస్‌కు చేరుకుంది. సూపర్-8 పోరులో ఆస్ట్రేలియాను చిత్తు చేసిన టీమ్ఇండియా అగ్రస్థానం సాధించి మరీ నాకౌట్‌కు వెళ్లింది. అప్పటి వరకు భారీ ఇన్నింగ్స్‌లు ఆడని కెప్టెన్ రోహిత్ ఆసీస్‌పై మాత్రం విరుచుకుపడ్డాడు. ఓ వైపు విరాట్ కోహ్లీ (0) డకౌట్ అయినా సరే.. కంగారూ బౌలర్లపై ఎదురుదాడి చేశాడు. కేవలం 41 బంతుల్లోనే 92 పరుగులు చేసి ఔటయ్యాడు. కమిన్స్, హేజిల్‌వుడ్, స్టార్క్ వంటి బౌలర్లపై దూకుడుగా ఆడటం అభినందనీయమని ఆసీస్ మాజీ క్రికెటర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ తెలిపాడు. ఇలాంటి ఆటతీరుతో చాలామంది నోళ్లు మూయించాడని వ్యాఖ్యానించాడు.రోహిత్ శర్మ చాలా అద్భుతంగా ఆడాడు. దూకుడు కొనసాగిస్తామని బయట చెప్పిన మాటలను... మైదానంలో చేసి చూపించాడు. యువ క్రికెటర్లకు ఎంతో స్ఫూర్తిగా నిలిచాడు. ఐపీఎల్ గణాంకాలను చూసి చాలామంది వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు వాటన్నింటికీ సమాధానం ఇచ్చినట్లైంది. జట్టులో తన విలువేంటో చాటిచెప్పాడు. బౌలర్లపై ఎప్పుడు ఆధిపత్యం ప్రదర్శించాలో బాగా తెలిసిన క్రికెటర్. కెప్టెన్ ముందుండి ఇలాంటి ఆటతీరును ప్రదర్శిస్తే.. జట్టులోని మిగతా సహచరులూ స్ఫూర్తి పొందుతారు. మ్యాచ్ సమయంలో చాలామంది కెప్టెన్లు ఫలితాల గురించి ఆలోచించం.. ఆదే విధానంపై దృష్టిపెడతాం అంటుంటారు. ఇక్కడ రోహిత్ మాత్రం దూకుడుగానే తన ఇన్నింగ్స్ ఉంటుందని చెప్పకనే చెప్పాడు అని గిల్‌క్రిస్ట్ తెలిపాడు.

టీ20 ప్రపంచకప్‌లో భారత్, అఫ్గానిస్థాన్, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్ సెమీస్‌కు చేరాయి. తొలి సెమీస్ దక్షిణాఫ్రికా-అఫ్గాన్ ల మధ్య గురువారం ఉదయం 6 గంటలకు ప్రారంభమవుతుంది. రెండో సెమీఫైనల్ అదేరోజు రాత్రి 8 గంటలకు భారత్-ఇంగ్లాండ్ మధ్య జరగనుంది.

# ఈ ఒక్క గండం గట్టెక్కితే చాలు..!



టీ20 ప్రపంచ కప్ సెమీస్‌లో భారత్ - ఇంగ్లాండ్ (గ్రా ) జట్లు తలపడేందుకు సిద్ధమవుతున్నాయి. గయానా వేదికగా గురువారం రాత్రి మ్యాచ్ జరగనుంది.

పదిహేడేళ్ల నిరీక్షణకు తెరపడాలంటే భారత్ అజేయంగా మరో రెండు అడుగులు వేస్తే చాలు. అయితే, అందులో అతిపెద్ద గండం ఇంగ్లాండ్ రూపంలో ఎదురైంది. దీనిని అధిగమిస్తే ఛాంపియన్‌గా నిలవడం పెద్ద కష్టం కాదనేది క్రికెట్ విశ్లేషకుల అంచనా. కీలక సమయంలో దూకుడు ప్రదర్శించిన ఇంగ్లాండ్‌ను అడ్డుకోవాలంటే ఇంకాస్త శ్రమించాల్సిందే.

హోరీహోరీ తప్పదు..

గత వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లో ఆసీస్ మనల్ని ఓడించింది. దానికి ప్రతీకారంగా ఈసారి పొట్టికప్ సూపర్-8 పోరులో కంగారూల జట్టును టీమ్ఇండియా చిత్తు చేసింది.

ఇప్పుడు ఇంగ్లాండ్ వంతు వచ్చింది. రెండేళ్ల కిందట టీ20 ప్రపంచ కప్ సెమీస్‌లోనే భారత్‌పై 10 వికెట్ల తేడాతో ఇంగ్లిష్ టీమ్ గెలిచింది. దానికి రివెంజ్ తీర్చుకొనే అవకాశం టీమ్ఇండియా ముంగిట ఉంది.

కెప్టెన్ రోహిత్ శర్మ తాను ఆడుతూ.. జట్టును విజయపథంలో తీసుకెళ్తున్నాడు. ఆసీస్‌పై 41 బంతుల్లోనే 92 పరుగులు చేసినట్లే.. ఇంగ్లాండ్ మీద కాసేపు విరుచుకుపడితే చాలు భారత్ విజయం సాధించడం పెద్ద కష్టమేం కాదు.

విరాట్ కోహ్లీ ఇక ఫామ్‌ను అందివచ్చుకొంటే తిరుగుండదు. సూర్య, రిషభ్, పాండ్య, దూబె కీలక ఇన్నింగ్స్‌లతో ఆకట్టుకుంటున్నారు. బౌలింగ్‌లో బుమ్రా, అర్ష్‌దీప్, కుల్‌దీప్, అక్షర్ పటేల్ సత్తా చాటడం భారత్‌కు కలిసొస్తుంది.

భారత్-ఇంగ్లాండ్ టీ20ల్లో 23 మ్యాచుల్లో తలపడ్డాయి. టీమ్ఇండియా 12, ఇంగ్లాండ్ 11 మ్యాచుల్లో విజయం సాధించాయి. ఇక పొట్టి కప్‌లో ఇరు జట్లూ 4సార్లు తలపడగా.. రెండేసి విజయాలతో సమంగా నిలిచాయి.

గయానా వేదికగా బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. ఇక్కడ తొలి ఇన్నింగ్స్ సగటు స్కోరు 127. ఇక రెండో ఇన్నింగ్స్‌లో మరీ తక్కువగా 95 పరుగులు మాత్రమే. తొలుత బ్యాటింగ్ చేసే జట్టుకు పెద్దగా ఇబ్బందుల్లేవు. లక్ష్య ఛేదనకు దిగే టీమ్ మాత్రం బౌలర్ల నుంచి పెను సవాల్ ఎదుర్కోవాల్సి ఉంటుంది.

ఇంగ్లాండ్ కెప్టెన్ జోష్ బట్లర్, జానీ బెయిర్‌స్టో, విల్ జాక్స్, లివింగ్‌స్టోన్, ఫిల్ సాల్ట్ నుంచి భారత బౌలింగ్ విభాగానికి పోటీ ఎదురు కానుంది. వీరిని బుమ్రా, అర్ష్‌దీప్ అడ్డుకోవడంపైనే భారత విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి.

ఈ టోర్నీలో ఇంగ్లాండ్ బౌలర్ అదిల్ రషీద్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. క్రిస్ జోర్డాన్ హ్యాట్రిక్ తీసి ఊపుమీదున్నాడు. జోఫ్రా ఆర్చర్, సామ్ కరన్‌ను భారత బ్యాటర్లు అడ్డుకోగలిగితే చాలు. వీరందరికీ మన ఆటగాళ్ల బలాలు, బలహీనతలపై ఓ అవగాహన ఉంది.

గయానాలో వర్షం ముప్పు ఉంది. ఇప్పటికే అక్కడ వానపడుతోంది. మ్యాచ్ రద్దైతే మాత్రం టీమ్ఇండియాకు అడ్వాంటేజ్ కలుగుతుంది. లీగ్, సూపర్-8 స్టేజ్‌లో టాప్‌లో ఉండటమే దానికి కారణం. అప్పుడు నేరుగా భారత్ ఫైనల్‌కు చేరుతుంది.

భారత కాలమానం ప్రకారం రెండో సెమీఫైనల్ మ్యాచ్ గురువారం రాత్రి 8 గంటలకు ప్రారంభం కానుంది. స్టార్‌స్పోర్ట్స్ నెట్‌వర్క్, డిస్నీ హాట్‌స్టార్ ఓటీటీలో మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారం చూడొచ్చు.

తుది జట్లు (అంచనా):

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), శివమ్ దూబె, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, బుమ్రా

ఇంగ్లాండ్ : ఫిల్ సాల్ట్, జోస్ బట్లర్ (కెప్టెన్/వికెట్ కీపర్), జానీ బెయిర్‌స్టో, హ్యారీ బ్రూక్, మొయిన్ అలీ, లియామ్ లివింగ్‌స్టోన్, సామ్ కరన్, క్రిస్ జోర్డాన్, జోఫ్రా ఆర్చర్, అదిల్ రషీద్, టోప్లే

# ఎవరు గెలిచినా ఫస్ట్ టైమ్..



## మరో సంచలనం చూస్తామా?

సంచలనాలకు వేదికగా టీ20 ప్రపంచ కప్ నిలిచింది. ఇప్పటి వరకు నాకౌట్ దశకు చేరుకోని అఫ్గాన్ తొలిసారి మెగా టోర్నీలో దూసుకొచ్చింది. ఇప్పుడు దక్షిణాఫ్రికాతో తలపడేందుకు సిద్ధమైంది. సంచలన ప్రదర్శనతో హేమాహేమీలను కాదని అఫ్గానిస్థాన్ తొలిసారి సెమీస్‌కు చేరింది. మరోవైపు దూకుడైన ఆటతీరుతో నాకౌట్‌కు వచ్చిన జట్టు దక్షిణాఫ్రికా. రెండు టీమ్‌ల మధ్య టీ20 ప్రపంచ కప్ తొలి సెమీస్ జరగనుంది. ఇందుకు వేదిక ట్రినిడాడ్. బలాలను బేరీజు వేసుకుంటే సౌతాఫ్రికాదే ఆధిపత్యం. కానీ, అఫ్గాన్‌ను తక్కువ అంచనా వేస్తే ఏమవుతుందో ఇప్పటికే నిరూపణ అయింది.

ఎవరు కీలకం..?

దక్షిణాఫ్రికా-అఫ్గానిస్థాన్ జట్ల మధ్య గురువారం ఉదయం 6 గంటలకు (భారత కాలమానం ప్రకారం) తొలి సెమీస్ ప్రారంభం కానుంది. ట్రినిడాడ్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది.

ఇప్పటి వరకు ఇరు జట్లూ టీ20ల్లో రెండుసార్లు మాత్రమే తలపడ్డాయి. అన్నింట్లోనూ దక్షిణాఫ్రికానే విజయం సాధించింది. ఇప్పుడు తొలి గెలుపుపై అఫ్గాన్ కన్నేసింది.టీ20 ప్రపంచ కప్ 2024 టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో అఫ్గాన్ ఆటగాడు రహ్మనుల్లా గుర్బాజ్ (281) ముందున్నాడు. ఇబ్రహీం జద్రాన్ (229) కూడా మూడో స్థానంలో నిలిచాడు.ఎక్కువ వికెట్లు తీసిన బౌలర్ కూడా అఫ్గాన్‌కు చెందిన వారే కావడం గమనార్హం. ఫరూఖి 16 వికెట్లు ముందున్నాడు. కెప్టెన్ రషీద్ ఖాన్ (14), నవీనుల్ హక్ (13) ప్రభావం చూపించారు.లీగ్‌స్టేజ్, సూపర్-8 పోరులో దక్షిణాఫ్రికా అజేయంగా నిలిచి సెమీస్‌కు దూసుకొచ్చింది. ఆ జట్టులో కెప్టెన్ మార్‌క్రమ్, క్లాసెన్, డేవిడ్ మిల్లర్, డికాక్ మంచి ఫామ్‌లో ఉన్నారు. బౌలింగ్‌లో రబాడ, షంసీ, ఎన్‌సెన్, కేశవ్ మహరాజ్, బార్ట్‌మన్ అదరగొట్టేస్తున్నారు.అఫ్గాన్ మాత్రం సంచలన విజయాలు సాధించింది. న్యూజిలాండ్, ఆసీస్‌ను చిత్తు చేసి మొదటి సారి నాకౌట్‌కు చేరింది. గుర్బాజ్, జద్రాన్, ఒమర్జాయ్, గుల్బాదిన్ నైబ్ బ్యాటింగ్‌లో మెరుపులు మెరిపిస్తున్నారు. రషీద్ ఖాన్, నూర్, నవీనుల్, ఫరూఖి దెబ్బకు ప్రత్యర్థి బ్యాటర్లు హడలెత్తిపోతున్నారు. దక్షిణాఫ్రికా-అఫ్గానిస్థాన్ జట్లలో ఎవరు సెమీస్‌లో గెలిచి ఫైనల్‌కు చేరినా.. వారికిదే మొదటిది కావడం విశేషం. ఇప్పటి వరకు ఇరు జట్లూ పొట్టి కప్‌లో ఒక్కసారి కూడా ఫైనల్‌కు చేరలేదు.ట్రినిడాడ్ పిచ్ మందకొడిగా ఉంటుంది. భారీ స్కోర్లు సాధించడం చాలా కష్టం. స్పిన్నర్లకు సహకారం లభిస్తుందని అంచనా. ఈ పిచ్‌పై తొలి ఇన్నింగ్స్ యావరేజ్ స్కోరు 135. రెండో ఇన్నింగ్స్‌లో 122 పరుగులుగా ఉంది.మ్యాచ్‌కు వర్షం ఉండకపోవచ్చని వాతావరణ శాఖ చెబుతోంది. ఒకవేళ వరుణుడు మ్యాచ్‌ను అడ్డుకుంటే మాత్రం అఫ్గాన్‌కు చుక్కెదురైనట్లే. మ్యాచ్ రద్దైతే దక్షిణాఫ్రికా నేరుగా ఫైనల్‌కు చేరుతుంది. సూపర్-8 స్టేజ్‌లో అగ్రస్థానంలో ఉండటమే దానికి కారణం.టాస్ గెలిచిన జట్టు తొలుత బ్యాటింగ్ చేసే అవకాశాలు ఉన్నాయి. మంచి స్కోరును లక్ష్యంగా నిర్దేశిస్తే.. ప్రత్యర్థిపై ఒత్తిడి తేవడం ఈజీ అవుతుందని క్రికెట్ విశ్లేషకుల అభిప్రాయం. అఫ్గాన్ తన నాలుగు మ్యాచ్‌లను ఇలానే గెలిచింది.

తుది జట్లు (అంచనా) దక్షిణాఫ్రికా: క్వింటన్ డికాక్ (వికెట్ కీపర్), ఐడెన్ మార్‌క్రమ్ (కెప్టెన్), రీజా హెండ్రిక్స్, హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్, ట్రిస్టన్ స్టబ్స్, మార్కో ఎన్‌సెన్, కేశవ్ మహరాజ్, కగిసో రబాడ, నోకియా, షంసీ

అఫ్గానిస్థాన్: రహ్మనుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), రషీద్ ఖాన్ (కెప్టెన్), ఇబ్రహీం జద్రాన్, అజ్మతుల్లా ఒమర్జాయ్, గుల్బాదిన్ నైబ్, నబీ, కరీమ్ జనత్, ఖరోటె, నూర్ అహ్మద్, నవీనుల్ హక్, ఫరూఖి

# సూర్య కంటే 2 పాయింట్లే ఎక్కువ.. అగ్రస్థానంలోకి ఆస్ట్రేలియా ఓపెనర్

ఒక్క ఇన్నింగ్స్‌తో ఐసీసీ ర్యాంకుల్లో ఆస్ట్రేలియా బ్యాటర్ అగ్రస్థానం సాధించాడు. గతేడాది డిసెంబర్ నుంచి ఆ స్థానంలో ఉన్న సూర్యకుమార్ కాస్త ఒక ర్యాంక్ కిందికి పడిపోయాడు. టీ20 ప్రపంచకప్‌లో (20  2024) భారత్‌పై అర్ధశతకం సాధించిన ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఓ ఘనత సాధించాడు. తన జట్టు సెమీస్‌కు చేరడంలో విఫలమైనప్పటికీ తను మాత్రం ఐసీసీ ర్యాంకుల్లో టాప్‌నకు చేరాడు. దాదాపు ఏడు నెలల నుంచి ఐసీసీ టీ20 ర్యాంకుల్లో అగ్రస్థానంలో కొనసాగుతున్న సూర్యకుమార్ యాదవ్‌ను ( ) హెడ్ వెనక్కి నెట్టాడు. వీరిద్దరికి కేవలం 2 పాయింట్లు మాత్రమే వ్యత్యాసం ఉండటం గమనార్హం. ప్రస్తుతం ట్రావిస్ హెడ్ 844 పాయింట్లతో తొలి స్థానంలో ఉన్నాడు. సూర్యకుమార్ యాదవ్ 842 పాయింట్లతో రెండో ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు.


వీరిద్దరి తర్వాత ఇంగ్లాండ్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ (816), బాబర్ అజామ్ (755), మహమ్మద్ రిజ్వాన్ (746) తర్వాత ర్యాంకుల్లో నిలిచారు. టీ20 ప్రపంచకప్ సెమీస్‌కు భారత్ చేరిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో సూర్య రాణిస్తే మళ్లీ అగ్రస్థానంలోకి రావడం పెద్ద కష్టమేం కాదు. ఆసీస్‌పై కేవలం 41 బంతుల్లోనే 92 పరుగులు సాధించిన భారత కెప్టెన్ రోహిత్ శర్మ కూడా తన ర్యాంక్‌ను మెరుగుపర్చుకున్నాడు. రోహిత్ (527) 13 స్థానాలను ఎగబాకి 38వ ర్యాంకులో నిలిచాడు.

కుల్‌దీప్ 20.. బుమ్రా 44 స్థానాలు ఎగబాకి

ఐసీసీ టీ20 ర్యాంకుల్లో భారత్ తరఫున అక్షర్ పటేల్ ఒక్కడే టాప్-10లో ఉన్నాడు. ప్రస్తుతం అతడు 8వ స్థానంలో కొనసాగుతున్నాడు. టీ20 ప్రపంచకప్‌లో ఆడిన మ్యాచుల్లో అద్భుత ప్రదర్శన చేసిన కుల్‌దీప్ యాదవ్ (641) ఏకంగా 20 స్థానాలు ఎగబాకి 11వ ర్యాంక్‌కు చేరాడు. పొట్టి కప్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన అర్ష్‌దీప్ సింగ్ (621) 17వ స్థానంలో నిలిచాడు.

ఇక స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఏకంగా 44 స్థానాలను మెరుగుపర్చుకోవడం గమనార్హం. దీంతో బుమ్రా (589) 24వ ర్యాంకులో కొనసాగుతున్నాడు.

## మీ ఆంతర్యం ఏంటి..? బ్రాడ్‌కాస్టర్‌పై సునీల్ గవాస్కర్ తీవ్ర ఆగ్రహం!



టీ20 ప్రపంచకప్‌లో భారత్ సెమీస్‌కు దూసుకుపోయింది. సూపర్-8 పోరులో ఆసీస్‌పై 24 పరుగుల తేడాతో విజయం సాధించడంలో రోహిత్ శర్మ కెప్టెన్సీ ఇన్నింగ్స్ కీలక పాత్ర పోషించింది. ఆస్ట్రేలియాపై భారీ ఇన్నింగ్స్ ఆడిన భారత కెప్టెన్ రోహిత్ శర్మపై సర్వత్రా ప్రశంసలు దక్కుతున్నాయి. కేవలం 41 బంతుల్లోనే 92 పరుగులు చేసి స్టార్క్ బౌలింగ్‌లో బౌల్డ్ అయి పెవిలియన్‌కు చేరాడు. ఆ సమయంలో టీ20 ప్రపంచకప్ అధికారిక బ్రాడ్ కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ ఓ గ్రాఫిక్‌ను పదేపదే చూపిస్తూ.. ఎడమచేతి వాటం పేసర్ల బౌలింగ్‌లో రోహిత్ ఔటైనట్లు పేర్కొంది. అదే సమయంలో వ్యాఖ్యాతగా ఉన్న భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశాడు. అంతకుముందు మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లోనే 29 పరుగులు రాబట్టినట్లు గుర్తు చేశాడు. రోహిత్ ఎడమచేతివాటం బౌలర్‌కు వికెట్ ఇచ్చాడు. అంటే మీ ఉద్దేశం ప్రకారం తదుపరి మ్యాచ్ సందర్భంగా లెఫ్ట్‌హ్యాండర్ పేసర్‌కు అతడి బలహీనతను చెబుదామనుకుంటున్నారా? అని గావస్కర్ అసహనం వ్యక్తం చేశాడు. ఆ పక్కనే ఉన్న ఆసీస్ మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ మధ్యలో కలుగజేసుకొని.. ఆ గ్రాఫిక్ సరైందే అన్నట్లు వివరణ ఇచ్చాడు. ఇప్పుడు చాలామంది ఎడమచేతివాటం పేసర్లు ఉన్నారు. వారి నుంచి భారత ఓపెనర్‌కు సవాల్ తప్పడం లేదు అని వ్యాఖ్యానించాడు. వెంటనే.. ఇదేమీ పెద్ద సమస్య కాదని గావస్కర్ కొట్టిపడేశాడు.

ఇప్పుడు మీరు చూస్తున్నదాంట్లో నాకేమీ సమస్య కనిపించడం లేదు. బంతి స్వింగ్ అవుతున్నప్పుడు దూకుడుగా ఆడే క్రమంలో వికెట్ కోల్పోవడం అత్యంత సాధారణ విషయం. ఆ సమయంలో ఎల్బీ లేదా బౌల్డ్ అవుతారు. రోహిత్ అంతకుముందు లెఫ్టార్మ్ బౌలర్ బౌలింగ్‌లోనూ దంచికొట్టిన విషయం మరిచిపోకూడదు అని సునీల్ గావస్కర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చాడు. గురువారం రాత్రి 8 గంటలకు ఇంగ్లాండ్‌తో రెండో సెమీస్‌లో తలపడనుంది. గయానా వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. అయితే, వర్షం ముప్పు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది.

## పన్ను చెల్లింపుదారుల డబ్బు తింటున్నావంటూ ట్రోల్స్..



పన్ను చెల్లింపుదారుల డబ్బు తింటున్నావ్.. అంటూ తనపై సోషల్ మీడియాలో వస్తున్న ట్రోల్స్‌కు గట్టిగా సమాధానమిచ్చారు మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్.

ప్రస్తుతం జరుగుతున్న టీ20 ప్రపంచకప్ టోర్నీలో మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ ( ) కామెంటేటర్‌గా వ్యవహరిస్తున్నారు. అయితే, రాజ్యసభ ఎంపీగా ఉన్న భజ్జీ.. క్రీడలకు వ్యాఖ్యాతగా వ్యవహరించడంపై కొందరు నెటిజన్లు విమర్శలు () వ్యక్తం చేశారు. ఆయనపై విద్వేషపూరిత కామెంట్లు చేశారు. వీటికి ఆయన గట్టిగా బదులిచ్చారు. అసలేం జరిగిందంటే..

టీ20 ప్రపంచకప్ (20  2024)లో హర్భజన్ సింగ్ కామెంట్రీ వినడంతో చెవుల్లో నుంచి రక్తం కారిందంటూ ఇటీవల ఓ నెటిజన్ పోస్ట్ పెట్టాడు. దీనికి భజ్జీ స్పందిస్తూ కాస్త వ్యంగ్యంగా జవాబిచ్చారు. మాజీ క్రికెటర్ పోస్ట్‌కు మరో నెటిజన్ రిప్లై ఇస్తూ.. రాజ్యసభలో మీరు మాట్లాడినట్లు ఒక్కసారి కూడా మేం వినలేదు. ఉత్త పుణ్యాన పన్ను చెల్లింపుదారుల సొమ్ముతో జీతం తీసుకుంటున్నారు. మీరు రాజ్యసభను వీడాలి అని రాసుకొచ్చాడు.

దీనిపై హర్భజన్ ( ) తీవ్ర అసహనం వ్యక్తంచేశాడు. భాయ్.. నా జీతం మొత్తం ఆర్థిక స్థోమత లేని పిల్లలను చదవించడానికే ఉపయోగిస్తున్నా. ఒక్క పైసా నా సొంతానికి వాడుకోవట్లేదు. నేను కూడా మీలాగే పన్ను చెల్లింపుదారుడినే. మీరు కూడా చదువుకోవాలంటే చెప్పండి నేను సాయం చేస్తా..! మీరు కొంచెం మర్యాద నేర్చుకోవాలి అని ఈ ఆప్ ఎంపీ ఘాటుగా బదులిచ్చారు. గతంలో ఐపీఎల్ టోర్నీ సమయంలోనూ భజ్జీపై విమర్శలు వచ్చాయి.

### కొత్త బాధ్యతల్లోకి వరల్డ్ కప్ విన్నింగ్ కెప్టెన్ కపిల్ దేవ్..

భారత్‌కు తొలిసారి వన్డే ప్రపంచ కప్‌ను అందించిన కపిల్ దేవ్ కొత్త బాధ్యతలను స్వీకరించనున్నారు. టీమ్ఇండియా మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ సరికొత్త బాధ్యతల్లోకి అడుగు పెట్టబోతున్నారు. ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా () కొత్త అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హెచ్‌ఆర్ శ్రీనివాసన్ స్థానంలో కపిల్ దేవ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. పీజీటీఐ ప్రెసిడెంట్ కావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. గత కొన్నేళ్లుగా ఆర్గనైజేషన్‌తో కలిసి పనిచేస్తున్నా. ఇది ప్లేయర్లకు మద్దతుగా నిలిచే సంఘం. చాలా ఏళ్లుగా నేనూ గోల్ఫ్ ఆడుతున్నా. తప్పకుండా నావంతు కృషి చేస్తానని హామీ ఇస్తున్నా. ఇంకాస్త అదనంగా నా స్నేహితులతో గోల్ఫ్ ఆడే అవకాశం వచ్చిందనుకుంటున్నా అని కపిల్ ఓ ప్రకటనలో తెలిపారు.

## సుహాస్.. ప్రపంచ నంబర్‌వన్



భారత పారా షట్లర్ సుహాస్ యతిరాజ్ ప్రపంచ నంబర్‌వన్ అయ్యాడు. బీడబ్ల్యూఎఫ్ పారా బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో అతను ఫ్రెంచ్ దిగ్గజం లూకాస్ మజుర్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానం సంపాదించాడు.

దిల్లీ: భారత పారా షట్లర్ సుహాస్ యతిరాజ్ ప్రపంచ నంబర్‌వన్ అయ్యాడు. బీడబ్ల్యూఎఫ్ పారా బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో అతను ఫ్రెంచ్ దిగ్గజం లూకాస్ మజుర్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానం సంపాదించాడు. అతడి ఖాతాలో 60,527 పాయింట్లున్నాయి. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన సుహాస్.. ఈ ఫిబ్రవరిలో ఎస్‌ఎల్-4 విభాగంలో ప్రపంచ ఛాంపియన్ అయ్యాడు. అతను టోక్యో ఒలింపిక్స్‌లో రజతం గెలిచాడు.

# అమితాబ్, కమల్ హాసన్ ను39 సంవత్సరాల తర్వాత ఒకచోట చేర్చిన ‘కల్కి 2898 ఎడి’



హైలీ యాంటిసిపేటెడ్ మాగ్నమ్ ఓపస్ కల్కి 2898 ఎడి యూనిక్ స్టోరీ లైన్, థీమ్, బిగ్గెస్ట్ స్టార్ కాస్ట్ తో ఇండియన్ సినిమాలో చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉంది. విడుదలకు ఒక్క రోజు మిగిలి ఉన్న నేపథ్యంలో ఈ సినిమా అన్ని రైట్ రీజన్స్ తో సంచలనం సృష్టిస్తోంది. కల్కి 2898 ఎడి మోస్ట్ ఎక్సయిటింగ్ అంశాలలో ఒకటి ఇండియన్ సినిమాకు చెందిన ఇద్దరు లెజెండ్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ 39 సంవత్సరాల తర్వాత రీయూనియన్ కావడం. వీరిద్దరూ 1985 కల్ట్ క్లాసిక్ గెరాఫ్తార్‌లో స్క్రీన్ షేర్ చేసుకున్నారు. బ్రదర్స్ కరణ్, కిషన్ పాత్రలను పోషించారు. సెప్టెంబరు 13, 1985న విడుదలైన ఈ చిత్రం నేటికీ అందరికీ ఇష్టమైన క్లాసిక్‌గా నిలిచింది. కల్కి 2898 ఎడిలో కమల్ హాసన్ సుప్రీం యాస్కిన్ పాత్రను పోషించారు. ఈ క్యారెక్టర్ లో కమల్ హసన్ లుక్, గెటప్ అందరినీ చాలా సర్ప్రైజ్ చేసింది. సుప్రీం యాస్కిన్ క్యారెక్టర్ లో కమల్ హసన్ మేకోవర్ అన్ బిలివబుల్ అండ్ స్టన్నింగ్ గా వుంది. మునుపెన్నడూ చూడని మైండ్ బ్లోయింగ్ అవతార్ లో అద్భుతంగా అలరించబోతున్నారు కమల్ హసన్. ఇందులో అమితాబ్ బచ్చన్ అశ్వత్థామ గా కనిపించనున్నారు. ఈ లెజెండరీ స్టార్స్‌ని ఒకే ఫ్రేమ్‌లో కలిపి ఈ చిత్రం అద్భుతమైన అనుభూతిని కలిగిస్తుంది. రెండు పాత్రల గ్లింప్స్ ప్రేక్షకులను కట్టిపడేశాయి, చాలా ఆసక్తిని రేకెత్తించాయి, సినిమా కోసం అంచనాలను పెంచాయి. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న కొద్దీ ఎక్సయిట్మెంట్ పెరుగుతూనే ఉంది. కల్కి వినూత్న కథాంశం, స్టార్-స్టడెడ్ లైనప్‌తో పాటు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ ఆన్-స్క్రీన్ రీయునియన్ చూసే అవకాశం కోసం అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## మారేడుమిల్లిలో స్వయంభూ కొత్త షెడ్యూల్



నిఖిల్ మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ ‘స్వయంభూ’ మారేడుమిల్లి లోని బ్యూటీఫుల్ లోకేషన్స్‌లో కొత్త షూటింగ్ షెడ్యూల్ ప్రారంభమైయింది. మారేడుమిల్లిలోని దట్టమైన అడవులలో నిఖిల్ పై కొన్ని కీలక సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నారు. ఈ సన్నివే శాలు నెరేటివ్‌కి కీలకం, ఛాలెంజ్‌తో కూడిన లాండ్ స్కేప్ మూవీ అథెంటిసిటీ, ఇంటన్సిటీని పెంచుతుంది. ట్యాలెంటెడ్ భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ‘స్వయంభూ’ నిఖిల్ 20వ మైల్ స్టోన్ మూవీగా గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరి యన్స్‌ని ప్రామిస్ చేస్తూ గ్రాండ్ స్కేల్‌లో తెరకెక్కుతున్న పీరియాడికల్ ఫిల్మ్. నిఖిల్ లెజెండరీ వారియర్ పాత్రను పోషిస్తు న్నారు, ఈ పాత్ర కోసం నిఖిల్ ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. పాత్ర పట్ల అతని అంకితభావం, డైనమిక్ పెర్ఫార్మెన్స్‌ని తెరపైకి తీసుకొస్తోంది. ఈ మూవీలో సంయుక్త, నభా నటేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషి యన్స్ పని చేస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం సమకూర్చగా, కెకె సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎం ప్రభాకరన్ ప్రొడక్షన్ డిజైనర్.

## నేను-కీర్తనతో చిమటా రమేష్ బాబు విజయభేరి మ్రోగించాలి

“ఏ భాషలోనైనా డైరెక్టర్స్ కమ్ హీరోస్ చాలా అరుదుగా ఉంటారు. చిమటా రమేష్ బాబు హీరోగా స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన “నేను - కీర్తన” ట్రైలర్, సాంగ్స్ అన్నీ చాలా బాగున్నాయి. మరీ ముఖ్యంగా నేను విడుదల చేసిన ఐటమ్ సాంగ్ థియేటర్స్ లో కచ్చితంగా విజిల్స్ వేయిస్తుంది. ఈ చిత్రం ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను” అన్నారు ప్రముఖ నటులు - మాజీ పార్లమెంటు సభ్యులు - జయభేరి అధినేత మాగంటి మురళీమో హన్. “నేను - కీర్తన” చిత్రం నుంచి “కొంచెం కొంచెం గుడుగుడు గుంజం” అనే ఐటమ్ సాంగ్ ను మురళీమోహన్ ఆవిష్కరించారు. చిమటా ప్రొడక్షన్స్ పతా కంపై చిమటా రమేష్ బాబు (“సి. హెచ్. ఆర్”)ను దర్శకు డిగా పరిచయం చేస్తూ... చిమటా రమేష్ బాబు (సి. హెచ్. ఆర్) - రిషిత - మేఘన హీరో హీరో యిన్లుగా... చిమటా జ్యోతిర్మయి (యు.ఎస్.ఎ) సమర్పణలో చిమటా లక్ష్మీకుమారి నిర్మించిన “నేను-కీర్తన” చిత్రాన్ని అతి త్వరలో విడుదల కానుంది. సినిమాలు, స్థిరాస్తి, రాజకీయ రంగాల్లో తన దైన ముద్ర వేసిన బహుముఖ ప్రతిభాశాలి మాగంటి మురళీమోహన్ తమ చిత్రం నుంచి ఐటమ్ సాంగ్ విడుదల చేసి, తమ సినిమా ఘన విజయం సాధించాలని అభిల షించడం పట్ల చిత్ర దర్శకుడు కమ్ కథానాయకుడు చిమటా రమేష్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు.



## 14 రీల్స్ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్



మెట్ల రాయల్ పిక్చర్స్ పతాకంపై లక్ష్మీ శ్రీనివాస్ దర్శకత్వంలో, సుబ్బారావు రాయన మరియు శివకృష్ణ నిచ్చన సంయుక్తంగా నిర్మించిన చిత్రం 14. ఈ చిత్రం జులై 5న ప్రపంచ వ్యా ప్తంగా రిలీజ్ కాబోతుంది, ఈ సందర్భంగా చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను డైరెక్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ డైరెక్టర్ వీర శంకర్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా వీరశంకర్ మాట్లా డుతూ అద్భుత మైనటువంటి స్క్రీన్ ప్లే తో సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ అయినటువంటి “14” చిత్రం కచ్చితంగా మంచి హిట్ కొడుతుంది. కొత్త కథతో ఈ సినిమా తెరకెక్కించడం చాలా ఆనందమని కొనియా డారు. రొమాంటిక్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం లో నోయల్, విషాక ధీమాన్ ప్రధాన పాత్రలు పోషించగా.. రతన్, పోసాని కృష్ణ మురళి,శ్రీకాంత్ అయ్యంగర్, రూపాలక్ష్మి తదిత రులు నటించారు. ఈ చిత్రానికి కళ్యాన్ నాయక్ పాటలు అందించగా ఆదిత్య భార్గవ్ మాటలు రాశారు..

## శ్రీలీలతో పాటు ఆమెకూడానా?



పెళ్లి సందడి మూవీతో టాలీవుడ్ లో అడుగుపెట్టిన శ్రీలీల.. ఆ తర్వాత రవితేజ ధమాకాతో పెద్ద హిట్ అందుకున్న విషయం తెలిసిందే. తెలుగులో వరుసగా ఆఫర్లు దక్కించుకుని స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. కానీ ఆ తర్వాత ఆమె ఖాతాలో డిజాస్టర్లు వచ్చి చేరాయి. 2024 సంక్రాంతికి వచ్చిన మహేష్ బాబు గుంటూరు కారంతో కూడా హిట్ కొట్టలేకపోయింది. భగవంత్ కేసరి తర్వాత ఆమె చేసిన అన్ని సినిమాలు నిరాశపరిచాయి. అయినప్పటికీ శ్రీలీల క్రేజ్ అస్సలు తగ్గలేదు. ప్రస్తుతం తెలుగులో మూడు సినిమాలు చేస్తున్న ఈ బ్యూటీ.. బాలీవుడ్ లో కూడా ఆఫర్లు అందుకుంటోంది. త్వరలోనే సైఫ్ అలీఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీఖాన్ డైలర్ మూవీతో శ్రీలీల బాలీవుడ్ డెబ్యూ ఇవ్వనున్నట్లు వార్తలు వచ్చాయి. అందుకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్మెంట్ రాకముందే మరో మూవీ ఆఫర్ ను ఆమె ఇప్పుడు దక్కించుకున్నట్లు సినీ వర్గాల్లో టాక్ వస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్ తో శ్రీలీల యాక్ట్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బేబీ జాన్, సన్నీ సంస్కారీకీ తులసీ కుమారి వంటి పలు సినిమాలతో బిజీగా ఉన్న వరుణ్.. తన తండ్రి డేవిడ్ ధావన్ డైరెక్షన్లో ఓ సినిమా చేయనున్నారు. అందులో హీరోయిన్ గా శ్రీలీలను ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఆమెతో పాటు ఆ మూవీలో మృణాల్ ఠాకూర్ కూడా నటిస్తున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్ గా తెరకెక్కనున్న ఈ సినిమా.. హీరో ట్రయాంగిల్ లవ్ స్టోరీ చుట్టూ తిరగనున్నట్లు తెలుస్తోంది.

## ‘డబుల్ ఇస్మార్ట్’ టైటిల్ సాంగ్ షూటింగ్



ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తమ మ్యాసీవ్ బ్లాక్ బస్టర్ ఇస్మార్ట్ శంకర్ మూవీకి సీక్వెల్‌గా ‘డబుల్ ఇస్మార్ట్” తో తిరిగి వస్తున్నారు. ఈ కొత్త వెంచర్ గ్రిప్పింగ్ స్టోరీలైన్, హై-ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌లతో ఎక్సయిట్మెంట్, ఎంటర్టైన్మెంట్‌ని న్యూ లెవల్ కి పెంచుతుందని ప్రామిస్ చేస్తోంది. సంజయ్ దత్ విలన్ గా చేరడం వలన స్టార్ పవర్ లేయర్ ని యాడ్ చేస్తూ ఈ ప్రాజెక్ట్ ఇండియన్ సినిమాస్ లో మోస్ట్ ఎవైటెడ్ మూవీస్‌లో ఒకటిగా నిలిచింది. ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఆగష్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు, ఇది సినిమా విడుదలకు పెర్ఫెక్ట్ టైం. ఈరోజు 50 రోజుల కౌంట్‌డౌన్‌ను మార్కింగ్ చేస్తూ మేకర్స్ రామ్ పోతినేని స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. తన ఊజ్ స్వాగ్ స్టైల్‌తో శంకర్ పాత్రకు ప్రాణం పోశారు రామ్ పోతినేని. టైటిల్ సాంగ్ షూట్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది, ఇది ప్రేక్ష కులకు విజువల్, ఆడిటరీ ట్రీట్ ఉండేలా చూసేం దుకు టీమ్ కేర్ తీసుకుంటుంది. పక్కా చార్ట్‌బస్టర్ అయ్యే ఈ పాటలో రామ్ పోతినేని సిగ్నేచర్ ఎనర్జిటిక్ స్టైల్‌లో ఎలక్ట్రిఫైయింగ్ డ్యాన్స్ మూవ్‌లు, విజువల్స్ అద్భుతంగా ఉండబోతున్నాయి.

## ‘మట్కా’ కోసం 15 కోట్లతో వింటేజ్ వైజాగ్ సెట్‌లు



వరుణ్ తేజ్ మోస్ట్ అవైటెడ్ మూవీ ‘మట్కా’ ప్రస్తుతం మూడో షెడ్యూల్ జరుపుకుంటోంది. ఇది 35 రోజుల లాంగ్ షూటింగ్ షెడ్యూల్, ఈ ఒక్క ఫేజ్ కే 15 కోట్ల మ్యాసీవ్ బడ్జెట్‌ను కేటాయించారు. ప్రొడక్షన్ టీం వింటేజ్ వైజాగ్ లోకేషన్స్ ని రామోజీ ఫిల్మ్ సిటీ (ఆర్ఎఫ్‌సి)లో మ్యాసీవ్ సెట్‌లలో రిక్రియేట్ చేస్తోంది. ప్రేక్షకులకు అథెంటిసిటీ, గ్రాండియర్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించే లక్ష్యంతో టీం వర్క్ చేస్తోంది. ‘మట్కా’ హై బడ్జెట్ పాన్-ఇండియా చిత్రంగా రూపొందుతోంది. వింటేజ్ సెట్లలో ఇన్వెస్ట్మెంట్ విజువల్ వండర్ ని అందిస్తోంది. వైజాగ్‌లోని ఎసెన్స్ ని ప్రతిబింబించేలా రూపొందించిన ఈ సెట్‌లు సినిమా హైలైట్‌లలో ఒకటిగా నిలుస్తాయి. మేకింగ్ వీడియో ఇంటెన్సీవ్ ప్రీ-ప్రొడక్షన్, గ్రాండ్-స్కేల్ మేకింగ్‌ను ప్రజెంట్ చేసింది. ఇందులో వరుణ్ తేజ్ గ్లింప్స్ కూడా చూపించారు. వెర్సటైల్ పెర్ఫామెన్స్ తో ఆకట్టుకునే వరుణ్ తేజ్ ‘మట్కా’లో మరో మరపురాని పాత్రకు జీవం పోయనున్నారు. ఈ చిత్రంలో అతని పాత్ర దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించబో తోంది. దేశాన్ని కదిలించిన యదార్థ సంఘటనల ఆధా రంగా దర్శకుడు కరుణ కుమార్ మ్యాసీవ్ స్క్రిప్ట్‌ను రూపొం దించారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటి నోరా ఫతేహి కీలక పాత్రలో కనిపించనుంది.

## ఎక్కడ చూసినా శ్రీవల్లే



నేషనల్ క్రష్ రష్మిక మందన్న పుష్ప, యాని మల్ సినిమాల తర్వాత పాన్ ఇండియా స్థా యిలో బిజీ హీరోయిన్‌గా మారిపోయింది. ప్రస్తుతం రెండు లేడీ ఓరియంటెడ్ సినిమాలను చేస్తున్న రష్మిక మందన్న పుష్ప 2 సినిమాలో కూడా నటిస్తున్న విషయం తెల్సిందే. ఈ సిని మాలు కాకుండా మరో మూడు నాలుగు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. మరో రెండు మూడు సినిమాలకు కూడా ఈమె సైన్ చేసే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి చేతిలో అరడజను సినిమాలతో రష్మిక ఇండస్ట్రీలోనే అత్యంత బిజీ హీరోయిన్‌గా ఉంది అనడంలో సందేహం లేదు. ధనుష్‌తో శేఖర్ కమ్ముల దర్శకత్వంలో చేస్తున్న కుబేర సినిమాతో పాటు పుష్ప మరియు గాళ్‌ఫ్రెండ్ సినిమాలు ఈ ఏడాదిలో పూర్తి అయ్యే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాదిలో హిందీ సినిమా సికిందర్, రెయిన్ బో మరియు ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో మూవీలో నటించబోతుంది. విక్కీ కౌశల్‌తో కలిసి చావా అనే సినిమాలో కూడా ఈ అమ్మడు నటిస్తుంది. యానిమల్ సీక్వెల్ అయిన యానిమల్ పార్క్‌లో కూడా ఈ అమ్మడు హీరోయిన్‌గా నటించబోతోంది. అంతకు ముందు యానిమల్ దర్శకుడు సందీప్‌రెడ్డివంగ రూపొందించ బోతున్న ప్రభాస్ స్పిరిట్‌లో కూడా రష్మిక మందన్న నటించబోతుందట.

## ‘కమిటీ కుర్రోళ్ళు’ నుంచి లిరికల్



అమ్మాయికి మనసులోని ప్రేమను చెప్పాలంటే, ఆమె ఆ ప్రేమకు వెంటనే ఎస్ చెప్పాలంటే సాధారణ విషయం కాదు.. మరీ పుట్టిన పెరిగిన పల్లెటూర్లో అయితే ఎవరెక్కడ చూస్తారోనని అమ్మాయి, అబ్బాయి ప్రేమ ఊసులు చెప్పుకోవటం మరీ కష్టం. అలాంటి కష్టాన్ని హాయిగా అనుభవిస్తోన్న కుర్రాడు మనసులోని ‘ప్రేమ గారడీ..’ని నచ్చిన అమ్మాయికి ఎలా చెప్పాడనేది తెలుసుకోవాలంటే విడుదలకు సిద్ధమవుతోన్న ‘కమిటీ కుర్రోళ్ళు’ సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందు తోన్నఈ సినిమాకు యదు వంశీ దర్శకుడు. పక్కా ప్లానింగ్‌తో మేకర్స్ అనుకున్న సమయానికి కన్నా ముందే సినిమా షూటింగ్‌ను పూర్తి చేయటం విశేషం. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ బుధవారం ఈ సినిమా నుంచి ‘ప్రేమ గారడీ..’ అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తోన్న ‘కమిటీ కుర్రోళ్ళు’ చిత్రంలోని ‘ప్రేమ గారడీ..’ పాటను కిట్టు విస్సాప్రగడ రాయగా అర్మాన్ మాలిక్ పాడారు. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది. త్వరలోనే విడుదలకు సిద్ధమవుతుంది. రీసెంట్‌గా రిలీజైన ‘గొర్రెలా..’ అంటూ పాటకు, టీజర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. రాజు ఎదురోలు ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044